సాక్షి 24|7
విశాఖ సిటీ
బుధవారం 30-8-2017

తెలుగతల్లికి బాలాభివందనం



తెలుగు భాష దినోత్సవం సందర్భంగా నగరంలో మంగళవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగుతల్లి విగ్రహాలకు పలువురు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. బీచ్‌రోడ్డులోని తెలుగుతల్లికి పాఠశాల విద్యార్థులు ఇలా పుష్పాభిషేకం చేశారు.

వాన వెల్లువ



చాలారోజులుగా భారీ వర్షానికి మొహం వాచిన నగరాన్ని సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు వర్షం ముంచెత్తింది. దాంతో కంచరపాలెంలోని ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్ జలమయమైంది. (ఇన్‌సెట్) వర్షంలోనే బుడతడి బడిబాట

9లో

ఎండీ ఇష్టారాజ్యం

సూపర్ బజార్‌లో ఇదో ప్రహసనం

16లో

దోస్తీ.. దోపిడీ

- పట్టపగలు 3 కేజీల బంగారం దోపిడీ
- సాటి వ్యాపారినని తొలుత పరిచయం
- షాపు పెడుతున్నానని.. నగలు కావాలని ఫోన్ సందేశం
- నమ్మి వచ్చిన మంగళగిరి వ్యాపారిని ఫ్లాట్‌కు తీసుకెళ్లి దాడి
- మరో ముగ్గురితో కలిసి కట్టి.. కొట్టి.. బెదిరించి.. నిలువుదోపిడీ
- విశాఖ నగరం.. పీఎంపాలెంలో పట్టపగలు దారుణం



ప్రధాన నిందితుడు రాకేష్



బాధుతుడు వెంకటరావు



దోపిడీ జరిగిన భవనం

ఓ సినిమాలో.. 'మీది తెనాలి.. మాది తెనాలి'.. అంటూ ఓ కుటుంబాన్ని మోసగించి నగలతో ఉడాయించే సీన్ గుర్తుందా!.. అది కల్పితం..

విశాఖలో అచ్చం అలాంటి సీనే.. రియల్ రూపం దాల్చింది..

'నువ్వూ నగల వ్యాపారివే.. నేనూ నగల వ్యాపారినే'.. పరస్పరం సహకరించుకుందాం.. అని మాయమాటలు చెప్పి ఓ బంగారు వ్యాపారిని నిలువునా ముంచేశారు..

షాపు పెడుతున్నామని.. భారీగా నగల ఆర్డర్ ఇస్తామని.. మరికొందరు వ్యాపారులను కూడా పరిచయం చేస్తామని నమ్మించాడో యువకుడు..

వారం క్రితం పరిచయం ఏర్పడిన మంగళగిరికి చెందిన ఆ వ్యాపారిని ఆశల వల వేసి.. నగలతో విశాఖకు రప్పించాడు.

నగలు–నగదు లావాదేవీలను తన ఫ్లాట్‌కు వెళ్లి సెటిల్ చేసుకుందామంటూ.. అతన్ని నగర శివారు పోతినమల్లయ్యపాలెంలోని తన ఇంటికి తీసుకెళ్లాడు.

అప్పటికే అక్కడ మాటేసిన మరో ముగ్గురితో కలిసి.. మంగళగిరి వ్యాపారిని కట్టేసి.. పిడిగుద్దులు కురిపించి.. తుపాకీ, కత్తితో బెదిరించి.. అతని వద్ద ఉన్న నగల బ్యాగుతోపాటు ఒంటిపై ఉన్న ఆభరణాలు, పర్సులోని వేల రూపాయల నగదు దోచుకొని పరారయ్యారు.

పట్టపగలు.. మూడు కేజీల బంగారం దోపిడీ అయిన ఈ ఉదంతం కలకలం సృష్టించింది.

-2లో

దోస్తీ.. దోపిడీ

పీఎంపాలెం(భీమిలి):

ఒక పరిచయం దోపిడీకి దారితీసింది. ఓ నగల వ్యాపారిని నిలువునా ముంచేసింది. మూడు కేజీల బంగారాన్ని మోసగాళ్ల పాల్జేసింది. బాధితుడు, పీఎంపాలెం సీఐ కె.లక్ష్మణరావుల కథనం ప్రకారం..

- గుంటూరు జిల్లా మంగళగిరిలోని వరలక్ష్మి జ్యూయలర్స్ యజమాని బల్లా వెంకటరమణ అక్కడ నగలు తయారు చేయించి విశాఖలోని వ్యాపారులకు సరఫరా చేస్తుంటాడు. ఇందుకోసం తరచూ ఇక్కడికి వస్తుంటాడు..
- అలాగే రాజస్థాన్‌కు చెందిన రాకేష్ అనే యువకుడు పీఎంపాలెం హౌసింగ్ బోర్డు కాలనీలోని సాయిసంతోష్ నిలయం ఫ్లాట్ నెం.202లో గత నాలుగేళ్లుగా నివాసం ఉంటూ షాపులకు వెండి నగలు సరఫరా చేస్తుంటాడు.

ఈ క్రమంలో ఒకే తరహా వ్యాపారం చేస్తున్న వెంకటరమణ, రాకేష్‌లకు కొద్దిరోజుల క్రితమే పరిచయం ఏర్పడింది. తాను కూడా బంగారు నగల షాపు పెట్టాలనుకుంటున్నానని పలు సందర్భాల్లో రాకేష్ చెప్పాడు. తనకు సహకరించాలని కోరేవాడు. దానికి బదులు తనకు తెలిసిన వ్యాపారులను పరిచయం చేసి వ్యాపార వృద్ధికి సహకరిస్తానని వెంకటరావును నమ్మించాడు.

దోపిడీకి ముహూర్తం

వెంటరమణ తనను పూర్తిగా నమ్మాడని ధ్రువపరుకున్న తర్వాత.. రాకేష్ తన ముఠాతో కలిసి దోపిడీ ప్లాన్ వేసి.. ముహూర్తం నిర్ణయించాడు. తాను ప్రారంభించే బంగారు షాపునకు అవసరమైన నగలు తీసుకొని మంగళవారం రావాలని వెంకటరమణను ఫోనులో కోరాడు. ఇక్కడికొచ్చిన తర్వాత నగలు తీసుకుని నగదు చెల్లిస్తానని నమ్మబలికాడు. ఆ ప్రకారం నగలతో రైల్లో బయలుదేరిన వెంకటరమణ ఉదయం 5 గంటల ప్రాంతంలో విశాఖ స్టేషన్‌లో దిగి.. అక్కడి నుంచే రాకేష్‌కు ఫోన్ చేశాడు. వెంటనే రాకేష్ బైకుపై వెళ్లి అతన్ని కలుసుకున్నాడు. నగరంలో తనకు చాలా మంది తెలిసిన వారున్నారని వారి వద్దకు వెళ్దామని.. అక్కడే నగలు తీసుకుని నగదు చెల్లించవచ్చని వెంకటరమణ సూచించగా.. దురాలోచనతో ఉన్న రాకేష్ అలా కాదు.. 'నా ఫ్లాట్‌కు వెళ్దాం.. అక్కడే నగలు తీసుకొని సొమ్ము చెల్లిస్తాను.. ఇతర ప్రాంతాల్లో అయితే ఇబ్బందులు ఎదురుకావచ్చు' అని చెప్పడంతో ఇద్దరూ పీఎంపాలెంలోని రాకేష్ ఇంటికి వెళ్లారు.



నిందితుడి ఫ్లాట్‌లో ఆధారాల కోసం పరిశీలిస్తున్న పోలీసు అధికారులు



ప్రధాన నిందితుడు రాకేష్ ఆధార్ కార్డు

తాడుతో కట్టి .. పిడిగుద్దులు కురిపించి..

ఇద్దరూ ఇంట్లోకి ప్రవేశించారు. అప్పటికే అక్కడ నలుగురు వ్యక్తులు ఉన్నారు. అందరూ కలిసి బెడ్ రూములోకి వెళ్లారు. ఆ మరుక్షణం ముగ్గురు వ్యక్తులు వెంకటరమణ మీద పడి కదలనీయకుండా నైలాన్ తాడతో కాళ్లు చేతులు కట్టేశారు. అరవకుండా నోటికి ప్లాస్టర్ అంటించారు. పిడిగుద్దులు కురిపించారు. ఎదురుతిరిగినా పోలీసులకు చెప్పినా.. చంపేస్తామని కత్తి , తుపాకీ చూపించి బెదిరించారు. దాంతో భయపడిని వెంకటరమణ తనను చంపవద్దని ఇద్దరు ఆడపిల్లల తండ్రినని ప్రాధేయపడ్డాడు. దాంతో దుండగులు నగల బ్యాగుతో పాటు వెంకటరమణ చేతికి ఉన్న ఉంగరాలు, ఇతర ఆభరణాలు, పర్సులో ఉన్న వేల రూపాయల నగదు లాక్కున్నారు. ఊరికి వెళ్లడానికి దయతలచి ఇస్తున్నామని చెప్పి.. రూ.2 వేలు బాధితుని జేబులో పెట్టారు. పోలీసులకు చెబితే చంపుతామమని మరోమారు కత్తితో బెదిరించి, బయట నుంచి తులుపు గడియ వేసి పరారయ్యారు. వారు వెళిపోయిన చాలాసేపటి తర్వాత అతికష్టం కట్లు విప్పుకోగలిగిన వెంకటరమణ కిటికీ తలుపులు తెరచి కేకలు వేయడంతో కింద ఉన్న వారందరూ ఫ్లాట్‌కు చేరుకొని తలుపులు తీశారు. జరిగిన విషయం తెలుసుకొని పోలీసులకు సమాచారం అందించారు. పోలీసు అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధితుడి నుంచి వివరాలు సేకరించారు. గదిలో లభించిన నిందితుడు రాకేష్ పేరిట ఉన్న ఆధార్ కార్డులో కంచరపాలెం చిరునామా ఉండటంతో.. ఆ దిశగా దృష్టి సారించారు. క్లూస్ టీం సభ్యులు వేలిముద్రల నమూనాలు సేకరించారు. నగర నేరవిభాగం డీసీపీ పీయూషీ బాజ్‌పాయ్, క్రైమ్ ఏసీపీ వై.గోవిందరావు. స్థానిక సీఐలు కె.లక్ష్మణమూర్తి, పార్థసారధి, ఎస్ఐలు రాజేష్, అప్పారావు, సిబ్బంది హాజరయ్యారు.



బాధితుడిని కట్టడానికి ఉపయోగించిన నైలాన్ తాడు

ముగ్గురు ఏఎంసీ వైద్యులకు పదోన్నతి

సాక్షి, విశాఖపట్నం: ఆంధ్ర మెడికల్ కాలేజీ (ఏఎంసీ)కి చెందిన ముగ్గురు వైద్యులు పదోన్నతి పొందారు. అసోసియేట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న వీరికి ప్రొఫెసర్లుగా పదోన్నతులు కల్పిస్తూ వైద్యారోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాల కొండయ్య మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మెడిసిన్ విభాగంలో పనిచేస్తున్న డాక్టర్ పీఎస్ఎస్ శ్రీనివాసరావుకు ప్రొఫెసర్‌గా పదోన్నతినిస్తూ తిరుపతి ఎస్‌వీ మెడికల్ కాలేజీకి బదిలీ చేశారు. ఆయనను రెండేళ్లపాటు విశాఖ ఆంధ్ర మెడికల్ కాలేజీ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగానికి డెప్యుటేషన్‌పై పంపుతూ ఉత్తర్వులిచ్చారు. అలాగే మెడిసిన్ విభాగానికి చెందిన ఎ.సూర్యలక్ష్మిని పదోన్నతి కల్పించి ఒంగోలు రిమ్స్‌కు బదిలీ చేశారు. జనరల్ మెడిసిన్‌లో విధులు నిర్వహిస్తున్న కె.రాంబాబుకు ప్రొఫెసర్‌గా పదోన్నతి కల్పిస్తూ ఆంధ్ర మెడికల్ కళాశాలలో అదే విభాగంలో పోస్టింగ్ ఇచ్చారు. అవినీతి నిరోధకశాఖలో అరెస్టవడంతో ఖాళీ అయిన ఎన్.బి.విజయ్‌కుమార్ స్థానంలో ఆయనను నియమించారు. వీరు 15 రోజుల్లో ఆయా స్థానాల్లో చేరాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

చైల్డ్ లైన్‌కు మైనర్ బాలుడి అప్పగింత

అల్లిపురం (విశాఖ దక్షిణం) : ఆర్టీసీ కాంప్లెక్స్‌లో తిరుగుతున్న మైనర్ బాలుడిని స్థానికులు గుర్తించి టూ టౌన్ పోలీసులకు మంగళవారం అప్పగించారు. టూ టౌన్ సీఐ జీవీ రమణ జిల్లా చైల్డ్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ వారికి సమాచారం అందజేశారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ జి.చిన్మయిదేవి ఆదేశాల మేరకు వారు బాలుడిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచారు. బాలుడు తన పేరు ఆకాష్ అని, తల్లి సునీత, తండ్రి విల్సన్ అని తెలిపాడు. ఇద్దరు చనిపోవటంతో యాచకం చేసుకుంటున్నానని, తనకు ఎవరు లేరని, తనది హైదరాబాద్, జూబ్లీ చెక్‌పోస్టు అని కమిటీ ప్రతినిధులకు వివరించాడు. కమిటీ సభ్యులు బాలుడికి అవగాహన కల్పించిన అనంతరం చైల్డ్ ప్రొటక్షన్ యూనిట్ ప్రతినిధులు కె.ఎల్.మనోహరరావు, ఎ.ఆనంద్‌లు ప్రభుత్వ బాలుర వసతి గృహంలో చేర్పించారు.



టూ టౌన్ పోలీసుల నుంచి బాలుడిని తీసుకుంటున్న చైల్డ్ ప్రొటక్షన్ యూనిట్ ప్రతినిధులు

ఎంఎస్ఎంఈలపై వర్క్‌షాప్ నిర్వహణ

ఏయూక్యాంపస్(విశాఖతూర్పు): సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఇ) సదస్సును మంగళవారం ఉదయం నగరంలోని పారిశ్రామికవాడ(ఇండస్ట్రీయల్ ఎస్టేట్)లో నిర్వహించినట్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఎంఎస్ఎంఈ) రాజేంద్ర కొండేపాటి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఈ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎనిమిది ఎంఓయూలు చేసుకోవడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలతో సంయుక్తంగా ఎంఎస్ఎంఈలలో సామర్థ్యాలు పెంపొందించే దిశగా ఇవి జరిపామన్నారు. క్వాలిటీ కౌన్సిల్ ఇండియా నుంచి డాక్టర్ ఏ.రాజ్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నుంచి రచన బుసురి, నేషనల్ ప్రొడక్టవిటి కౌన్సిల్ నుంచి డాక్టర్ హేమంత్‌రావు పాల్గొన్నారు. విశాఖ, శ్రీకాకుళం, తూర్పుగోదావరి, విజయనగరం జిల్లాల నుంచి 50 ఎంఎస్ఎంఈల ప్రతినిధులు హాజరయ్యారు. డీఐసీ చైర్మన్ రామలింగరాజు, విజయనగరం డీసీఐ జీఎం ఉదయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

శిష్టకరణ ఓబీసీ మహా గర్జనకు స్థల పరిశీలన

- వచ్చే నెల 15న మధురవాడ జాతరలో సభ
- రాష్ట్ర అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు

మధురవాడ(భీమిలి): అఖిల భారత శిష్టకరణ ఓబీసీ మహా గర్జన నిర్వహణకు మధురవాడ శిల్పారామం జాతరలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోలిమహంతి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చాలనే ప్రధాన డిమాండ్‌తో సెప్టెంబరు 15న సభ జరుగుతోందని చెప్పారు. దీనికి దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి 5 వేల మంది ప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. ఆర్థికంగా, సామాజికంగా, విద్యా పరంగా వెనుకబడి ఉన్న శిష్టకరణాలను కేంద్ర జాబితాలోకి చేర్చమని మండల కమిషన్ సీరియల్ నెంబరు 247లో 1980లో కేంద్రానికి సిఫార్సు చేసినా నేటికీ అమలు చేయక పోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సభ జయప్రదానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింహగిరి పట్నాయక్, సదాశివుని కృష్ణ, డీవీ రఘు, డి.శ్రీనివాసరావు, ఎస్.లక్ష్మణరావు పాల్గొన్నారు.

1న డయల్ యువర్ వర్సిటీ

ఏయూక్యాంపస్(విశాఖతూర్పు): ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రతీ నెల మొదటి శుక్రవారం నిర్వహించే డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 1వ తేదీన నిర్వహించనున్నట్లు డిప్యూటీ రిజిస్ట్రార్ జె.ఆదిలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు వర్సిటీ అధికారులు విద్యార్థులు, పరిశోధకులు సందేహాలకు నేరుగా సమాధానమిస్తారన్నారు. విద్యార్థులు 0891–2844455 నంబరుకు ఫోన్ చేసి తమ సందేహాలను నేరుగా వర్సిటీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లవచ్చు.

వెలుగుల విశాఖ


బీచ్ రోడ్డులో ఎల్ఈడీ స్ట్రీట్‌లైట్ల వెలుగులు

- ఎల్ఈడీ స్ట్రీట్ లైట్ల వినియోగంలో జీవీఎంసీ ఆదర్శం
- రూ.10.25 కోట్లు విద్యుత్ బిల్లుల ఆదా
- తాజాగా మరో 13,700 స్ట్రీట్‌లైట్లు ఏర్పాటు
- సోలార్ వీధి దీపాల ఏర్పాటుకు ప్రణాళిక

విశాఖ సిటీ :

మహా విశాఖ నగర పాలక సంస్థ విద్యుత్ ఆదాలో వెలిగిపోతోంది. దేశంలో మొదటిసారిగా ఎల్ఈడీ స్ట్రీట్ లైట్లు వినియోగిస్తూ ఆదర్శంగా నిలిచిన జీవీఎంసీ మరో ముందడుగు వేసేందుకు సిద్ధమవుతోంది. ఎల్ఈడీల వినియోగ పరిధిని విస్త రించడమే కాకుండా సోలార్ స్ట్రీట్‌లైట్లు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. త్వరలోనే వీటికి సంబంధించిన పనులు ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

హుద్‌హుద్ తుఫాను అనంతరం జీవీఎంసీ సాధారణ బల్బుల స్థానంలో ఎల్ఈడీ లైట్లను అమర్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ అనుబంధ సంస్థ అయిన ఎనర్జీ ఎఫిషియన్స్ సర్వీసె స్ లిమిటెడ్(ఈఈఎస్ఎల్) సహకారంతో తొలివి డత కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా 93, 475 ఎల్ఈడీ స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేసే ప్రక్రియ ప్రారంభించింది. రూ.120 కోట్లతో ఏటా జీవీఎంసీ సూచించిన ప్రాంతంలో ఎల్ఈడీ వీధి దీపాలు అమర్చే ప్రక్రియ కొనసాగుతోంది.

100 శాతం ఎల్ఈడీ స్ట్రీట్‌లైట్లు

ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు చేయడం వల్ల ఆకర్షణీ యమైన వెలుగులతోపాటు విద్యుత్‌ను సైతం ఆదా చేయవచ్చని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమానికి తెర తీశారు. ప్రస్తుతం 40 శాతం విద్యుత్ ఆదా చేస్తు న్నారు. సెంట్రల్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా వీటిని ఆపరేట్ చేస్తున్నారు. ఇటీవల కొన్ని చోట్ల విద్యుత్ వెలుగులకు అంతరాయం కలిగినా.. వాటిని పునరు ద్ధరించే ప్రక్రియలో జీవీఎంసీ అధికారులు, ఈఈఎస్ఎల్ సిబ్బంది చురుగ్గా వ్యవహరిస్తున్నారు. గ్రేటర్ పరిధిలో 100 శాతం ఎల్ఈడీ స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయడమే లక్ష్యంగా అధికారులు ముందుకెళ్తున్నారు. మిగిలిన ప్రాంతాల్లో ఎల్ఈడీ లైట్లు అమర్చేందుకు మరో 13,700 లైట్లు సిద్ధం చేస్తున్నారు. త్వరలోనే ఈ ప్రక్రియ ప్రారం భించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

ఆరున్నర కోట్ల రూపాయల ఆదా

2014 జనవరిలో జీవీఎంసీ ఏర్పాటు చేసిన స్ట్రీట్‌లై ట్ల ద్వారా 23.08 లక్షల యూనిట్లు వినియోగించగా రూ.1.95 కోట్ల విద్యుత్ బిల్లు చెల్లించింది. ఎల్ఈడీ స్ట్రీట్‌లైట్లు ఏర్పాటు చేశాక ఈ ఏడాది జనవరిలో 13 లక్షల యూనిట్ల విద్యుత్ మాత్రమే వినియోగం జరిగి రూ.1.03 కోట్ల బిల్లు మాత్రమే చెల్లించింది. అంటే ఆ ఏడాది దాదాపు రూ.90 లక్షలు విద్యుత్ ఆదా చేసింది. అదే విధంగా అప్పటితో పోల్చి చూస్తే ఏడాదికి రూ.10.25 కోట్ల విద్యుత్ బిల్లులు ఆదా అవుతున్నాయి.

సోలార్ వీధి దీపాలు ఏర్పాటు యోచన

ఇప్పుడు ఉన్న ఎల్ఈడీ స్ట్రీట్ లైట్లను సోలార్ స్ట్రీట్ లైట్లుగా మార్చే యోచనలో జీవీఎంసీ అధికారు లున్నారు. స్మార్ట్ సిటీలో భాగంగా రూ.4 కోట్లతో ఈ సోలార్ ఎల్ఈడీ స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయను న్నారు. ఇటీవల ఆసక్తి వ్యక్తీకరించే సంస్థల్ని ఆహ్వానించినా ఎవరూ ముందుకు రాలేదు. మరోసారి దీనిపై సమగ్రంగా పరిశీలించి త్వరలోనే టెండర్లను పిలిచేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇది అమలైతే గ్రేటర్ ఖజానాపై విద్యుత్ బిల్లుల భారం దాదాపు తగ్గిపోనుంది.

జీవీఎంసీ ఓ రోల్‌మోడల్



ఎల్ఈడీ స్ట్రీట్ లైట్ల వినియోగం ద్వారా బిల్లు లు తగ్గించే ప్రయత్నం చే శాం. మరింత భారం తగ్గిం చేందుకు సోలార్ విద్యుత్ వినియోగం చేయాలని భావిస్తున్నాం. స్మార్ట్‌సిటీ పనుల్లో భాగంగా ఈ ప్రాజెక్టు రూపొందించాం. బీచ్‌రోడ్‌లో పైలట్ ప్రాజెక్టుగా ఈ సోలార్ ఎల్ఈడీ స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. విద్యుత్ ఆదాలో జీవీఎంసీ ఓ రోల్ మోడల్‌గా ఉంటూ.. ప్రజలకు మరింత అవగాహన కల్పించాలన్నదే మా ఉద్దేశం.

– హరినారాయణన్, జీవీఎంసీ కమిషనర్


బీచ్‌రోడ్‌లో ఇకపై ఇలా సోలార్ ఎల్ఈడీ స్ట్రీట్‌లైట్లు

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు



తాటిచెట్లపాలెం (విశాఖ ఉత్తరం):

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు ఈస్ట్‌కోస్ట్ రైల్వే వాల్తేర్ డివిజన్, డివిజనల్ కో–ఆర్డినే టర్ జి.సునీల్ కుమార్ తెలిపారు.

- హౌరా–తిరువనంతపురం సూపర్ ఫాస్ట్ స్పెషల్ (06516) హౌరాలో ఈనెల 31న 01.15 గంటలకు బయలుదేరి అదే రోజు సాయంత్రం 15.05 గంటలకు విశాఖపట్నం చేరు కుంటుంది. ఇక్కడ నుంచి 15.50 గంటలకు బయలుదేరి మరుసటిరోజు రాత్రి 22.35 గంటలకు తిరువనం తపురం చేరుకుంటుంది. ఈ రైలు హౌరా జంక్షన్, ఖరగ్‌పూర్ జంక్షన్, బాలాసోర్, భద్రక్, కటక్, భువనేశ్వర్, ఖుర్దారోడ్, బాలుగాం, బ్రహ్మపూర్, పలాస, శ్రీకాకు ళంరోడ్, విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, చెన్నై సెంట్రల్, తిరువలంగాడు, కాట్పాడి, జాలర్‌పేట్, సేలం, ఈరోడ్, తిరుపూర్, కోయంబత్తూర్, పాలక్కాడ్, త్రిసూర్, అలువా, ఎర్నాకుళం టౌన్, కొట్టాయం, తిరువల్ల కాయంకులం, కొల్లాం, త్రివేండ్రంపేట్, తిరువనంతపురం సెంట్రల్ మీదుగా ప్రయాణిస్తుంది.
- బెంగళూరు కంటోన్మెంట్–మాల్డా ప్రత్యేక రైలు (02525) ఈనెల 30న రాత్రి 23.40గంటలకు బెంగళూరు కంటోన్మెంట్‌లో బయలుదేరి గురువారం రాత్రి 19.15గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఇక్కడ నుంచి 19.35 గంటలకు బయలుదేరి మరుసటిరోజు సాయంత్రం 17.15 గంటలకు మాల్డా వెళ్తుంది. ఈ రైలు కృష్ణరాజపురం, బంగారుపేట, జాలర్‌పేట్, కాట్పాడి, అరక్కోణం, చెన్నై సెంట్రల్, ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం రోడ్, పలాస, బ్రహ్మపూర్, బలగాం, ఖుర్దారోడ్, భువనేశ్వర్, కటక్, జాజ్‌పూర్ కియెంఝర్ రోడ్, భద్రక్, బాలాసోర్, ఖరగ్‌పూర్, సాంత్రగచ్చి, హౌరా జంక్షన్, బోల్‌పూర్ యస్ నికేతన్, రాంపూర్ హట్, న్యూ ఫరక్కా స్టేషన్‌లలో ఆగు తుంది.
- కన్యాకుమారి–సాంత్రగచ్చి–కన్యాకుమారి స్పెషల్ (06905/06906) కన్యాకు మారిలో ఈనెల 31న రాత్రి 23.00 గంటలకు బయలుదేరి సెప్టెంబరు 2 ఉదయం 06.35 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఇక్కడ నుంచి 06.35 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి 21.15గంటలకు సాంత్రగచ్చి చేరు కుంటుంది. తిరుగు ప్రయాణంలో సాంత్రగచ్చిలో సెప్టెంబరు 4న ఉదయం 11.15 గంటలకు బయలుదేరి మరుసటి రోజు తెల్లవారు 01.10 గంటలకు విశా ఖపట్నం చేరుకుంటుంది. ఇక్కడ నుంచి 01.30 గంటలకు బయలుదేరి బుధ వారం ఉదయం 09.50 గంటలకు కన్యాకుమారి చేరుకుంటుంది. ఈ రైలు ఖరగ్ పూర్, హిజిలి, బాలాసోర్, భద్రక్, కటక్, భువనేశ్వర్, ఖుర్దారోడ్, బ్రహ్మపూర్, పలాస, శ్రీకాకుళం రోడ్, విజయనగరం, విశాఖపట్నం, దువ్వాడ, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట, కాట్పాడి, జాలర్‌పేట్, సేలం, ఈరోడ్, తిరుపూర్, కోయంబత్తూర్, పాల్‌ఘాట్, త్రిసూర్, అలువా, ఎర్నాకుళం, కొట్టాయం, చెంగన్నూర్, కొల్లాం, తిరువనంతపురం సెంట్రల్, నాగర్‌కోయల్ స్టేషన్‌లలో ఆగుతుంది.
- హౌరా–యశ్వంత్‌పూర్ సూపర్‌ఫాస్ట్ రైలు (02524) హౌరాలో ఈనెల 31న 10 గంటలకు బయలుదేరి విజయనగరం రాత్రి 22.00 గంటలకు, మరుసటిరోజు సాయంత్రం 18.25 గంటలకు యశ్వంత్‌పూర్ చేరుకుంటుంది. ఈ ప్రత్యేక రైలు ఖరగ్‌పూర్, హిజిలి, కటక్, భువనేశ్వర్, ఖుర్దారోడ్, బ్రహ్మపూర్, విజయనగరం, సామర్లకోట, విజయవాడ, గూడూరు, చెన్నై సెంట్రల్, కాట్పాడి, జాలర్‌పేట్ స్టేషన్‌లలో ఆగుతుంది.

టౌన్ ప్లానింగ్‌లో అంతర్గత బదిలీలు

- ఐదుగురు టౌన్‌ప్లానింగ్ అధికారులకు పదోన్నతి
- ఉత్తర్వులు జారీ చేసిన కమిషనర్

విశాఖ సిటీ : జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగంలో అంతర్గత బదిలీలు జరిగాయి. టీపీఏలుగా విధులు నిర్వర్తిస్తున్న వారిని ఏసీపీలుగా పదోన్నతి కల్పిస్తూ డెరెక్టర్ ఆఫ్ టౌన్‌ప్లానింగ్ కార్యాలయం జీవో జారీ చేసింది. ఈ నేపథ్యంలో వివిధ జోన్లలో ఉన్న వీరిని పదోన్నతి కల్పిస్తూ పక్క జోన్లకు బదిలీ చేశారు. చీఫ్ సిటీ ప్లానర్ ఆర్‌జే విద్యుల్లత పంపిన ఫైల్‌కు కమిషనర్ హరినారాయణన్ ఆమోదముద్ర వేశారు. జోన్–4లో టీపీఏగా పనిచేస్తున్న రాజేశ్వరరావు, జోన్–6లో టీపీఏ గా పని చేస్తున్న రామలింగేశ్వరరెడ్డి మినహా మిగిలిన ఐదుగురు అధికారులకు పదోన్నతులు కల్పిస్తూ బదిలీ చేసినట్లు సీసీపీ విద్యుల్లత తెలిపారు. బదిలీ అయిన అధికారుల వివ రాలివీ.

అధికారి పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
కె.వెంకటేశ్వరరావు	జోన్-2	జోన్-1
పి.నాయుడు	జోన్-5	జోన్-2
సత్యనారాయణ	అనకాపల్లి	జోన్-3
రాజేశ్వరరావు	జోన్-4	జోన్-4
పి.శ్రీదేవి	వుడా నుంచి	జీవీఎంసీ జోన్-5
రామలింగేశ్వరరెడ్డి	జోన్-6	జోన్-6
అమ్మాజీరావు	జోన్-3	అనకాపల్లి
మధుసూధనరావు	జోన్-1	భీమిలి

భవిష్యం



మేషం: ముఖ్యమైన కార్యక్రమాలు ముందుకు సాగవు. ధనవ్యయం. ముఖ్య నిర్ణయాలలో మార్పులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహవంతంగా ఉంటాయి.

వృషభం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం. ఆధ్యాత్మిక చింతన. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు ఊపందుకుంటాయి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

మిథునం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. పాత సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. విద్యావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో కొత్త ఆశలు.

కర్కాటకం: ఎంత శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆధ్యాత్మిక చింతన. అనారోగ్య సూచనలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి.

సింహం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. దూరప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువర్గంతో అకారణ వైరం. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

కన్య: అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి. ఆర్థిక ప్రగతి. వస్తులాభాలు. చిన్ననాటి స్నేహితుల కలయిక. విందువినోదాలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: కొత్త రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బంధుమిత్రులతో విభేదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి. ఉద్యోగులకు అదనపు పనిభారం.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని వివాదాల నుంచి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: ఆదాయం అంతగా కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. వ్యాపార విస్తరణ యత్నాలు మందగిస్తాయి. ఉద్యోగులకు శ్రమాధిక్యం.

మకరం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఆహ్వానాలు అందుతాయి. ముఖ్య నిర్ణయాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

కుంభం: చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు సంతృప్తినిస్తాయి.

మీనం: రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్య, కుటుంబసమస్యలు. వ్యయప్రయాసలు. మిత్రుల నుంచి ఒత్తిడులు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

– సింహంభట్ల సుబ్బారావు

గ్రంథాలయ సంస్థ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు ఏర్పాట్లు

- వినూత్నంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు
- మూడు నెలల పాటు పోటీలు
- విజేతలకు బహుమతులు

మురళీనగర్ : ఈ ఏడాది గ్రంథాలయ సంస్థ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేదుకు ఆ సంస్థ భారీ ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో భాగంగా నవంబరులో నిర్వహించే గ్రంథాలయ వారోత్సవాలు వినూత్నంగా నిర్వహించాలని నిర్ణయించింది. సన్నద్ధతా కార్యక్రమాల్లో భాగంగా మూడు నెలల పాటు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర పౌర గ్రంథాలయ సంస్థ డైరెక్టరు జిల్లా స్థాయిల అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 8 అంశాల్లో నిరంతం పోటీలు కార్యక్రమాలు నిర్వహించేందుకు మార్గదర్శకాలు జారీ చేశారు.

ఇందుకు జిల్లా విద్యాశాఖ పూర్తి స్థాయిలో సహకరించాలని పాఠశాల విద్యాశాఖ కమిషనరు ఆయా జిల్లా విద్యాశాఖ అధికార్లకు సూచనలు ఇచ్చారు. గ్రంథాలయాల ప్రాధాన్యతను తెలిపి, విద్యార్థుల్లో గ్రంథాల పఠనం పట్ల ఆసక్తిని పెంచడం, వారిని గ్రంథాలయాలకు రప్పించడం ప్రధానాశయంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తారు.

పోటీలు ఇలా:

ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేకంగా పోటీలు నిర్వహించి మొదటి మూడు స్థానాలకు ఎంపిక చేస్తారు. ఉపాధ్యాయులకు మూడు కేటగిరీలుగా పోటీలు నిర్వహిస్తారు. గెజిటెడ్ హెచ్ఎం గ్రేడ్–2, స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా పోటీలు ఉంటాయి. వీరు ఎనిమిది అంశాలపై జరిగే పోటీల్లో పాల్గొంటారు. అన్ని కేటగిరీల్లోను ముగ్గరిని మొదటి మూడు స్థానాలకు ఎంపిక చేస్తారు.

బహుమతులు

రాష్ట్ర స్థాయి విజేతలైన ఉపాధ్యాయులు, విద్యార్థులుకుట్యాబ్‌లను ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందజేస్తారు. మెరిట్ సర్టిఫికెట్లు అందిస్తారు. ఎక్కువ అంశాల్లో ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొన్న పాఠశాలలకు, రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన పాఠశాలకు రూ.50 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.25 వేలు, తృతీయ బహుమతిగా రూ.10వేలు విలువైన గ్రంథాలయ పుస్తకాలను అందిస్తారు.

గీతంలో హిందీ సర్టిఫికెట్ కోర్సు

సాగర్‌నగర్ (విశాఖ తూర్పు): గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్‌లో గల భాషా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో వృత్తి నిపుణతకు ఉపకరించే విధంగా హిందీ రిఫ్రెషర్ సర్టిఫికెట్ కోర్సును నిర్వహిస్తున్నట్టు ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ బి.నళినీ తెలిపారు. సెప్టెంబరు 14న అంతర్జాతీయ హిందీ దినోత్సవాన్ని పురస్కరించుకొని పది రోజులు కాలవ్యవధి గల ఈ కోర్సును నిర్వహిస్తున్నామన్నారు. దొండపర్తిలోని గీతం సిటీ సెంటర్‌లో రోజూ సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు తరగతులను హిందీ భాషా నిపుణుల బోధిస్తారని వెల్లడించారు. కేవలం 20 మందికి మాత్రమే ప్రవేశం కల్పించే ఈ సర్టిఫికెట్ కోర్సుకు ఏవిధమైన వయో పరిమితి లేదని తెలిపారు. వివరాలకు 97057 48318 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

నగరంలో నేడు

- ఉదయం 10 గంటలకు విశాఖ న్యాయవాదుల సంఘం నిర్వహణలో న్యాయవాదులకు ఉచిత వైద్య శిబిరం
- ఉదయం 11.30 గంటలకు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద జీవో 279 రద్దు చేయాలని కోరుతూ సీఐటీయూ సమావేశం
- సాయంత్రం 6 గంటలకు కళాభారతి ఆడిటోరియంలో జిందగీ ఏక్ సఫర్ హై సుహానా సంగీత కార్యక్రమం

విశాఖ బులియన్

గోల్డ్ 24 క్యారట్స్ 10గ్రా.	30,430
గోల్డ్ 22 క్యారట్స్ 10గ్రా.	28,300
వెండి కిలో ధర	41,500

కోడిగుడ్ల ధరలు

రూ.లలో (వందకు)

విశాఖ	362.00
విజయనగరం	366.00
శ్రీకాకుళం	366.00

వెండితెర తెలుగు / హిందీ / ఇంగ్లీష్





వివేకం : కామేశ్వరి : మద్దిలపాలెం : ఫోన్: 6525600, 11.00, 2.30, 6.15, 9.45, **లీలా మహల్**, విశాఖపట్నం, ఫోన్: 2562480, 11.00, 2.30, 6.30, 9.15, సంగం : విశాఖపట్నం: ఫోన్: 2747150, 11.00, 2.30, 6.15, 9.15, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్–2 : (104 ఏరియా) ఫోన్: 2558658, 6.00, 9.00, వీ మ్యాక్స్ సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్,

వీఐపీ-2 : శ్రీవెంకటేశ్వర : విశాఖ పట్నం, ఫోన్: 2565566, 11.00, 2.30, 6.30, 9.30, గోకుల్, విశాఖపట్నం: 11.00, 2.30, 6.15, 9.30, సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ

అర్జున్‌రెడ్డి : మెలోడి: ఫోన్: 10.45, 2.30, 6.15, 10.00, కిన్నెర : మద్దిలపాలెం: 6525600, 11.00, 2.30,6.15, 9.45, సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్ ఎ2

ఆనందో బ్రహ్మ : శారద : విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15 10.00, వీ మ్యాక్స్ స్క్రీన్–2, 11.15, 2.30, 6.15, 10.00, శ్రీకన్య విశాఖపట్నం : 11.00, 2.30, 6.30, 9.30,

నేనేరాజు నేనే మంత్రి : జ్యోతి : విశాఖపట్నం. ఫోన్: 2788788, 11.00,2.30, 6.15,9.30, శ్రీరామా : విశాఖపట్నం ఫోన్: 2552445, 11.00, 2.45, 6.15, 9.45, సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్

జయ జానకి నాయక : శరత్ విశాఖ పట్నం: ఫోన్: 2747151,11.00, 2.30, 6.15, 9.45, రమాదేవి : విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.30,2.30, 6.30, 10.00, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్–1(104 ఏరియా) ఫోన్: 2558658, 10.45 2.00, 5.35, 8.40.

లై : వెంకటేశ్వర : ఫోన్: 2565 566, 11.00, 2.30, 6.15, 9.30,

నక్షత్రం : వీ మ్యాక్స్ స్క్రీన్–1 ఫోన్: 6060999, 10.30, 1.45, 5.40, 8.45,

ఫిదా : జగదాంబ : ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15, 10.00, సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్,

గౌతమ్‌నంద : పరమేశ్వరి : కంచర పాలెం 10.30, 1.45, 5.40, 8.45,

ఊర్వశి : కంచరపాలెం, 10.45, 2.00, 5.35, 9.00

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 8 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

- ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాయి
- రూ.50 గదులు – 7 ఖాళీ ఉన్నాయి
- రూ.100 గదులు– 25 ఖాళీ ఉన్నాయి
- రూ.500 గదులు–10 ఖాళీ ఉన్నాయి

సేవలు

- సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి



వసంతోత్సవం – 200ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 230 ఖాళీ ఉన్నాయి
బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, ముంబైలల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. ఉత్తరాఖండ్, కేరళ, కర్ణాటక, ఒడిశా, తూర్పు రాజస్తాన్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. దక్షిణ తమిళనాడు, జమ్మూ కశ్మీర్ వాయవ్య ప్రాంతం మినహా దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

విశాఖపట్నం వాతావరణం

గరిష్టం కనిష్టం

2927.2//24.46°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.4	27.0
కోల్‌కతా	32.8	25.6
బెంగళూరు	26.6	20.6
ముంబై	28.2	24.1
చెన్నై	33.8	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	33.7/24.3	రాజమండ్రి	30.9/25.5
ఒంగోలు	33.7/24.3	తాడేపల్లిగూడెం	30.9/25.5
అనంతపురం	33.6/24.7	వరంగల్	30.7/24.5
చిత్తూరు	33.5/25.4	కరీంనగర్	30.6/24.8
తిరుపతి	33.5/25.4	శ్రీకాకుళం	30.5/25.0
నెల్లూరు	33.4/25.0	విజయనగరం	30.5/25.0
కడప	33.2/25.0	ఆదిలాబాద్	30.1/22.1
విజయవాడ	33.0/24.5	విశాఖపట్నం	29.7/24.4
గుంటూరు	32.2/24.6	హైదరాబాద్	29.0/22.1
నల్లగొండ	31.6/23.6	రంగారెడ్డి	29.0/22.1
ఖమ్మం	31.6/21.0	నిజామాబాద్	28.9/23.9
కాకినాడ	31.1/25.0	మెదక్	28.8/21.2
ఏలూరు	30.9/25.5	మహబూబ్‌నగర్	28.7/22.1

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 కథ
మ.12.00 నాయకుడు
మ.03.00 అమ్మాయి బాగుంది
సా.06.00 నీ స్నేహం
రా.09.00 ఆటాడిస్తా




హెచ్‌బీవో
ఉ.07.43 ఎక్స్ ఎక్స్ ఎక్స్
ఉ.11.28 షావోలిన్ సాసర్
మ.03.10 సూసైడ్ స్క్వాడ్
సా.05.15 ద హ్యాంగోవర్-3
రా.09.00 మంకీ ట్రబుల్




మా మూవీస్
ఉ.07.00 నా బంగారు తల్లి
ఉ.09.00 ఒకటో నంబర్ కుర్రోడు
మ.12.00 రాజేశ్వరి కల్యాణం
మ.03.00 రౌద్రం
సా.05.00 విల్లా



మూవీస్ నౌ
ఉ.06.15 ఇన్‌టు ద స్టార్మ్
ఉ.08.00 మిస్టర్ నైస్ గై
ఉ.09.50 స్పిసిస్
మ.01.40 డై అనదర్ డే
రా.09.00 వాల్-ఈ



సోనీ పిక్స్
ఉ.06.00 స్పైడర్ మ్యాన్
ఉ.08.24 మెన్ ఇన్ బ్లాక్ 3
ఉ.10.35 ద మమ్మీ రిటర్న్స్
సా.05.56 వార్‌క్రాఫ్ట్
రా.11.00 వోల్ఫ్ టొటెమ్



జీ యాక్షన్
ఉ.07.07 స్టైల్
ఉ.11.08 ఇన్సాఫ్
మ.02.04 శివమ్
రా.08.00 ప్లాట్‌ఫామ్
రా.11.05 ఇన్సానియత్

- సిట్ దర్యాప్తు కొనసాగింపుపై నీలి నీడలు
- రెండు నెలలుగా సా...గుతున్న విచారణ
- అధికారులే తప్ప భూ బకాసురుల జోలికెళ్లని వైనం
- దర్యాప్తును ప్రభుత్వమే నీరుగారుస్తోందన్న విమర్శలు

ఉన్నట్టా.. లేనట్టా..





సిట్ కార్యాలయం

సాక్షి, విశాఖపట్నం:

రాష్ట్రాన్ని కుదిపేసిన విశాఖ భూ కుంభకోణంపై నియమించిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (సిట్) దర్యాప్తును ప్రభుత్వం కావాలనే నీరుగారుస్తున్నట్టుగా కనిపిస్తోంది. సిట్ కాలపరిమితికి సంబంధించి గడువు ముగిసి పది రోజులు కావస్తున్నా నేటికీ పొడిగింపుపై స్పష్టత లేదు. మరొకవైపు రెండు నెలలుగా నత్తనడకన సాగుతున్న దర్యాప్తులో ఇంతవరకు సాధించిందేమీ లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం తీరు చూస్తుంటే సిట్ దర్యాప్తు కొనసాగింపుపైనే సందేహాలు వ్యక్తమవుతున్నా యి.

నామమాత్రంగానే అరెస్ట్‌లు

రికార్డుల ట్యాంపరింగ్‌లో కీలక నిందితునిగా భావిస్తూ అరెస్ట్ చేసిన ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ జీఎల్ గణేశ్వరరావు నుంచి ఆశించిన స్థాయిలో సమాచారం రాబట్టలేకపోయారు. మరోవైపు తమ తండ్రిని కావాలనే ఈ కేసులో ఇరికించారంటూ గణేష్ కుమారులు ఆరోపిస్తున్నారు. తమకు సంబంధం లేని వ్యక్తిని కారు డ్రైవర్‌గా పేర్కొంటూ, అతని ఇంటి వద్ద లభించిన రికార్డులను తమ తండ్రి దాచినట్టుగా పేర్కొనడాన్ని వారు తప్పుబడుతున్నారు. ఆరంభంలో 56 మంది రికార్డులు ట్యాంపర్ చేశారని, వారిలో 30 మందిని గుర్తించామని, త్వరలోనే పట్టుకుంటామని చెప్పిన సిట్ అధికారులు వారిలో ఏ ఒక్కరినీ నేటికీ అరెస్ట్ చేసిన దాఖలాలు లేవు. కాగా ఇప్పటి వరకు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ గణేష్‌తో పాటు అతని డ్రైవర్‌గా పేర్కొంటున్న దామోదర చంద్రశేఖర్, తాజా మాజీ తహసీల్దార్లు బీటీవీ రామారావు, మజ్జి శంకర్రావు, రికార్డులు ట్యాంపరింగ్ చేసినట్టుగా చెబుతున్న దాకే సుధాకర రాజు, దాలి ఒమ్మినాయుడులను మాత్రమే అరెస్ట్ చేశారు. రికార్డులు ట్యాంపర్ చేయడంతో పాటు 48 ఎకరాల ప్రభుత్వ భూములు కబ్జా చేశారన్న ఆరోపణలపై ఆనందపురం పోలీస్ స్టేషన్‌లో అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, వారి కుటుంబానికి చెందిన పది మందిపై కేసులు నమోదు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఏ ఒక్కరినీ అరెస్ట్ చేయలేదు. అలాగే జీవీఎంసీ 4వ వార్డు టీడీపీ అధ్యక్షుడితో పాటు మాజీ కార్పొరేటర్‌పై కేసులు నమోదు చేసినా అరెస్ట్ చేయలేదు. అంతేకాకుండా సిట్ సిఫారసు మేరకు తహసీల్దార్లు ఫిర్యాదుతో 11 ఎఫ్ఐఆర్‌లు నమోదైనా ఒక్కరినీ అరెస్ట్ చేసిన దాఖలాలు లేవు.

షోకాజ్ నోటీసులందుకున్న వారు వీరే...

మరొక వైపు సిట్ సిఫారసుల మేరకు ఇప్పటి వరకు కలెక్టర్ కొందరికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. విశాఖపట్నం ఆర్డీవో ఎస్.వెంకటేశ్వర్లకు రెండు, భీమిలి మాజీ తహసీల్దార్ బీటీవీ రామారావుకు మూడు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అలాగే సబ్బవరం, పద్మనాభం మండలాల రిటైర్డ్ తహసీల్దార్లు జగదీష్, కె.సూర్యనారాయణ, ఐకే కిషోర్, పి.సూర్యారావు, ఆనందపురం, పరవాడ, హుకుంపేట ప్రస్తుత తహసీల్దార్లు ఎస్‌వీ అంబేద్కర్, ఉమామహేశ్వరరావు, తాడిపంతులు, ఇనాం డీటీలు ఉమా మహేశ్వరరావు, ఈశ్వరరావు, బీటీవీ రామారావు, వీఆర్వోలు స్వరూప్, రామారావు, బి.వేణులతోపాటు హుకుంపేట మండలంలో పనిచేసిన మరో ఇరువురు వీఆర్వోలకు నోటీసులు జారీ చేశారు.

పెద్దలను టచ్ చేయకుండానే దర్యాప్తు

భూ రికార్డులు తారుమారు చేసి వేలాది ఎకరాలు మాయం చేసిన వ్యవహారంపై ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తు ఆశించినంత వేగంగా జరగడం లేదు. అందిన 2865 అర్జీల్లో రెండు నెలల్లో కనీసం 220 కూడా పరిష్కరించలేని దుస్థితి నెలకొంది. పైగా దిగువ స్థాయి అధికారులను టార్గెట్ చేసినట్లుగా దర్యాప్తు సాగుతోంది. భూ ఆక్రమణలు, ట్యాంపరింగ్ వెనుక ఉన్న భూ బకాసురుల పేరు ఒక్కటి కూడా నేటికీ బయటపెట్టలేదు. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నేతల హస్తం ఉందంటూ విమర్శలు వెల్లువెత్తినా ఇప్పటి వరకు ఏ ఒక్కరినీ గుర్తించడం కానీ... అరెస్ట్ చేయడం కానీ చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది.

మంత్రి గంటా శ్రీనివాసరావును టార్గెట్ చేస్తూ మరో మంత్రి అయ్యన్న పాత్రుడు ఇచ్చిన ఫిర్యాదుల చిట్టాపై దర్యాప్తు ఎంతవరకు వచ్చిందో... ఏం జరుగుతుందో కూడా సిట్ అధికారులు ఇప్పటి వరకు బహిర్గతం చేయలేదు. పెందుర్తి ఎమ్మెల్యే, ఆయన తనయుడు ప్రోద్బలంతో ముదపాక రైతులను మభ్యపెట్టి భూములు లాక్కున్నారంటూ వామపక్షాలతో పాటు బీజేపీ శాసనసభాపక్ష నాయకుడు పి.విష్ణుకుమార్‌రాజు ఆరోపిస్తూ చేసిన ఫిర్యాదుకు అతీగతీ లేకుండా ఉంది. ముదుపాక వ్యవహారంలో జలవిహార్ రామరాజు పాత్రపై స్పష్టమైన ఆధారాలు లభించినప్పటికీ ప్రభుత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ రాకపోవడంతో సిట్ ముందుకెళ్లలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

సిట్ ఉనికే ప్రశ్నార్థకం

సిట్ ఏర్పాటుపై జారీ చేసిన జీవో గడువు ముగియడంతో దాని ఉనికే ప్రశ్నార్థకంగా మారింది. గడువు పొడిగింపుపై సర్కార్ నుంచి స్పష్టత లేకపోవడంతో సిట్ కొనసాగుతున్నట్టా లేదా అన్న సందిగ్ధత నెలకొంది. పొడిగింపుపై లేఖ రాసి పదిరోజులు దాటినా సర్కార్ నుంచి స్పందన లేక పోవడంతో సిట్‌ను చాపచుట్టేసినట్టేనన్న భావన సర్వత్రా వినిపిస్తోంది. గడువు పొడిగింపుపై ఒకటి రెండు రోజుల్లో ఉత్తర్వులు వస్తాయంటూ సిట్ చీఫ్ ప్రకటన చేసినప్పటికీ జీవో జారీపై సర్కార్ ఎందుకు తాత్సారం చేస్తుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

సిట్ ఫిర్యాదులపై మధురవాడలో విచారణ

మధురవాడ (భీమిలి): సంచలనం రేపిన విశాఖ జిల్లాలో భూ అక్రమాలు, రికార్డుల ట్యాంపరింగ్‌పై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)కు వచ్చిన ఫిర్యాదులపై విచారణ సాగుతోంది. ఇందులో భాగంగా విశాఖ రూరల్ మండలం మధురవాడ రెవెన్యూ గ్రామం గణేష్‌నగర్, ఇతర ప్రాంతాల్లో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాంబాయి ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. సర్వే నంబరు 31/3, ఇతర ప్రాంతాల్లో పలువురిని విచారించారు. మధురవాడ సర్వే నంబరు 31/3లో రంది అచ్చంనాయుడు, గడ్డి శ్రీను ఉరఫ్ చలుమూరి శ్రీనివాసరావు, ఈగల పాపారావు అనే వ్యక్తులు సుమారు 600 గజాలు ప్రభుత్వ, గెడ్డ ఫోరంబోకు స్థలాన్ని ఆక్రమించి రేకులు షెడ్లు నిర్మించారని సిట్‌కు అడ్డాల దుర్గాప్రసాద్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంగళవారం రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టి, పలువురి నుంచి స్టేట్‌మెంట్‌లు రికార్డు చేశారు. గౌరవంగా ఉన్న తమపై దురుద్దేశంతో తప్పుడు ఫిర్యాదులు ఇచ్చారని, పైగా బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని, తాను విచారణకు సిద్ధంగా ఉన్నానని గడ్డి శ్రీను అధికారులకు చెప్పారు. అయితే ఫిర్యాదులో ఉన్న మరికొందరు మాత్రం అధికారులకు సమాధానం చెప్పాల్సి వస్తుందని అందుబాటులో లేకుండా, ఫోన్ ఎత్తకుండా, స్విచ్ ఆఫ్ చేస్తున్నారు. దీంతో చేసేది లేక అధికారులు వెనుదిరుగుతున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు ఇక్కడ పలు సర్వే నంబర్లు, వాటిలో పరిస్థితి పరిశీలించారు. కార్యక్రమంలో వీఆర్‌వో కె.అప్పారావు, రమణ తదితరులు పాల్గొన్నారు.



గణేష్‌నగర్‌లో విచారణ చేస్తున్న రెవెన్యూ అధికారులు

పెందుర్తి ప్రాంతంలో విచారణ

పెందుర్తి: భూ వివాదాలు, ఆక్రమణలు, ట్యాంపరింగ్‌లపై వచ్చిన పలు ఫిర్యాదులపై విచారించేందుకు పెందుర్తి రెవెన్యూ మండలంలోని పలు ప్రాంతాల్లో సిట్ బృందం మంగళవారం పర్యటించింది. డీఎస్పీ కృష్ణవర్మ, పెందుర్తి తహసీల్దార్ లాలం సుధాకర్‌నాయుడు నేతృత్వంలో చింతగట్ల, జెర్రిపోతులపాలెం గ్రామాల్లోని వివాదాస్పద భూములను పరిశీలించారు. చింతగట్లలోని సర్వే నంబర్లు 81, 16, 9లలో టీడీపీ నాయకులు భూ ఆక్రమణలకు పాల్పడి రికార్డులు ట్యాంపరింగ్ చేశారని ఫిర్యాదులు వచ్చాయని, అదే విధంగా రాంపురంలో ఓ చెరువు వివాదంపై కూడా విచారణ చేసినట్లు డీఎస్పీ వర్మ వివరించారు. ఆయా నివేదికలతో పాటు రెవెన్యూ అధికారుల నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని చెప్పారు. సీఐ ఈశ్వరరావు, సర్వేయర్ వెంకన్న, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రు.14లక్షలు విలువైన గుట్కా కాల్చివేత

మధురవాడ (భీమిలి): విశాఖపట్నం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో అక్రమంగా విక్రయిస్తున్న, నిల్వ ఉంచిన నిషేధిత గుట్కా, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకుని నగరంలోని కాపులుప్పాడ డంపింగ్ యార్డులో ఆహార భద్రతా విభాగం అధికారులు దహనం చేయించారు. మంగళవారం ఉదయం వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడకు మూడు వాహనాల ద్వారా నిషేధిత పొగాకు, ఇతర గుట్కా ప్యాకెట్లను తరలించారు. అనంతరం అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇతర అధికారులు దహనం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనకాపల్లి, పెందుర్తి, భీమిలి, గాజువాక, పినగాడి, చింతపల్లి, నర్సీపట్నం, పాయకరావుపేట, చోడవరం, తదితర ప్రాంతాల్లో 12 కేసులు నమోదు చేసి ఈ సరుకు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. అలాగే నిర్ణీత గడువు అయిపోయిన తర్వాత కూడా విక్రయిస్తున్న పానీయాలు, వాటర్ ప్యాకెట్‌లు, నిషేధిత గుట్కా, పాన్ మసాల సుమారు రు. 14లక్షలు విలువ చేసే సామగ్రిని దహనం చేయించారు. కార్యక్రమంలో గజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌వీ వీరభద్రరావు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌లు జనార్ధన్, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.



గుట్కాకు నిప్పు పెడుతున్న అధికారులు

వివాహిత అదృశ్యం

సీతమ్మధార (విశాఖ ఉత్తరం) :

సీతంపేటకు చెందిన వివాహిత అదృశ్యమైనట్లు ద్వారకాజోన్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సీతంపేట కృష్ణుని ఆలయం సమీపంలో ఉంటున్న ఉషకు రమేష్‌తో పదేళ్ల క్రితం వివాహమయింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త ఒక దుకాణంలో పనిచేస్తున్నాడు. ఆర్థిక పరిస్థితి బాగోలేకపోవడంతో ఉష సీతమ్మధార రైతుబజారు సమీపంలో భోజనం హోటల్ నడిపేది. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం రమేష్ ఇంటికి వచ్చేసరికి ఉష కనిపించలేదు. దీంతో బంధువుల ఇళ్లలో గాలించినా ఫలితం లేకపోవడంతో మంగళవారం ద్వారాక పోలీసులను ఆశ్రయించాడు. సీఐ రాంబాబు ఆదేశాల మేరకు హెచ్‌సీ నూకరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గణేష్ వైన్స్ తొలగించాల్సిందే..

- నివాసాల మధ్య మద్యం షాపు
- పెచ్చుమీరుతున్న మందుబాబుల ఆగడాలు
- అర్ధరాత్రి అపార్ట్‌మెంట్ తలుపులు కొడుతున్న వైనం
- హడలిపోతున్న మహిళలు
- పట్టించుకోని షాపు యజమాని
- పత్తాలేని అధికారులు
- ఆందోళనకు దిగిన కాలనీవాసులు



నరసింహనగర్‌లో గణేష్ వైన్‌షాపు ఎదుట ధర్నా చేస్తున్న మహిళలు



ప్లకార్డుతో నిరసన తెలుపుతున్న మహిళ

అక్కయ్యపాలెం(విశాఖ ఉత్తర) : నగరంలోని నరసింహనగర్ రైతుబజార్ రోడ్‌లో ఉన్న గణేష్ వైన్ షాప్‌ను తరలించాలని కాలనీ మహిళలు మంగళవారం షాపు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ నివాసాల మధ్య పదేళ్లుగా వైన్‌షాప్ నిర్వహిస్తున్నారని, మందుబాబులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం తాగి చుట్టు పక్కల అపార్ట్‌మెంట్ సెల్లార్లు, మూడో అంతస్తుకు సైతం వచ్చి తలుపులు కొడుతుండడంతో హడలిపోతున్నామని పేర్కొన్నారు. కళాశాలకు వెళ్లే విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారన్నారు. ఈ వేధింపులు భరించలేక రోడ్డెక్కి ధర్నాచేస్తున్నట్టు మహిళలు తెలిపారు.

ఎట్టి పరిస్థితుల్లో జనావాసాల మధ్య వైన్ షాపు ఉండడానికి వీల్లేదని, ఇక్కడ నుంచి వేరే చోటకు షాపు తరలించాలని మహిళలంతా భీష్మించుకొని షాపు ముందు బైఠాయించారు. ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

చీకటి పడితే భయం...



తాగేసి అపార్టుమెంట్ మూడో అంతస్తుకు వచ్చి తలుపుల కొడుతున్నారు. ఇంట్లో ఆడవాళ్లం భయంతో హడలిపోతున్నాం. రాత్రి 11.30 వరకు రోడ్డుపై బాటిల్స్‌తో తాగుబోతులు వీరంగం చేస్తున్నారు. మహిళలు, ఆడపిల్లలు బయటకు రావాలంటే భయం వేస్తోంది. అధికారుల అండతో షాపు నిర్వాహకులు మా ఇబ్బందులు పట్టనట్టు, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

–జి. శ్రీదేవి, చాణక్య టవర్స్

పట్టించుకోని యంత్రాంగం...



షాపు దగ్గర బాటిల్స్ కొనుక్కొని పోతే బాగుండేది. అక్కడే రోడ్డుపై తాగడం, దారిన పోతున్నవారి మీద పడడం చేస్తున్నారు. బాటిల్స్ పగుల గొట్టి కొట్టుకోవడం, నానా యాగీ చేస్తున్నారు. కారును ఆపి ఇంటి వద్ద దింపాలని తాగుబోతులు అల్లరి చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. తాగుబోతులతో విసిగిపోయి రోడ్డెక్కి ధర్నా చేస్తున్నాం.

– ధనలక్ష్మి, స్థానిక మహిళ, విఘ్నేశ్వర అపార్టుమెంట్

మా వ్యాపారం సాగడం లేదు



గణేష్ వైన్‌షాపు నిర్వహిస్తున్న బిల్డింగ్‌లో 15 ఏళ్లుగా మా వాళ్లు మెడికల్ షాపు, డిపార్ట్‌మెంటల్ స్టోర్ నిర్వహిస్తున్నారు. తాగుబోతుల బీభత్సంతో వ్యాపారం జరగడంలేదు. ఇదేంటని వైన్ షాపు యజమానిని ప్రశ్నిస్తే నా బిల్డింగ్ నాఇష్టం, నచ్చకపోతే షాపు ఖాళీ చేయండని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడు. అంతేగానీ ఇబ్బంది లేకుండా చూస్తామని అనడం లేదు.

–ఆర్.రవి. చాణక్య అపార్టుమెంట్

చంద్రన్న బీమాపై కలెక్టర్ సమీక్ష


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు) : చంద్రన్న బీమా క్లెయిమ్‌లను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అధికారులు ఆదేశించారు. కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో చంద్రన్న బీమాపై మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చంద్రన్న బీమా పథకంలో నమోదైన వారు మరణించిన ఐదు గంటల్లోపే బీమా మిత్ర కుటుంబానికి రూ.5 వేలు అందజేయాలని ఆదేశించారు. క్లెయిమ్‌లు కేవలం ఏడు రోజుల్లోనే పరిష్కారం అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. మిగిలిన జిల్లాలో కేవలం ఒక రోజులోనే ధ్రువీకరణ పత్రాలను జారీచేస్తుండగా, మన జిల్లాలో మాత్రం చాలా రోజులు పట్టడానికి కారణం ఏంటని ప్రశ్నించారు. సాధారణ పౌరులతో ప్రత్యేకంగా సమావేశమై వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రూపొందించిన లోకస్ యాప్‌ను అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు డౌన్ లోడ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ సత్యసాయి శ్రీనివాస్, యూసీడీ పీడీ డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే కాంట్రాక్ట్ కార్మికులపై కేసు

అల్లిపురం(విశాఖదక్షిణ): రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఉదయం డీఆర్‌ఎం కార్యాలయం వద్ద జరిగిన ధర్నా చేశారు. ఈ సందర్భంగా ధర్నా చేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులపై టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ జీవీ రమణ తెలిపిన వివరాల ప్రకారం ధర్నా చేపడుతున్న అసోసియేషన్ అధ్యక్షుడు పీ.డి.వర్మ, ఉపాధ్యక్షుడు బీపీ జైన్, ప్రధాన కార్యదర్శి ఉపాపతి, కార్యదర్శి డీఆర్‌కే రాజు, కోశాధికారి కె.కోటేశ్వరరావులు డీఆర్‌ఎం కార్యాలయం వద్ద విధులు నిర్వహిస్తున్న ఆర్పీఎఫ్ పోలీసుల విధులను అడ్డుకోవటమే కాకుండా గేటులోపలికి అక్రమంగా చొరబడినందుకు గాను యూనియన్ నాయకులతో పాటు 35 మందిపై కేసు నమోదు చేశామన్నారు.

నూతన పెన్షన్ విధానం వద్దు


జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్న రాష్ట్రపాధ్యాయ సంఘం ప్రతినిధులు

ఉపాధ్యాయ సంఘం ధర్నా

ద్వారకానగర్ (విశాఖ దక్షిణ): నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధంచాలని జిల్లా ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు కె.శ్యామ్యూల్ అన్నారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద మంగళవారం ఉపాధ్యాయ సంఘం ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంట్రిబ్యూటరీ స్కీం విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానం వల్ల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లుతుందన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న పెన్షన్, పీఎఫ్ సౌకర్యం ఒక్క వేటుతో రద్దు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఉపాధ్యాయు,ఉద్యోగ, కార్మిక కార్యాచరణ వేదికల ద్వారా ఎస్‌టీయూ వైఖరి స్పష్టం చేసిందన్నారు. అనంతరం గాంధీవిగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.పైడిరాజు, సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి స్టాలిన్, ఆర్.జగదీశ్‌బాబు, పిళ్లా శ్రీనివాస్, శంకరరావు, అన్నాజీరావు, జీవీఎంసీ ఎస్‌టీయూ పురుషోత్తం తదితరలు పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతికి పోరాటమే శరణ్యం

పెదవాల్తేరు (విశాఖ తూర్పు) : నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని, లేకపోతే నిరుద్యోగ యువత సత్తా ఏంటో చూపిస్తామని ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ పోరాట సమితి (ఏపీఎన్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మర్రివేముల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎంవీపీకాల నీలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధిలేని అభివృద్ధి నిరుపయోగమేనన్నారు. స్కిల్ ఇండియా కాదు పోస్టుల ఫిల్ ఇండియా చేయండని ఆయన డిమాండ్ చేశారు. నైపుణ్యం కలిగిన విద్య, మెరుగైన ఉపాధికి కోసం పోరాటం చేయడానికి నిరుద్యోగ యువత సిద్ధంగా ఉందన్నారు. సెప్టెంబర్ 15,16వ తేదీలలో విశాఖ వేదికగా రాష్ట్ర సమితి సమావేశాలను నిర్వహించనున్నామన్నారు. విద్యాహక్కు చట్టం కూడా నిర్వీర్యం అవుతోందన్నారు. 2017 జీవో అమలు చేస్తే ఉద్యమం తప్పదన్నారు. ఈకార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు టి.సూర్యం, ఏయూ విద్యార్థి నాయకుడు బి.మోహన్‌బాబు, కె.హరీష్‌బాబు, బి.విశేష్ తదితరులు పాల్గొన్నారు.

తాటితూరులో కుల బహిష్కరణ?

తగరపువలస (భీమిలి) : భీమిలి మండలం తాటితూరు పంచాయతీకి చెందిన తాటిపూడి సూరమ్మ, తాటిపూడి కొండలరావు, తాటిపూడి రమణ కుటుంబాలు రెండు నెలల క్రితం కుల బహిష్కరణకు గురయ్యాయి. ఇటీవల వినాయకచవితి సందర్భంగా ఈ కుటుంబాలతో మాట్లాడుతున్నారని అదే పంచాయతీకి చెందిన తాటిపూడి నరసింగరావు, పొట్నూరు రమణ, పొట్నూరు సత్తిబాబు, తాటిపూడి ఈశ్వరమ్మ కుటుంబాలను కూడా సంఘసభ్యులు కుల బహిష్కరణ చేశారు. దీనికి సంబంధించి బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పంచాయతీకి చెందిన శాలివాహన యువజన సేవాసంఘం ఏటా గ్రామంలో సరస్వతీ పూజ నిర్వహిస్తుంది. దీనికి గాను సభ్యుల నుంచి చందాలు వసూలు చేస్తారు. ఈ ఏడాది జూన్ 23న నిర్వహించే పూజ సందర్భంగా తాటిపూడి సూరమ్మ ముగ్గురు కుమారుల నుంచి రూ.2వేల వంతున చందాలు అడిగారు. దీనికి నిరాకరించినందుకు వారిని కులబహిష్కరణ చేశారు. చావు, పుట్టుకలు, విందు, వినోదాలకు దూరంగా ఉంచారు. సోమవారం సాయంత్రం తాటిపూడి నరసింగరావు, పొట్నూరు రమణ, పొట్నూరు సత్తిబాబులకు చెందిన కుటుంబ సభ్యులు వారితో మాట్లాడుతుండగా సంఘ సభ్యులు వారితో వాగ్వాదానికి దిగారు. ఇది ఇరువర్గాల మధ్య కొట్లాటకు దారితీసింది. ఇందులో కుల బహిష్కరకు గురైన కుటుంబానికి చెందిన తాటిపూడి పైడిరాజు గాయపడ్డాడు. దీంతో బాధితులు మంగళవారం భీమిలి పోలీసులను ఆశ్రయించారు. దీనిపై ఎస్‌ఐ శ్రీనివాసరావును వివరణ కోరగా పండగ చందా సందర్భంగా చెలరేగిన గొడవను కులబహిష్కరణగా చిత్రీకరిస్తున్నారన్నారు.

అద్దె బస్సు డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి



జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్న అద్దె బస్సు డ్రైవర్లు


ద్వారకానగర్ (విశాఖ దక్షిణ) : సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఏపీఎస్‌ఆర్టీసీలో పనిచేస్తున్న అద్దె బస్సు డ్రైవర్లకు సమాన పనికి సమాన వేతం అమలు చేయాలని సంస్థ హైర్ బస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.సంతోష్‌కుమార్ డిమాండ్ చేశారు. అద్దె బస్సు డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం యూనియన్ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సంతోష్‌కుమార్ మాట్లాడుతూ చట్టప్రకారం తమ హక్కులు అమలు చేయాలన్నారు. ఆర్టీసీ రీజియన్ పరిధిలో సుమారు 300 అద్దె బస్సులు తిరుగుతున్నాయన్నారు. వీటిలో 500 మంది డ్రైవర్లు కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేస్తున్నారని తెలిపారు. వీరికి సెలవులు, వేతనాలు, పీఎఫ్, గుర్తింపు కార్డులు, పని గంటలు వంటి కనీస కార్మిక చట్టాలు అమలు కావట్లేదన్నారు. శ్రీకాకుళం, నర్సీపట్నం (నాన్‌స్టాప్) తిరుపతి, కడప, కర్నూలు బస్ డ్రైవర్లకు రూ. 20 వేలు జీతం చెల్లించాలని అన్నారు. ఆర్టీసీ రిక్రూట్‌మెంట్‌లో హైర్ బస్ డ్రైవర్లకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కన్వీనర ముజఫర్ అహ్మద్, జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షుడు ఎన్.రాజేంద్రప్రసాద్, కార్యదర్శి సి.హెచ్.కృష్ణకుమార్ తదితరలు పాల్గొన్నారు.

నిండుగా గోస్తనీ..

- ఎండుతున్న నదికి మళ్లీ జీవకళ
- వర్షాలతో భారీగా చేరిన వరదనీరు
- మత్స్యకారుల్లో ఆనందం

గోస్తని నది నిండుకుండలా ఉంది. వేసవి ఎండల తీవ్రతకు ఇగిరిపోయిన నది మళ్లీ జలకళను సంతరించుకోవడంతో మత్స్యకారుల్లో ఆనందం వ్యక్తమౌతుంది. తమ ఉపాధికి ఇక చింత లేదంటూ.. కరుణించిన వరుణుడికి, గంగమ్మకు మొక్కుతున్నారు.


నాడు : నీరు లేక నదిలో రాళ్లు బయటపడిన దృశ్యం


నేడు : గోస్తనీ నదిలోకి భారీగా చేరిన వరద నీరు

భీమునిపట్నం:

గోస్తనీ నది నిండుగా నీటితో కళకళలాడుతోంది. ఇక్కడ గోస్తని, సముద్రం కలిసే ప్రాంతంలో నదిలోకి భారీగా వరదనీరు వచ్చి చేరింది. సోమవారం అర్ధరాత్రి 12గంటల నుంచి మూడు గంటల పాటు ఎడతెరపి లేకుండా కురిసిన వర్షంతో నదికి జలకళ వచ్చింది.

కొద్ది రోజులుగా సరైన వర్షాలు లేకపోవడంతో పాటు ఎండల తీవ్రత వల్ల గోస్తని నదిలో నీరు చాలా తగ్గిపోయింది. దీంతో నదిలోని పెద్దపెద్ద రాళ్లు బయటపడడంతో పాటు లోతు బాగా తగ్గిపోయింది. ఈ కారణంగా పడవలు తిరిగే వీల్లేక.. వేట సరిగ్గా సాగక ఇబ్బంది పడేవారు. ఈ పరిస్థితుల్లో కురిసిన భారీ వర్షంతో గోస్తనిలో పెద్ద ఎత్తున నీరు వచ్చి చేరింది. ఇక్కడి విశాలప్రాంతం మొత్తం నీటితో నిండిపోయింది.

తీరంలోనే తెప్పలు

నది ఒడ్డున ఉంచిన పడవలు, తెప్పలు



భారీ వర్షానికి మంగళవారం ఇక్కడి తీరం నుంచి సముద్రంలోకి వెళ్లవలసిన పడవలు, తెప్పల చేపల వేట నిలిచిపోయింది. నదిలో వరదనీరు రావడంతో పాటు, అలల ఉధృతి కూడా ఎక్కువగా ఉండడంతో ఎవరూ వేటకు వెళ్లలేదు. నదిలోని ప్రవాహవేగానికి, సముద్రంలోని అలల తాకిడికి పడవలు, తెప్పలు కొట్టుకుపోకుండా గోస్తని నది తీరం వద్ద వాటిని తాళ్లతో గట్టిగా కట్టి ఉంచారు. ఈ ఇబ్బంది తాత్కాలికమేనని, పుష్కలంగా వచ్చిన నీటితో పడవలు తిరిగే సదుపాయం ఏర్పడిందని మత్స్యకారులు అంటున్నారు.

ఘనంగా గ్రామదేవతల ఉత్సవాలు


పూజలు చేస్తున్న భక్తులు

కొమ్మాది: జీవీఎంసీ నాల్గో వార్డు కొమ్మాది గ్రామంలో బంగారమ్మ, పైడితల్లమ్మ, ఎర్నిమాంబ అమ్మవార్ల మహోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఏటా బాద్రపద మాసంలో ముగ్గురు గ్రామదేవతలకు పసుపు, కుంకుమ, చీర సమర్పించి ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాదీ గ్రామస్తులు అదే ఆచారాన్ని కొనసాగించారు. అమ్మవార్లను వేకువజామున అలంకరించి, నైవేద్యాలను సమర్పించి పూజలు చేశారు. మహిళలు దీపాలంకరణ, కుంకుమార్చన నిర్వహించారు. కర్రసాము, తప్పెటగుళ్లు, సాముగరడీల వంటి కార్యక్రమాలతో పాటు భారీగా బాణసంచా కాల్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు గుంటుబోయిన శ్రీనివాస్ యాదవ్, సియాద్రి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ విజేతలకు బహుమతుల ప్రదానం


గెలుపొందిన యువతుల జట్టుకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

భీమునిపట్నం: క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని, మానసిక ఉత్తేజాన్ని ఇస్తాయని, దీనివల్ల గుర్తింపు కూడా లభిస్తుందని జెడ్సీ బి.సన్యాసినాయుడు అన్నారు. మ్యాజిక్ బస్ స్వచ్ఛంద సేవాసంస్థ భీమిలి, ఆనందపురం మండలాల పరిధిలో రెండు రోజులు నిర్వహించిన కబడ్డీ పోటీల్లో విజేతలకు మంగళవారం బహుమతులు ప్రదానం చేసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జెడ్సీ మాట్లాడుతూ యువత క్రీడల్లో పాల్గొనాలని కోరారు. ఈ పోటీల్లో 20జట్లు పాల్గొనగా అందులో యువతులకు సంబంధించి కొత్తురు జట్టు విజేతగా, కుమ్మిపాలెం జట్టు రన్నర్‌గా నిలిచాయి. యువకుల విభాగంలో తాళ్లవలస జట్టు విజేతగా, చిట్టివలస జట్టు రన్నర్‌గా నిలిచాయి. ఈ జట్లకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు గంటా నూకరాజు, మ్యాజిక్ బస్ ప్రతినిధులు సీహెచ్ సంతోష్, దాడ రమేష్, శారద, జాకబ్, సుజాత, రాజేశ్వరి, ఉష పాల్గొన్నారు.

మీ సేవలు అమూల్యం


బదిలీ అయిన ఉపాధ్యాయులకు వీడ్కోలు పలుకుతున్న విద్యార్థినులు

పద్మనాభం: విద్యార్థుల ప్రగతికి మీరు చేసిన సేవలు అమూల్యం అని మండలంలోని విలాస్కాన్‌పాలెం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ఆర్.ఎ.నాయుడు బదిలీ అయిన ఉపాధ్యాయులను కొనియాడారు. ఈ పాఠశాలలో పనిచేసి లింగన్నపేట, పాండ్రంగి పాఠశాలలకు ట్రాన్స్‌ఫర్‌పై వెళ్తున్న కె.ప్రసాద్, ఎం.వి.ఎస్.రెడ్డిలను విద్యార్థులతో పాటు గ్రామస్తులు మంగళవారం ఘనంగా సత్కరించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం పాటుపడే ఉపాధ్యాయులకు ఎక్కడికి వెళ్లినా మంచే జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సహోపాధ్యాయుడు పైడిరాజు పాల్గొన్నారు.

మరికొన్ని జోన్ వార్తలు 14లో

నేటి నుంచి రోజు విడిచి రోజు నీటిసరఫరా

భీమునిపట్నం:

భీమిలి జోన్ పరిధిలో కుళాయిల ద్వారా జరిగే మంచినీటి సరఫరా బుధవారం నుంచి రోజు విడిచి రోజు జరుగుతుందని జోనల్ కమిషనర్ బి. సన్యాసినాయుడు తెలిపారు. భారీ వర్షాల వల్ల గోస్తని నదిలోని మంచినీటి సరఫరాకు సంబంధించిన బావుల వద్ద మట్టి పెద్ద ఎత్తున పేరుకుపోతుండడంతో అక్కడ నీటి మట్టంతగ్గేవరకు రోజు విడిచి రోజు చేస్తామని చెప్పారు. నీటి సమస్య ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా జరుగుతుందని వెల్లడించారు.

టీడీపీ బీసీ సెల్ నగర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నాగోతి

మధురవాడ:

జీవీఎంసీ 5వ వార్డు మధురవాడ ఆదిత్యనగర్‌కు చెందిన నాగోతి సూర్యప్రకాశరావు టీడీపీ బీసీ సెల్ నగర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎంపికయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని నగర బీసీ సెల్ అధ్యక్షుడు పోతిన వెంకటరావు చేతుల మీదుగా అందుకున్నారు. వరుసగా మూడోసారి పదవి వరించడంతో పలువురు అభినందించారు. తనకు బాధ్యతలు అప్పగించేందుకు సహకరించిన వారికి ప్రకాశ్ కృతజ్ఞతలు తెలిపారు.

నవోదయ విద్యార్థులకు ఎమ్మార్ టీకాలు


విద్యార్థినికి టీకా వేస్తున్న వైద్య సిబ్బంది


విద్యార్థికి టీకా వేస్తున్న డాక్టర్ శైలజ

కొమ్మాది:

కొమ్మాది జవహర్ నవోదయ విద్యాలయానికి చెందిన 300 మంది విద్యార్థులకు మధురవాడ ప్రభుత్వ వైద్య కేంద్రం సిబ్బంది మంగళవారం ఉదయం మీజిల్స్ రుబెల్లా (ఎమ్మార్) నిరోధక టీకాలను వేశారు. స్థానిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక శిబిరంలో ప్రిన్సిపల్ కె.సంజయ్, వైద్య సిబ్బంది ఆర్. రత్నాలు, ఎ.సుధాకర్, సి.హెచ్. ఉమా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురంలో 92శాతం పూర్తి

ఆనందపురం : మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 92 శాతం మంది విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సిన్లు వేసినట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి కె.శైలజ తెలిపారు. ఈ నెల 8న ప్రారంభమైన ఈ కార్యక్రమం మంగళవారంతో ముగిసిందన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన 16,883 మంది పిల్లలు ఉండగా 15,489 మందికి వ్యాక్సిన్లు వేశామన్నారు. మిగతా పిల్లలకు టీకాలు వేసేందుకు ఆయా గ్రామాల్లో ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ గోవిందరావు, సీహెచ్‌వో నాగమణి, స్టాఫ్ నర్స్ జి.సుగుణ, పీహెచ్ఎన్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

కలుపు నివారణతో మేలైన దిగుబడి

ఆనందపురం : వరి నాట్లు అనంతరం కలుపు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయాధికారి బి.శివకోమలి రైతులకు సూచించారు. మండలంలోని మామిడిలోవ, గండిగుండం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వరి నాట్లు వేసిన అనంతరం టాప్‌స్టార్ మందు 35 గ్రాములు లేదా సాథి 100 గ్రాములు మందును ఇసుకలో కలిపి తక్కువ నీరు ఉన్న సమయంలో ఎకరాకు చల్లాలని సూచించారు. దీనివలన కలుపు నివారణ చాలా వరకు జరుగుతుందని, ఖర్చు తగ్గి 10 శాతం దిగుబడి కూడా పెరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా అందుబాటులో ఉన్న వ్యవసాయ యంత్ర పరికరాల వివరాలను రైతులకు తెలిపారు. గట్లుపైనే కాకుండా ప్రధాన పంటగా కంది పంట వేయాలనుకుంటున్న రైతులకు విత్తనాలను ఉచితంగా అందిస్తామని శివ కోమలి ఈ సందర్భంగా చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు, రైతులు పాల్గొన్నారు.





పారా మెడికల్ డైరెక్ట్ అడ్మిషన్లు
3Yrs.B.Sc(MLT) GNM &
2 Yrs MLT, MPHW, Othalmictech
అర్హత: 10th, ఇంటర్ | KGHలో ప్రాక్టికల్ ట్రైనింగ్
Scholorship for SC/ST/BC
A.P.Govt. నర్సింగ్ కౌన్సిల్, ఇంటర్ బోర్డులతో ఆమోదించబడినది. DDR కాలేజి
✆ 91001 33993/ 90594 18627 / 94410 58000

ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు Loans. పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, హోమ్ లోన్స్ ఇవ్వబడును
90529 68988



VEHICLES FOR SALE

■ **2011 Model Tata 407 SFC closed** body 2014 Model Bolero A/C closed body. Cash transport vehicles for sale. Cont: 99080 04455, 98851 24582 [V- 596963]



■ **ITI** అడ్మిషన్లు జరుగుచున్నవి, ఎలక్ట్రిషియన్, ఫిట్టర్ శ్రీ స్వాతి వాసంతి ITI MVP Colony. Cont : 94915 86329, 94412 16268 [V- 680254]



AYURVEDIC

■ దాంపత్య సమస్యా?వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! మా ఆ యుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కి ప్రత్యేకం. 7794009622. [H-691569]

BUSINESS OFFER



■ **లోకేష్ గోల్డ్ లోన్స్ :-** బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 75055 56666 [V- 1459]

■ **KHR గోల్డ్ (రిజిస్టర్డ్) :-** మీ గోల్డ్ బ్యాంకులో లేదా ప్రైవేటు సంస్థలో తనఖాలో ఉన్నచో, మా డబ్బుతో విడిపించి మార్కెట్ రేటు కంటే ఎక్కువకు కొనబడును. సంప్ర :- 70361 71223/ 0891-6444644 [V- 5608]

■ బంగారం బ్యాంకులో, ప్రైవేట్ సంస్థలో తాకట్టులో ఉన్నటువంటి బంగారాన్ని విడిపించి అధిక రేటుకు కొనబడును. స్పాట్ క్యాష్, నో చార్జీస్ సంప్రదించండి : 87906 24566. [P-856329]

■ **Gold Netic-** బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

■ నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి - 91339 44326 & 91339 39826. [R-167]

WEIGHT LOSS



■ 5వారాలలో డైట్ లేకుండా **8-10 KG** ల బరువు, చేతులు,తొడలు,పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7386383627. [HA-14277]

T.V. REPAIR



■ **80085 66874, VS ఎలక్ట్రానిక్స్:** మీ TV రిపేరా? అదే రోజు మీ ఇంటి వద్దనే Ex.Engg చే అన్ని కంపెనీల TV, LCD, LED, వాషింగ్ మిషన్స్, A/c గం॥లో స్పాట్ రిపేరు. (25సం॥ల సంస్థ) చార్జ్ 40/- 5సం॥లు వారంటీ. [V- 680302]

PEST CONTROL



■ **Hari Pest Control** చెదలు, బొద్దింకలు, చీమలు, ఎలుకలు, బల్లులు, కందిరీగలు, అపార్ట్‌మెంట్స్, హోటల్స్, రెస్టారెంట్స్‌కి సర్వీసు ఇవ్వబడును. PH: 90100 01239, 90002 53382. [V- 3507]



PLOT FOR SALE



■ **Individual Vuda Approved Housing** Plot 240 sq yd (36'x60') Front 40 ft Road, Side by Side 2 Plots @ Ramapuram (Gvmc) opp Pendurthi Rly Station. contact Genuine Parties 79078 64876, 94406 43040 [V-680304]

■ **అచ్యుతాపురం ఇరువాడలో** గ॥ 3,000/- దువ్వాడలో గ॥ 4,000/- బిట్లు & ఉడా బిట్లు, రెడీ టు కన్‌స్ట్రక్షన్, లోన్ సదుపాయం, స్పాట్ రిజిస్ట్రేషన్‌కై సంప్ర ॥ 89789 75398/79818 57251. [V-680258]

■ **విజయనగరం కలెక్టర్ ఆఫీసుకు** 1/2 KM దూరంలో K.L.పురంలో 150 గ॥ సైట్ అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. డైరెక్ట్ పార్టీలు మాత్రమే. ✆ 98851 67078/94903 63850. [V-680252]

■ **విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ.** దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 92464 60822 [B-366]

TO-LET

■ **2 BED Room House Bachelor/** Office Accommodation at Madhava dhara Nr. East Park cont : 90008 12359, 98665 08716 [V- 596778]

LEASE / RENT

20,000 Sft (G+3 Floors) Building. Suitable for Schools / Colleges / Banks / Offices @ GOPALAPATNAM MAIN ROAD, VIZAG
9848366897
9866696999

■ **3BHK Flat for Rent in Vizag** Towers. Flat No. 303 at Opp Hotel Meghalaya, Waltair uplands. ✆ 98499 41179, 73964 41199 [V- 680301]

■ **A Fully Furnished 2 BHK Flat with** woodwork light/fan fittings. Rent : 10,000 & Additional charges - maintance, water, Electricity. S6 Samrat Enclave opp : Centuri Club, Maharanipeta. Cell : 96771 97896/70322 07470 [V-680251]

FLAT FOR SALE



■ **New Car + New Flat = 25 Lakhs** in Home Loan Mela @ Kanithi Road, Gajuwaka 100% Bank Loan contact : 97034 00045 [V-364]

■ **2BHK Flats (1200 Sft each)** construction to start at Jaggu Jn., 100 feet road, Gajuwaka. ✆ 91215 37335 [V- 362]

HOUSE FOR SALE



■ పెందుర్తి **LIC** కాలనీలో **W/F** 166 చ॥గ॥లో 30Ft రోడ్‌తో 2B/R డీలక్స్ ఇల్లు అమ్మకంనకు కలదు. రెడీటు ఆక్యుపే. లోన్ సౌకర్యం కలదు. ✆ 99669 90080 [V- 013]



■ **Wanted Female Teachers for** play school and 1 to 5th classes Kumar's School Simhachalam Contact : 98852 98388 [V-611687]

■ **Satyam Aquarforms** నందు పనిచేయుటకు Exp. Accountants & Supervisors కావలెను. సంప్రదించండి : 79892 59476, 79892 61270 [V-596779]

మందుబాబులకు కారాగారం

అల్లిపురం: మద్యం తాగి వాహనాలు నడిపితే శిక్షార్హులని నగర ట్రాఫిక్ పోలీసులు నిత్యం అవగాహన కల్పిస్తున్నా కొందరిలో మార్పు రావడం లేదు. వారి తీరు మారడం లేదు. గత జూన్ చివరికల్లా 293 మంది జైలు శిక్ష అనుభవించడమే కాకుండా, రూ.86 లక్షలు జరిమానా రూపంలో వసూలైందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుంది. దాదాపు ప్రతి రోజూ ఎవరో ఒకరు పోలీసులకు చిక్కుతూనే ఉన్నారు. అలా పట్టుబడ్డ మంగళవారం అనకాపల్లి, ఒకటో మెట్రోపాలిటిన్ మేజిస్ట్రేట్ ఇద్దరు మందుబాబులకు మూడు రోజుల వంతున జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు. నగర ట్రాఫిక్ ఏడీసీపీ కె.మహేంద్రపాత్రుడు తెలిపిన వివరాల ప్రకారం మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఇద్దరు ఆటో డ్రైవర్లను పరవాడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని మంగళవారం న్యాయమూర్తి ఎదుట హాజరు పరచగా పెదగంట్యాడకు చెందిన ఆటోడ్రైవర్ పేర్ల లక్ష్మణరావుకు మూడు రోజుల జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా, యలమంచిలికి చెందిన ఆటోడ్రైవరు బి.అర్జునకు మూడు రోజుల జైలు శిక్ష, రూ.1500 జరిమానా విధించారు.

5, 6, 7 తేదీల్లో సీహెచ్‌డబ్ల్యూల సమ్మె

పాడేరు: ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ (సీహెచ్‌డబ్ల్యూ)ల సమస్యల పరిష్కారానికి వచ్చేనెల 5,6,7 తేదీల్లో మూడు రోజుల సమ్మెకు రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చిందని సీహెచ్‌డబ్ల్యూల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై.మంగమ్మ తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఏజెన్సీలో 3,200 మంది ఆశ కార్యకర్తలు గిరజన ప్రాంతంలో వైద్యసేవలు అందిస్తున్నారని చెప్పారు. కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. 11 నెలల బకాయి వేతనాలను చెల్లించలేదని తెలిపారు. నాలుగేళ్లగా యూనిఫాం అలవెన్సులు ఇవ్వలేదని, చాలీచాలని జీతాలతో వెట్టిచాకిరీ చేయిస్తున్నారన్నారని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఆశ కార్యకర్తలకు నెలకు రూ.6 వేలు వేతనం ఇస్తోందని తెలిపారు. ఎన్నికల ముందు ఆశ కార్యకర్తలకు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిన చంద్రబాబునాయుడు అమలు చేయలేదని ఆరోపించారు. నెలకో సారి నిర్వహించే ఆశాడే రోజున సమావేశాలకు వచ్చే ఆశ కార్యకర్తలకు కనీసం తాగునీరు, మరుగుదొడ్డి సౌకర్యం కల్పించకపోవడం దారుణమన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే సమ్మెలో ఆశ కార్యకర్తలంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

■ బీచ్ రోడ్ నందు గెస్ట్‌హౌస్‌లో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ కల్గిన రిసెప్షనిస్ట్ & వంట మనిషి & రూమ్‌బాయ్ కావలెను. సంప్రదించండి : 94410 34153 [V-596947]

■ **Medical Transcription Medlines** provides Training cum Immediate Job Placement for a Reputed MTSO. Ph: 81062 24343, 0891-6646606. [V- 356]

■ **Immediate Placement candidates** are invited for walk-in-interview on 30-08-17 Between 11.00 a.m.-2.00 p.m 1) Accountant : min 3 yrs Exp 2) Front Office Assistant : Min 3 yrs Exp. Joshi Chambers, 3rd Floor G.K.Towers, Dwarakanagar 0891-2541137 email : info@bsnjoshi.com [V- 3892]

■ రిజిస్ట్రేషన్ గుర్తింపు పొందిన సంస్థ నందు రికార్డు వర్క్ చేయుటకు అభ్యర్థులు కావలెను. జీతం: 9000/- సంప్రదించండి: 78934 96089. [P- 856330]

■ **Gold Netic** నందు పనిచేయుటకు గోల్డ్ అప్రైజర్స్ మరియు బిజినెస్ మేనేజర్లు కావలెను. వివరాలకు సంప్ర ✆ 96427 96420, 96427 96421 [O-595310]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వదలని వాన


రామకృష్ణజంక్షన్‌లో పొంగిపొర్లుతున్న నీరు

- తడిసి ముద్దయిన నగరం
- 8 సెం.మీ. వర్షపాతం నమోదు
- నేడూ కొనసాగే సూచనలు

సాక్షి, విశాఖపట్నం:

వర్షం నగరాన్ని తడిసి ముద్ద చేసింది. వేకువజాము నుంచి రాత్రి వరకు వదలకుండా కుమ్మేసింది. మధ్యమధ్యలో కాస్త విరామం ఇస్తూనే భారీగా కురిసింది. తెరలు తెరలుగా వాన కురుస్తూ కుండపోత పోసింది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం బలహీన పడినా నైరుతి రుతుపవనాలు ఉత్తర కోస్తాపై బాగా ప్రభావం చూపడం విశాఖలో భారీ వర్షం కురవడానికి కారణమైంది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు తేలిక పాటి వర్షమే కురిసింది. మధ్యాహ్నం రెండు గంటల నుంచి మళ్లీ భారీ వర్షం మొదలైంది. అలా రాత్రి వరకు వాన పడుతూనే ఉంది. భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలుచోట్ల మురికి కాలువలు పొంగి పొర్లాయి. డ్రెయిన్లలో చెత్తాచెదారం కూరుకుపోవడంతో రోడ్లపై నుంచి వర్షపు నీరు ప్రవహించి రాకపోకలకు ఇబ్బంది కలిగింది. దీంతో జీవీఎంసీ అధికారులు జేసీబీల సాయంతో అడ్డంకులను తొలగించి నీరు పోయే ఏర్పాట్లు చేశారు. కంచరపాలెం బ్రిడ్జి సమీపంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్, రామకృష్ణా జంక్షన్, 75 అడుగుల రోడ్డు ప్రాంతాల్లో వర్షపు నీరు భారీగా చేరింది.

నేటి సాయంత్రం వరకు..

విశాఖలో బుధవారం కూడా వర్షాలు కురుస్తాయని, సాయంత్రం నుంచి తగ్గుముఖం పడతాయని విశాఖలోని తుపాను హెచ్చరికల కేంద్రం అధికారులు తెలిపారు. మంగళవారం ఉదయం వరకు విశాఖ నగరంలో 8 సెం.మీల భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి రాత్రి వరకు 5 సెం.మీల వర్షపాతం నమోదైంది.

రెండురోజులుగా జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు రిజర్వాయర్లు నిండు కుండల్లా కళకళలాడుతున్నాయి. చెరువులు, వాగులు పొంగిపొర్లుతున్నాయి. పంటపొలాలు నీట మునిగాయి. కొన్ని ప్రాంతాల్లో రహదారులు కొట్టుకుపోవడంతో జనజీవనం స్తంభించింది.


కంచరపాలెం సబ్‌స్టేషన్‌లో చేరిన వర్షపు నీరు

ముడసర్లోవకు జలకళ


ముడసర్లోవ రిజర్వాయర్‌లో చేరిన వర్షం నీరు..

ఆరిలోవ(విశాఖ తూర్పు): ముడసర్లోవ రిజర్వాయర్ నిండుగా నీటితో కళకళలాడుతోంది. రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు నీరు చేరడంతో జలకళ వచ్చింది. ఈ ఏడాది ఇంతవరకు సరైన వర్షాలు లేకపోవడంతో రిజర్వాయర్‌లో నీరు ఆవిరైపోయింది. దశాబ్దకాలంలో ఎన్నడూ లేనంతగా ఎండిపోయింది. పంప్‌హౌస్ చుట్టూ కొద్ది నీరు మాత్రమే మిగిలింది. ఏటా ఆగస్ట్ మొదటి వారంలోనే ఇందులో చేరిన వర్షపు నీటితో ఓవర్‌ఫ్లో అవుతుండేది. ఈ ఏడాది ఆగస్టు గడిచిపోతున్నా వర్షాలు సరిగ్గా లేక నీరు చేరలేదు. ఆరిలోవ ప్రాంతంలో బోర్ల నుంచి రావాల్సిన నీరు కూడా రాకపోవడంతో స్థానికులు ఆందోళన చెందారు. అయితే రెండురోజులుగా కురిసిన వర్షాలు అందరికీ ఊరటనిచ్చాయి. చుట్టూ కొండల నుంచి నీరు వచ్చి చేరడంతో రిజర్వాయర్‌కు మళ్లీ జీవం వచ్చినట్లయింది.

20 మీటర్ల మేర కూలిన గోడ

పెదగంట్యాడ(గాజువాక): 51వ వార్డు గొడ్డువానిపాలెం గ్రామంలోని కుంచుమాంబ రజక కాలనీలో ఎస్సీ హాస్టల్ ఎదురుగా ఉన్న రిటైనింగ్ వాల్ సుమారు 20 మీటర్ల మేర వర్షానికి కూలిపోయింది. గోడ నిర్మించి ఆరేళ్లు అయింది. కాంట్రాక్టర్ నాసిరకంగా కట్టడంతో ఇటీవల కురిసిన వర్షాలకు మంగళవారం ఉదయం పడిపోయింది. అదృష్టవశాత్తు ఎవరికీ ఏమీ కాలేదని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టి గెడ్డ నీరు ఊరిలోకి రాకుండా ఉండేందుకు వెంటనే గోడను పునర్నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు. బేస్‌మెంట్ గట్టిగా లేకుండా నిర్మించిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు.


గొడ్డువానిపాలెంలో కూలిన గోడ

కూలిన గోడ

ముగ్గురికి గాయాలు

సింహాచలం (పెందుర్తి): అడవివరంలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఒక పూరిల్లు గోడ కూలిపోయి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు గాయపడ్డారు. అడవివరం కూడలిలోని పూరింటిలో చెల్లుబోయిన అప్పారావు భార్య, ఇద్దరు కుమారులతో నివసిస్తున్నాడు. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత రెండు గంటల సమయంలో ఇంటి గోడ ఒక్కసారిగా కూలిపోవడంతో అప్పారావుకి కాలు విరిగిపోగా, కొడుకు కుమార్‌కు చెయ్యి విరిగిపోయింది. మరో కుమారుడికి గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108లో బాధితులను కేజీహెచ్‌కి తరలించారు. చినగదిలి వీఆర్వో సత్యందొర సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితులకు ప్రభుత్వం తరపున సహాయాన్ని అందిస్తామని తెలిపారు.


కంచరపాలెం వద్ద డ్రెయిన్‌లో పేరుకుపోయిన చెత్తను జేసీబీతో తొలగిస్తున్న దృశ్యం


త్వరగా అడుగులెయ్యి చిన్నా...


స్వాతి చినుకులు.. చిన్నారుల చిరునవ్వులు


చల్..చల్ చలో


వాన పడినా తడవనుగా..

జడివానలోనూ బడిబాట

వాన పడితే బడికి సెలవు ఇచ్చేసేవారు ఆ రోజుల్లో. కానీ ఇప్పుడో జడివానైనా స్కూలుకే మా పయనం అంటున్నారు మన బుజ్జాయిలు. గొడుగులు, రెయిన్‌కోట్లు వంటి అస్త్రాలుండగా స్కూలుకెందుకు సెలవు దండగ అనుకుంటూ నాన్నతో హుషారుగా కబుర్లు చెప్పకుంటూ సాగిపోయారిలా..

- విశాఖసిటీ

ఫొటోలు : సాక్షి ఫొటోగ్రాఫర్




కాస్త ఆగిందిగా వాన.. వెళ్దాం వడివడిగా..

ఆశల తీరంలో.. పర్యాటక విరాట్



ఐఎన్ఎస్ విరాట్ విమాన యుద్ధ నౌక

- ప్రపంచంలో సుదీర్ఘ సేవలందించిన యుద్ధ విమాన వాహన నౌక
- మ్యూజియం, స్టార్ హోటల్‌గా భీమిలిలో ఏర్పాటు చేసే యోచన
- త్వరలో టెక్నో ఫీజిబులిటీపై కసరత్తు

విమాన వాహక యుద్ధ నౌక ఐఎన్ఎస్ విరాట్ ప్రాజెక్టు మూడడుగులు ముందుకు.. రెండడుగులు వెనక్కు వెళ్తోంది. విరాట్ నౌకను ఆశల తీరంలోనే లంగరేసిన పర్యాటక శాఖ.. మళ్లీ దానిపై కసరత్తులు ప్రారంభించింది. ప్రాథమిక పరిశీలన నివేదికకు ఇటీవలే నిధులు కేటాయించగా.. మరోవైపు టెక్నో ఎకానమిక్ ఫీజిబులిటీ కోసం కన్సెల్టెన్సీని నియమించింది. విశాఖలో కన్వెన్షన్ సెంటర్‌తో పాటు స్టార్ హోటల్‌గా మార్చేందుకు జరుగుతున్న సన్నాహాలు మళ్లీ ఆశలు చిగురించేలా చేస్తున్నాయి.

-విశాఖసిటీ

ప్రపంచంలో అతి పెద్ద విమాన యుద్ధ నౌకగా గుర్తింపు పొందిన ఐఎన్ఎస్ విరాట్ నేవీ సేవల నుంచి 2016 అక్టోబర్‌లో నిష్క్రమించింది. అప్పటి నుంచి దీన్ని మ్యూజియం, స్టార్ హోటల్‌గా తీర్చిదిద్దాలని భావించారు. కేంద్ర ప్రభుత్వం విరాట్‌ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలంటూ ఏపీకి అందజేసేందుకు అంగీకరించింది. అప్పటి నుంచి ఈ ఏడాది ప్రథమార్థం వరకు దీనిపై ఎలాంటి చర్చలూ, కేంద్ర ప్రభుత్వం, నేవీ అధికారుల నుంచి ఎలాంటి సంకేతాలు రాకపోవడంతో.. ప్రాజెక్టు వెనక్కు మళ్లిందని అనుకున్నారు. ఈ నేపథ్యంలో విరాట్ నౌకను మ్యూజియం, స్టార్ హోటల్‌గా మార్చేందుకు అవసరమైన నివేదికను తయారు చెయ్యాలంటూ చెన్నైకు చెందిన నాటెక్స్ మారీటైమ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు రూ.1.50 లక్షలు కేటాయించింది. దీంతో పాటు టెక్నో ఎకనమిక్ ఫీజిబులిటీ రిపోర్టు తయారు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ టూరిజం అథారిటీ(ఏపీటీఏ) భావిస్తోంది. నాటెక్స్ మారీటైమ్ ఈ టెక్నో ఎకనమిక్ ఫీజిబులిటీ కోసం సిద్ధమవుతోంది. త్వరలోనే సంబంధిత కన్సెల్టెన్సీ బృందం దీనిపై నివేదిక తయారు చేసే పనిలో నిమగ్నం కానుంది. ప్రాథమిక నివేదిక అందిన తర్వాత ప్రస్తుతం కొచ్చిలో ఉన్న విరాట్‌ను కాకినాడకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

పర్యాటక మ్యూజియం విశేషాలివీ..

- ఐఎన్ఎస్ విరాట్‌ను మెరైన్ మ్యూజియంగా తీర్చిదిద్దనున్నారు.
- ప్రస్తుతం కోచీలో ఉన్న విరాట్‌ను టెక్నో ఎకనమిక్ ఫీజిబులిటీ రిపోర్టు వచ్చాక.. సాధ్యాసాధ్యాల్ని పరిశీలించి కాకినాడకు తీసుకొస్తారు.
- విశాఖలో భీమునిపట్నంలో మెరైన్ మ్యూజియం పనులు పూర్తయ్యాక ఇక్కడికి తీసుకొచ్చే ఏర్పాట్లు చేస్తారు.
- నౌకలో కొంత భాగాన్ని ఫైవ్ స్టార్ హంగులతో పర్యాటక హోటల్‌గా మార్చనున్నారు.
- ఇందులో ఉన్న 1500 గదుల్ని ఆకర్షణీయంగా ఆధునిక హంగులు సమకూర్చి హోటల్‌గా రూపుదిద్దుకోనుంది.
- 500 మందికిపైగా కూర్చునే సామర్థ్యంతో కూడిన కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చెయ్యనున్నారు.
- మిగిలిన భాగంలో మ్యూజియంగా తీర్చిదిద్దనున్నారు.
- వీటితో పాటు స్పోర్ట్స్, యాచింగ్, సెయిలింగ్, గ్లెడ్డింగ్, క్రూయిజింగ్ వంటి పర్యాటక సౌకర్యాల్ని కల్పించనున్నారు.

భీమునిపట్నంలోనే..

ఈప్రాజెక్టు వ్యయం తొలుత వెయ్యి కోట్ల రూపాయలు అనుకున్నారు. అయితే.. అంతటి భారాన్ని భరించలేమని సర్కారు చేతులెత్తేసింది. దీనికవసరమయ్యే నిధులను కేంద్రం భరించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినా ఎలాంటి స్పందన రాలేదు. దీంతో రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులు విరాట్ స్వరూపాన్ని పరిశీలించి వ్యయాన్ని 500 నుంచి 700 కోట్ల రూపాయలకు కుదించవచ్చనే అంచనాలకు వచ్చారు. ఇందులో కూడా సగం నిధులు భరించాలని కేంద్రాన్ని కోరినా స్పష్టమైన హామీ రాకపోయే సరికి రాష్ట్ర పట్టణాభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక శాఖల నుంచి కొంత నిధుల్ని సమీకరించేందుకు ప్రభుత్వం భావిస్తోంది. దీనిపై చెన్నై సంస్థ నుంచి ప్రాథమిక నివేదిక వచ్చాక డీపీఆర్ తయారు చేయాలని పర్యాటక శాఖకు ఆదేశాలు జారీ చేసింది. ఈ విరాట్ మ్యూజియం, స్టార్ హోటల్‌ను ఎక్కడ ఏర్పాటు చెయ్యాలనే అంశంపై మూడు స్థలాల్ని ఎంపిక చేసిన పర్యాటక శాఖ చివరకు భీమిలి మండలం మూలకుద్దులో ఏర్పాటు చెయ్యాలనే ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తమ్మీద దేశంలో తొలి సబ్‌మెరైన్ మ్యూజియం, ఆసియాలోనే తొలి యుద్ధ విమాన మ్యూజియం ప్రాజెక్టులతో పర్యాటక రంగంలో వన్నెలద్దుకున్న విశాఖ తాజాగా విరాట్‌తో ప్రపంచస్థాయి మ్యూజియంగా ఖ్యాతి గడించనుంది.



సేవల నుంచి నిష్క్రమించిన విరాట్‌కు వీడ్కోలు పలుకుతున్న ఇండియన్ నేవీ అధికారులు



కోచీలో విరాట్ డీకమిషన్ పనులు



విరాట్‌పై అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించిన భారత నౌకాదళం



యుద్ధ నౌకలో విశాలమైన సమావేశమందిరం



అలవాట్లు వేరు, వ్యసనాలు వేరు. వ్యసనం అనారోగ్యహేతువు. మనిషి శారీరక ఆరోగ్యానికి హానికరం వ్యసనం. జూదం, మద్యపానం, వేట, పరస్త్రీలాలిత్యం, దొంగతనం, అనవసర ఖర్చులు, దండించటం వంటి ఏడు వ్యసనాలే గాక ఈ మధ్యకాలంలో ప్రతి ఒక్కరినీ వేధిస్తున్న మరో వ్యసనం సెల్‌ఫోన్ వాడకం. ఈ వ్యసనం ఇప్పుడు చిన్నా, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ కుదిపేస్తుంది. దీనికి చికిత్స కూడా లేదంటే నమ్మండి.

గుడికెళ్లినా, బడికెళ్లినా మొబైల్ వెంటపెట్టుకుని పోతున్నారు. సెల్‌ఫోన్ చేతిలో ఉంటే పక్కన ఉన్న మనుషుల్ని మరిచిపోతుంటారు. ఈ మొబైల్ ఫోబియా ఎందరి ప్రాణాల్ని బలిగొందో చెప్పలేం. సెల్ మాట్లాడుతూ మేడ మీద నుండి పడిపోయినావాళ్లు, రోడ్డు ప్రమాదాలకు గురైన వాళ్లూ ఉన్నారు. కుటుంబంలో భార్య, భర్త, పిల్లలు, తల్లిదండ్రి ఇలా ఎవరినీ ఎవరు పట్టించుకోలేనంతగా ఈ సెల్‌ఫోన్ ప్రభావితం చేసింది. ఫేస్‌బుక్,

ట్విట్టర్, వాట
చాటింగ్‌ల
కొద్ది సెల్‌ఫో
గడుపుతున్నా
కుటుంబాల్లో
మావన సం
కనుమరుగ
సర్వత్రా ఆం
గతంలో ఎవ
గితే వెంటనే
కావాల్సిన
అంతా ఫోన్
గూగుల్‌లో
అంటూ జ్ఞా
కుంటున్నాం
లకు దారితీ
కలిగించే వి

ఒ

మానసిక ఒత్తిడికీ, వ్యసనానికీ దగ్గర సంబంధ
పొగ తాగడానికి, మద్యపానానికి అలవాటుపడే వా
తున్నారు. ఒత్తిడిని అధిగమించడానికి వాటిని మ
మరిచిపోడానికి తాగుతున్నట్లు కొందరు చెబుతారు.
ఒత్తిడికి లోనయ్యే పరిస్థితుల్ని తొలగించినపుడే వారిల
ముందని అధ్యయనాల్లో తేలింది. ఒత్తిడి నుంచి ఉపశ
తాగడం మంచిదని సలహా మెదడు నుంచి రావటం
తాగడానికి అలవాటయ్యే లక్షణం నెలకొంటుంది
మెదడు ఇచ్చే సలహాలకు మనుషులు లొంగిపోతార
నుండి మనుషలను దూరంగా ఉండేలా ప్రయ
వ్యసనాలకు దూరంగా ఉండేలా చూడొచ్చని
అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

మనుషుల మధ్య దూరం పెరిగిపోతుంది

సెల్‌ఫోన్లు వల్ల ఉపయోగం ఎంతుందో..అంతే నష్టం కూడా
సెల్‌ఫోన్ చేతిలో ఉంటే చాలు పక్కవారు ఏమైపోయినా పట్టించ
మానవ సంబంధాలు పూర్తిగా దెబ్బతింటున్నాయి. చివరికి ఎ
చనిపోతే పలకరించడానికి ఇంటికి వెళ్లేవారు. ఇప్పుడు వాట్సప్
అని ఒక పదంతో పరామర్శించేస్తున్నారు. – బొడ్డేటి సా



పిల్లలను కనిపెడుతూ ఉండా


నేటి యువత వ్యసనాలకు బానిసగా మార
ఇంజక్షన్లు, మాత్రలకు బాగా అలవాటు పడ
లిని ఒక కంట కనిపెడుతుండాలి. వారిపై
విధంగా సెల్‌ఫోన్ వాడకం కూడా ప్రమాదక
చితే శ్రేయస్కరం. –కోట సత్తిబ



ఒత్తిడి వ్యసనాలకు దగ్గర చేస్తోంది. సరదాగా మొదలైన అలవాటు మనకు తెలియకుండానే మనలో అంతర్భాగమైపోతోంది. విడిచిపెట్టలేనంతగా పెనవేసుకుపోతోంది. వయసుతో సంబంధం లేకుండా అందరూ వ్యసనాల బారిన పడుతున్నారు. ఇలా సిగరెట్టు, మందు, డ్రగ్స్, జూదం అన్నీ వ్యసనమైపోయాయి. వయసు ప్రభావం..తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకపోవడం కారణంగా యువతరం చెడు అలవాట్లకు దగ్గరవుతున్నారు. అది వ్యసనంగా మారి భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు. ఉరుకులపరుగుల నగరజీవనంలో ప్రేమగా మాట్లాడేవారు అరుదైపోయారు. ఈ నేపథ్యంలో ఎవరికి వారు ఏదో ఒక వ్యసనానికి చేరువవుతున్నారు. ఇప్పటికైనా మేల్కోపోతే జీవితం మసకబారిపోవడం ఖాయమని మానసిక విశ్లేషకులు చెబుతున్నారు.

- అల్లిపురం(విశాఖ దక్షిణ)

వ్యసనాల విషవృక్షం



...ప్, మెసేజింగ్, ...రిట గంటల ...ల్లతో కాలం ...రు. దీని వల్ల ... బంధుత్వాలు, ...బంధాలు పూర్తిగా ...తున్నాయని ...దోళన వ్యక్తమవుతుంది. ...రిదైనా ఫోన్ నంబరు అడి... చెప్పే వారు..ఇప్పుడు మనకు ...ంబర్‌కూడా గుర్తుంచుకోవడం లేదు. ... మెమోరీలో ఉంటుందని దీమా. ప్రతీది ...వెతికితే పరిష్కారం దొరుకుతుందిలే ...కశక్తిని, ఆలోచనా శక్తిని కూడా పోగొట్టు... ఇది ఇంకా ఎటువంటి పరిణామా...స్తుందో అని ఒకింత ఆందోళన ...షయమే.

...త్తిడి-వ్యసనం

...ం ఉంది. ఒత్తిడి కారణంగా ...రు క్రమంగా వ్యసనపరులవు...ర్గంగా తలపోస్తారు. బాధలు ...వారి మాటలను కొట్టేయలేం. ...ో మార్పు వచ్చే అవకాశ... మనం పొందేందుకే ...వల్ల మరల మరల ... ఒత్తిడిలో ఉండే ...ు. ఈ పరిస్థితుల ...త్నించడం ద్వారా ...పలువురు



... ఉంది. ...కోరు. ...వరైనా ...లో రిప్ ...త్రమ్మ, గృహిణి, అల్లిపురం

...లి

...తోంది. ఈ మధ్యకాలంలో గంజాయి, ...తున్నారు. తల్లిదండ్రులు పిల్లల వ్యవహారశై... ఎక్కువ ఒత్తిడిని తల్లిదండ్రులు పెట్టకూడదు. అదే ...రంగా మారింది. సెల్‌కూడా అవసరం మేరకే వినియోగిం... ...బాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు



దృఢమైన బాంధవ్యాలు ఉండాలి..

పూర్వం ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. అందులో పెద్దవారు ఉండేవారు. పిల్లల నడవడికను ఒక కంట కనిపెడుతుండేవారు. అవసరం మేరకు చొరవ తీసుకుని వారిని మందలించేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. భార్య, భర్త ఉద్యోగాల పేరిట బయటకు పోతున్నారు. పిల్లలపై శ్రద్ధ తగ్గిపోతోంది. హాస్టల్స్, ట్యూషన్లు పేరిట వారిని దూరంగా ఉంచుతున్నారు. ఏ అర్ధరాత్రి, అపరాత్రో వచ్చే సమయానికి పిల్లలు తిని పడుకుంటున్నారు. వారికి తల్లిదండ్రుల ప్రేమ, తాతయ్య, అమ్మమ్మల ఆప్యాయతలు దూరమవుతున్నాయి. దీంతో వారికి కుటుంబవ్యవస్థపై అవగాహన లేకుండా పోతోంది. కుటుంబం మొత్తం తీసుకునే నిర్ణయాలు కనిపించడం లేదు. పిల్లల్ని వ్యసనాలకు దూరంగా ఉంచాలంటే ప్రేమతో పెంచాలి. ప్రేమను అందిస్తూనే క్రమశిక్షణతో మెలిగేలా వ్యవహరించాలి. అమ్మనాన్నలకు చెప్పకూడదేమో అనే ఫీలింగ్ పిల్లలో ఏర్పడకుండా చూడాలి. ఏ విషయమైనా తల్లిదండ్రులతో చెప్పుకోవాలనే విధంగా పిల్లలను మార్చుకోవాలి. పిల్లలు కౌమార దశ వీడిన తరువాతనే వాహనాలు వంటివి కొనివ్వాలి. వేగంగా నడపొద్దని చెప్పాలి. ర్యాష్ డ్రైవింగ్ కూడా ఒక వ్యసనం. అది ప్రాణాల్నే హరిస్తుంది. ఎంజోయ్‌మెంట్ అంటే తాగడం, తినడం అనే ధృక్పథం పిల్లలకు కలగకుండా చూడాలి.

పిల్లల్ని గమనించాలి

టీనేజీ పిల్లలు, పాతికేళ్లు దాటని వారు ఏం చేస్తున్నారో, కంప్యూటర్, మొబైల్స్‌ను ఎలా వాడుతున్నారో ఒక కంటి కనిపెడుతుండాలి. ఫేస్‌బుక్‌లో గుర్తు తెలియని వారితో పరిచయాలు పెంచుకుని వారి మాయలో పడిపోతుంటారు. ఇటీవల కాలంలో వయస్సు చిన్నవాడైన ఒక విద్యార్థి, ఓ అమ్మాయితో పరిచయం పెంచుకుని, ప్రేమగా మారి తండ్రికి తెలియకుండా రూ.48లక్షలు ఆ అమ్మాయి అకౌంటుకు మళ్లించిన ఘటన ఓ ఉదాహరణ. అదే విధంగా ఆడపిల్లలు కూడా తమ ఫొటోలను పంపటంతో వాటిని మార్ఫింగ్ చేసి అల్లరి చేసిన ఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు పిల్లల కదలికలపై, వారు చేస్తున్న పనులను ఒక కంట కనిపెడుతుండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.



డ్రగ్ ఎడిక్షన్ మరింత ప్రమాదకరం..



ఏదైన పరిమితికి మించి అలవాటుగా మారితే దానిని వ్యసనం అంటారు. సిగరెట్, మందు, గంజాయి వంటివి ముందు సరదాగా మొదలు పెట్టి, క్రమంగా అలవాటై వదులుకోలేని విధంగా పరిణమించి వ్యసనపరులైన వారే మన సమాజంలో ఎక్కువగా ఉన్నారు. థ్రిల్ కోసం డ్రగ్స్ తీసుకునేవారు, క్రమంగా అవి వాడకుండా ఉండలేని స్థితికి వస్తారు. ఈ వ్యసనాల్లో కల్లా అతి ప్రమాదకరమైంది, మనుషుల జీవితాల్ని నాశనం చేసేది మాదక ద్రవ్యాల వాడకం. డ్రగ్స్ ఎడిక్షన్ వల్ల తమ వ్యక్తిత్వాన్ని, జీవితాన్ని, ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని కోల్పోయిన వారు ఎందరో ఉన్నారు. కానీ ఒకసారి అలవాటయ్యాక వాటి మత్తులోంచి బయటపడటం కష్టమని మానసిక వైద్య నిపుణులు చెబుతున్నారు. వ్యసనాలకు అలవాటుపడ్డవారు మామూలు మనుషులు కావటం అంత సులువుకాదు. వ్యసనాలకు దూరంగా ఉండే స్వీయ క్రమశిక్షణ ఉంటేనే అది సాధ్యం.

టెక్నాలజీ..వ్యసనం కాకూడదు



మారుతున్న కాలాన్ని బట్టి టెక్నాలజీ ఉపయోగించుకోవటంలో తప్పులేదు. కానీ దానిని వ్యసనంగా మారకుండా చూసుకోవటం మంచిది. వ్యసనంగా మారితే దానివల్ల ఆరోగ్య పరంగా చిక్కులే కాకుండా మానసికంగా కూడా అవస్థలు పడాల్సి వస్తుంది. ఎంత మేర ఉపయోగించుకోవాలో అంతమేరే టెక్నాలజీని ఉపయోగించుకోవాలి. పిల్లలు వాట్సప్, ఫేస్‌బుక్‌లు ద్వారా చేసే మెసేజింగ్‌లపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి. **–తేతల ధనరెడ్డి**, వ్యాపారి,

మానసిక రుగ్మతగా మారే ప్రమాదం

సెల్‌ఫోన్ వాడకం ఎక్కువగా ఉంటే అది ఒక మానసిక రుగ్మతగా మారే ప్రమాదం ఉంది. సెల్ ఫోన్ ఒక్క క్షణం లేకపోతే జీవితం పోగొట్టుకున్నంతలా ఫీలవుతున్నారు. పిల్లలు సెల్‌ఫోన్ వాడకంపై తల్లిదండ్రులు దృష్టిపెట్టాలి. సెల్‌ఫోన్ వల్ల భార్యాభర్తల మధ్య కూడా సత్సంబంధాలు దెబ్బతింటున్నాయి.

–టీ.వి.ఆనందరావు, సైకాలజీ ప్రొఫెసర్, ఆంధ్రయూనివర్శిటీ

కార్యాలయాల్లో తెలుగు అమలుకు కృషి

- జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్
- ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): తెలుగు భాషకు మరింత వైభవం తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ కోరారు. బీచ్ రోడ్డులోని తెలుగుతల్లి విగ్రహం వద్ద మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు భాషకు అత్యంత ప్రాముఖ్యత, విశిష్టత ఉందన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల కార్యాలయాల్లో తెలుగును పూర్తి స్థాయిలో అమలు చేసేలా కృషిచేస్తానని తెలిపారు. తెలుగులోనే పరీక్షలు రాసేందుకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ కూడా అవకాశం కల్పిస్తోందన్నారు. తెలుగు భాషా పండితులు మీగడ రామలింగస్వామి, వేదుల సుబ్రహ్మణ్యస్వామి మాట్లాడుతూ దేశంలో తెలుగు భాషకు మించింది లేదన్నారు. అందువల్లే దేశ భాషలందు తెలుగు లెస్స అని మన పెద్దలు చెప్పారని గుర్తుచేశారు. తమిళనాడు రాష్ట్రంలో కూడా మన తెలుగు పద్యాలనే వారి భాషలోకి అనువదించి పాడుకుంటున్నారన్నారు. ఒక పద్యంతో తెలుగు భాష గొప్పతనాన్ని యావత్తు ప్రపంచానికి తెలియజేయవచ్చని చెప్పారు. గిడుగు రామమూర్తి తెలుగు భాష ఔన్నత్యం కోసం చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమానికి వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆలపించిన గేయాలు అలరించాయి.



తెలుగుతల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, మీగడ రామలింగస్వామి తదితరులు

లక్ష కుటుంబాలకు పెద్ద బాలశిక్ష



ప్రచార యాత్రను ప్రారంభిస్తున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలకృష్ణ

డాబాగార్డెన్స్ (విశాఖ దక్షిణం): తెలుగు భాషకు తెలుగువాడే సారథి.. పెద్ద బాలశిక్షతో నిర్మిద్దాం తెలుగు వారధి.. అంటూ 500 రోజుల్లో లక్ష కుటుంబాలకు పెద్ద బాలశిక్ష అందివ్వాలన్న ఉద్దేశంతో ప్రచారాన్ని చేపట్టినట్టు భారతీయ తెలుగు సమితి వ్యవస్థాపకుడు మావూరి బాల సుబ్రహ్మణ్యం తెలిపారు. తెలుగుభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని 'తెలుగు పెద్ద బాలశిక్ష.. లక్ష ప్రతుల లక్ష్య దీక్ష' పేరిట చేపట్టిన ప్రచారాన్ని విశాఖపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పూసర్ల బాలకృష్ణ మంగళవారం జడ్జికోర్టు తెలుగుతల్లి విగ్రహం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా మావూరి మాట్లాడుతూ మాతృభూమి, మాతృభాష, మాతృమూర్తిని మరువొద్దన్నారు. లక్ష ప్రతుల లక్ష్య దీక్షకు ప్రతి ఒక్కరు సహకరించి తెలుగుజాతిని విజ్ఞానవంతం చేయాలని కోరారు. ప్రచార యాత్ర 2019 జనవరి 10వరకు సాగుతుందని తెలిపారు.

తెలుగు మాట్లాడడం అదృష్టం



గిడుగు రామ్మూర్తి చిత్రపటం వద్ద జ్యోతి వెలిగిస్తున్న శివశంకర్ తదితరులు

పాతపోస్టాఫీసు (విశాఖ దక్షిణం): సమైక్య భారతి ఆధ్వర్యంలో పాతనగరం హిందూ రీడింగ్ రూం సమావేశ మందిరంలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా వచ్చిన కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ టి.శివశంకర్ మాట్లాడుతూ తెలుగువాడిగా పుట్టి తెలుగు మాట్లాడటం మన అదృష్టం అన్నారు. తెలుగు రాయడం, చదవడం, తప్పులేకుండా రాయడం నేటి రోజుల్లో కష్టమైపోతోందని, మన భాషను రక్షించుకోలేకపోతే కాలగర్భంలో కలిసిపోతుందని ఆందోళన వ్యక్తంచేశారు. కిలారి దిలీప్, మోపిదేవి విజయగోపాల్, డాక్టర్ దుగ్గిరాల విశ్వేశ్వరరావు, డి.రాంబాబు, జవ్వాది లక్ష్మి తెలుగు భాష గొప్పతనాన్ని వివరించారు. లతా రాములు తెలుగు గీతాలు, జీవన కిర్మణ్మయి నృత్యం ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కొణతాల రాజు, నాంచారయ్య, కోరుకొండ రంగారావు పాల్గొన్నారు.

తెలుగులో తీర్పు

పద్మనాభం (భీమిలి): రోడ్డు ప్రమాదం కేసులో నేరం రుజువుకాకపోవడంతో లారీ డ్రైవర్ కంది సీతయ్యను నిర్దోషిగా ప్రకటిస్తూ భీమునిపట్నం నాలుగో మెట్రోపాలిటన్ కోర్టు మేజిస్ట్రేట్ కె.మురళీమోహన్ మంగళవారం తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా తెలుగులో తీర్పు చెప్పినట్టు పద్మనాభం ఎస్ఐ ఎస్.రామమూర్తి తెలిపారు. 2013 అక్టోబర్ 14న రెడ్డిపల్లి శాంతినికేతన్ వద్ద ఆటోను లారీ ఢీకొట్టింది. ఈ సంఘటనలో విజయనగరానికి చెందిన ఆటో డ్రైవర్ సంబంగి చంటి మృతి చెందాడు. దీనిపై ఆనందపురం మండలం గండిగుండానికి చెందిన లారీ డ్రైవర్ సీతయ్యపై కేసు నమోదు చేశారు. సాక్ష్యాలు లేకపోవడంతో అతనిపై కేసు కొట్టివేస్తూ మేజిస్ట్రేట్ తెలుగులో తీర్పు చెప్పినట్టు ఎస్ఐ తెలిపారు.

ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో..



మద్దిలపాలెం తెలుగుతల్లి విగ్రహం వద్ద గేయాలు ఆలపిస్తున్న ప్రజానాట్యమండలి సభ్యులు

పెదవాల్తేరు (విశాఖ తూర్పు): తెలుగు భాషా దినోత్సవం, గిడుగు రామ్మూర్తి పంతులు జయంత్యుత్సవాలను తూర్పు నియోజకవర్గంలో పలు ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు. ప్రజానాట్యమండలి సభ్యులు మద్దిలపాలెం కూడలిలోని తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేసి తెలుగు వెలుగు ఆలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగు అక్షరమాలలోని 56 అక్షరాలను ప్లకార్డుల రూపంలో ప్రదర్శించారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలుపుతూ నాట్యమండలి కళాకారులు గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో దండు నాగేశ్వరరావు, కె.సుభాషిణి, ఎం.చంటి, వై.అప్పారావు, కుమారి, లక్ష్మి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వి.ఎస్.కృష్ణా కాలేజీలో... : తెలుగుభాషా వేడుకలను మద్దిలపాలెంని డాక్టర్ వి.ఎస్.కృష్ణా కాలేజీలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, ఆచార్యులు సిమ్మన్న, విశ్రాంత తెలుగు అధ్యాపకులు మీగడ రామలింగస్వామి తదితరులు తెలుగు భాష గొప్పతనాన్ని వివరించారు.

ఏయూలో తెలుగు అధ్యయన కేంద్రం అవసరం

ఏయూక్యాంపస్ (విశాఖతూర్పు): ఆంధ్రవిశ్వవిద్యాలయంలో తెలుగు భాష అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు చెప్పారు. మంగళవారం ఉదయం ఏయూ తెలుగు విభాగంలో నిర్వహించిన గిడుగు రామ్మూర్తి జయంతి, తెలుగు భాషా దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా తెలుగుతల్లి, గిడుగు చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రాచీన హోదాను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని, అందరూ తెలుగు భాషను మాట్లాడితేనే భాష మనుగడ సాధ్యపడుతుందన్నారు. తెలుగు భాషను సుసంపన్నం చేస్తూ, పూర్వ వైభవం తీసుకురావాలని సూచించారు.

విభాగాధిపతి ఆచార్య ఎం.జయదేవ్ మాట్లాడుతూ తెలుగు భాష సజీవంగా నిలుస్తుందని, చిన్నారులకు దీనిని నేర్పించాలన్నారు. కవితలు, కథలు, విమర్శలు వంటి పుస్తకాలు తెలుగులో అనేకం వస్తున్నాయని, వీటిని కొని చదవాలని సూచించారు. ఆంగ్ల పదాలను పరిహరించి కేవలం తెలుగు పదాలను వినియోగిస్తూ మన సంభాషణ నిర్వహించాలన్నారు. వర్సిటీలో నామ ఫలకాలను తెలుగులో ఉంచాలన్నారు. గురజాడ పీఠం ఏయూలో ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఆచార్య జి.యోహాన్ బాబు, మద్దులపల్లి దత్తాత్రేయశాస్త్రి, జర్రా అప్పారావు తదితరులు ప్రసంగించారు. పెద్దసంఖ్యలో తెలుగు శాఖ పరిశోధకులు, విద్యార్థులు, తెలుగు భాషాభిమానులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న వీసీ నాగేశ్వరరావు

మధురమైనది తెలుగుభాష



స్టీల్‌క్లబ్‌లో వేడుకలు ప్రారంభిస్తున్న సహస్రావధాని వరప్రసాద్

ఉక్కునగరం (గాజువాక): అత్యంత మాధుర్యమైనది, ఏ ప్రక్రియలోనైనా ఒదిగిపోయేది తెలుగుభాషేనని మహా సహస్రావధాని డాక్టర్ కడిమెళ్ల వరప్రసాద్ అన్నారు. మాతృ భాషా దినోత్సవం సందర్భంగా విశాఖ స్టీల్ కల్చరల్ అసోసియేషన్ (విస్కా), స్టీల్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం స్టీల్‌క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య వక్తగా హాజరయ్యారు. పద్యం, గేయం, నాటకం, గజల్స్ ఇలా ఏ ప్రక్రియలోనైనా ఇమిడిపోయే లక్షణం తెలుగు భాష ప్రత్యేకత అన్నారు. ఈడీ (ఎంఎం) ఎస్.ఎన్.రావు, విస్కా ప్రతినిధులు జె.సత్యనారాయణ, ఎ.కేశవరావు, స్టీల్‌క్లబ్ కార్యదర్శి విద్యుత్‌కుమార్‌వర్మ పాల్గొన్నారు.

సంస్కృతి పురస్కారాల ప్రదానం



చిన్నారులతో సంస్కృతి సేవా సంస్థ ప్రతినిధులు

డాబాగార్డెన్స్ (విశాఖ దక్షిణం): వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి 154వ జయంతిని పురస్కరించుకొని సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ప్రేమసమాజం ఆడిటోరియంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 27వ వార్డు మాజీ కార్పొరేటర్, సాయిపూజా ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ వానపల్లి రవికుమార్, పరవస్తు పద్యపీఠం వ్యవస్థాపకుడు పరవస్తు ఫణిశయనసూరి, రంగస్థల నటుడు సంగమేశ్వరరావు, ఏయూ రంగస్థల విభాగం అధ్యాపకుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్, బాలబాట మాసపత్రిక సంపాదకులు కె.ఎస్.వి.రమణమ్మను సంస్కృతి పురస్కారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నటరాజ నృత్య కళానికేతన్ చిన్నారులు మాస్టర్ బాబూరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షుడు ఎస్.ఎస్.వి.ప్రసాదరావు, అధ్యక్షుడు ఎస్.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు డాక్టర్ వి.వరలక్ష్మి, కార్యదర్శి ఎస్.విజయ్‌కుమార్, కోశాధికారి డాక్టర్ ఎస్.ఎస్.ఆర్.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సేవలో రెవెన్యూ ఫెయిల్

- ఇవ్వాల్సిన ధ్రువీకరణ పత్రాలు 61,952
- ఇచ్చినవి 15,267
- పత్రాల జారీలో రాష్ట్రంలో అట్టడుగున విశాఖ జిల్లా



పదో తరగతి పూర్తయిన విద్యార్థులు ఆపై తరగతులు చదవాలంటే నివాస, ఆదాయ, కుల వంటి ధ్రువపత్రాలు తప్పనిసరి. వీటి కోసం చెప్పులరిగేలా కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేది. ఈ పరిస్థితిని అధిగమించేందుకు 'విద్యార్థుల సేవలో రెవెన్యూ' అంటూ గతేడాది కొత్తగా ఓ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అయితే జిల్లాలో మాత్రం శాఖల మధ్య సమన్వయ లోపంతో ఈ పథకం విఫలమైంది. కనీసం 25 శాతం మందికి కూడా సంబంధిత ధ్రువపత్రాలు జారీచేయకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.

సాక్షి, విశాఖపట్నం: 'విద్యార్థుల సేవలో రెవెన్యూ' పథకం కింద విద్యార్థులెవరూ ధ్రువపత్రాలకోసం దరఖాస్తు చేయనవసరం లేదు. ఆ బాధ్యతను పూర్తిగా మండల విద్యాశాఖాధికారులకే అప్పగించారు. ఆయా విద్యాసంస్థల్లో పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల్లో ఆయా ధ్రువీకరణ పత్రాలు అవసరమైన వారిని గుర్తించి వారికి సంబంధించిన వివరాలను అప్‌లోడ్ చేసేందుకు ప్రత్యేక లాగిన్ కూడా ఇచ్చారు. మీసేవ ద్వారా దరఖాస్తు చేయాలి. సంబంధిత తహసీల్దార్లు క్షేత్ర స్థాయిలో పరిశీలించి వారికి అవసరమైన సర్టిఫికెట్లను జారీ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ఎంఈవోలకు, తహసీల్దార్లకు లాగిన్ కూడా ఇచ్చారు. అయితే ఈ పథకం ఆచరణలో విఫలమైంది. మార్చి నుంచి ఎన్ని సమీక్షలు నిర్వహించినా అటు విద్యాశాఖలో కాని.. ఇటు రెవెన్యూలో కాని ఆశించిన స్పందన కానరాలేదు. శాఖల మధ్య సమన్వయ లోపంతో జిల్లాలో ఈ పథకం విఫలమైంది. రాష్ట్ర స్థాయి సమీక్షల్లో సైతం ఈ పథకం అమలులో జిల్లా బాగా వెనకబడి ఉందంటూ ఉన్నతాధికారులు పలుమార్లు అక్షింతలు వేసినా మార్పు కానరాలేదు. ఈ పథకం కింద రాష్ట్రం వ్యాప్తంగా 10,80,477 మంది విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేయగా, 10,33,387 మందికి జారీ చేశారు. 47,090 దరఖాస్తులు మాత్రమే పెండింగ్‌లో ఉండగా, వాటిలో అత్యధికంగా విశాఖ జిల్లాలోనే ఉన్నాయి. జిల్లాలో 952 విద్యాసంస్థల నుంచి 61,972 దరఖాస్తులు రాగా, కేవలం 15,267 సర్టిఫికెట్లు జారీ చేయగలిగారు. ఇంకా 46,705 జారీ చేయాల్సి ఉంది. ఈ పథకం కింద సర్టిఫికెట్ల జారీలో జిల్లా రాష్ట్రంలోని 13 జిల్లాల్లో అట్టడుగున నిలిచింది.

పొరుగు జిల్లాలు భేష్

ఉత్తరాంధ్రలో పొరుగు జిల్లాలు ఈ పథకం అమలులో భేషుగ్గా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాలో 2410 విద్యాసంస్థల నుంచి 72,462 దరఖాస్తులను అప్‌లోడ్ చేయగా, వారందరికి నూటికి నూరు శాతం సర్టిఫికెట్లు జారీ చేసి అగ్రస్థానంలో నిలిచింది. విజయనగరం జిల్లాలో 788 విద్యాసంస్థల నుంచి 87,595 దరఖాస్తులను అప్‌లోడ్ చేయగా, నూరు శాతం సర్టిఫికెట్ల జారీతో ద్వితీయ స్థానంలో నిలిచింది. గోదావరి జిల్లాలతో పాటు కడప, నెల్లూరు జిల్లాల్లో సైతం ఈ పథకం కింద లక్షకు పైగా సర్టిఫికెట్లు జారీ చేయగలిగారు. మిగిలిన జిల్లాల్లో అప్‌లోడ్ చేసిన ప్రతి దరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలించి సర్టిఫికెట్లు జారీ చేశారు. ఒక్క విశాఖపట్నం జిల్లాలోనే ఆ పరిస్థితి లేదు. రాష్ట్ర వ్యాప్తంగా కడపలో 12, నెల్లూరులో 147, గుంటూరులో 226 దరఖాస్తులు మాత్రమే వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభించి దాదాపు మూడునెలలు దాటుతున్నా విశాఖలో మాత్రం కనీసం 25 శాతం సర్టిఫికెట్లు కూడా జారీ చేయలేని పరిస్థితి. దీంతో రాష్ట్రంలోనే అట్టడుగున విశాఖపట్నం నిలిచింది. ఈ పరిస్థితిని అధిగమించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా రెవెన్యూ అధికారి 'సాక్షి'కి తెలిపారు. పెండింగ్ సర్టిఫికెట్లు సాధ్యమైంత త్వరగా జారీ చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. సకాలంలో సర్టిఫికెట్ అందకపోవడం వల్ల ఉపకార వేతనాలకు దరఖాస్తు చేయలేకపోయానని చినగంట్యాడకు చెందిన ఇంటర్ విద్యార్థి లావణ్యతో మరికొందరు సాక్షి వద్ద వాపోయారు.

కనకమహాలక్ష్మి అమ్మవారికి అష్టదళ పద్మారాధన పూజ



స్వర్ణ పుష్పాలతో అష్టదళ పద్మారాధన పూజ

డాబాగార్డెన్స్ (విశాఖ దక్షిణ): కనకమహాలక్ష్మి దేవస్థానంలో మంగళవారం 108 స్వర్ణ పుష్పాలతో అమ్మవారికి అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజ నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే ఈ పూజలో పాల్గొనదలచే భక్తులు రూ.1,116 చెల్లిస్తే వారి తరపున దంపతులను అనుమతించనున్నట్టు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్.జ్యోతిమాధవి తెలిపారు. మరిన్ని వివరాలకు 0891–2711725, 2566514 నంబర్లలో సంప్రదించవచ్చు.

31 నుంచి పవిత్రోత్సవాలు

ఈ నెల 31 నుంచి వచ్చే నెల 3 వరకు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్టు ఈవో పేర్కొన్నారు. ఈ నెల 31న సాయంత్రం 6 గంటలకు విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, పవిత్రోత్సవ సంకల్పం, మృత్ సంగ్రహణం, రక్షాబంధన, అంకురార్పణ నిర్వహించనున్నట్టు చెప్పారు. సెప్టెంబర్ ఒకటిన అగ్నిప్రతిష్టాపన, పవిత్ర హోమాలు, మండపారాధనలు, 2న మహాశాంతి ప్రారంభం, పవమాన, పంచసూక్త హోమాలు, 3న నవకలశస్నపన, అష్టలక్ష్మి ఆరాధన, ఆదివాసాలు, పవిత్రారోహణ, పవిత్ర విసర్జన, పూర్ణాహుతి సదస్యాశీర్వచనం నిర్వహించనున్నట్టు ఆమె వివరించారు.

శిష్ట కరణాల సమస్యలపై పోరు



ధ్రువీకరణ పత్రం అందిస్తున్న నేతలు

చోడవరం టౌన్ : శిష్టకరణాలను ఓబీసీ కేటగిరీలో చేర్చే వరకూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేలా ప్రతి ఒక్కరూ పోరాడాలని ఆంధ్రప్రదేశ్ శిష్టకరణం సంఘం అధ్యక్షుడు పోలుమంతి ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక ఆర్కె ప్రసాద్ కార్యాలయంలో జిల్లా శిష్టకరణ సంఘం ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు.

సమావేశానికి హాజరైన ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ శిష్టకరణాలను ఓబీసీ కేటగిరీలో చేర్చేవరకూ అందరం ఒకే తాటిపైన నడవాల్సి అవరసం ఉందన్నారు. వచ్చేనెల 15 న విశాఖపట్నంలో నిర్వహించే అఖిల భారత శిష్టకరణాల ఓబీసీ సాధన మహాగర్జన సభకు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా శిష్టకరణం సంఘం నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షునిగా డి.సత్యప్రసాద్(ఆర్కె ప్రసాద్)ని నియమించి,ధ్రువీకరణ పత్రాన్ని అం దించారు. శ్రీకాకుళం జిల్లా ఓబీసీ సాధన సంఘం జిల్లా కన్వీనర్ సదా శివుని కృష్ణ, విశాఖజిల్లా సంఘం కార్యదర్శి పి.వి.టి.రమణారావు, నాయకులు వెంకటరావు, పాత్రో, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కేజీహెచ్‌లో భవన నిర్మాణంపై కలెక్టర్ సమీక్ష



భవన నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, కేజీహెచ్ సూపరింటెండెంట్ అర్జున తదితరులు

పాతపోస్టాఫీసు (విశాఖ దక్షిణ): కేజీహెచ్‌లో రూ.80 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవన నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మంగళవారం సమీక్షించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.అర్జున, ఇంజినీరింగు అధికారులు, భవన నిర్మాణానికి సామాజిక బాధ్యత కింద నిధులు సమకూర్చుతున్న వివిధ ప్రభుత్వరంగ సంస్థల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిర్మాణంలో భాగంగా లక్ష్యాలను నిర్దేశించుకున్నామని, దీనికి అనుగుణంగా నిధులు విడుదల చేయాలని ప్రభుత్వరంగ ప్రతినిధులను కోరారు. నిర్మాణ పనులు చేపట్టకముందు నిధులు అందించేందుకు చేసుకున్న ఒప్పందానికి, ప్రస్తుతం జరుగుతున్న పనులకు వ్యత్యాసం ఉన్నందున తిరిగి నూతన ఒప్పందం చేసుకుంటే బాగుంటుందన్న అభిప్రాయాన్ని ప్రభుత్వరంగ సంస్థల ప్రతినిధులు వ్యక్తం చేశారు. నెలవారీ సమీక్షలు నిర్వహించడం వల్ల పనుల పురోగతి ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చన్నారు. ముందు జరిగిన ఒప్పందంలో చేయాల్సిన మార్పులను ప్రభుత్వానికి నివేదించి నూతన ఒప్పందం తయారుచేసి తెలియజేస్తామని కలెక్టర్ వారికి వివరించారు. అనంతరం ప్రవీణ్‌కుమార్, ప్రభుత్వరంగ ప్రతినిధులు, అసుపత్రి సూపరింటెండెంట్ తదితరులతో కలిసి నిర్మాణం జరుగుతున్న భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులు జాన్‌వెస్లీ, ఎస్.రాజారావు, యు.ఎస్.శర్మ, బి.రవికుమార్, వరదారెడ్డి, ఎల్.రాంబాబు, ఎ.శ్యామలమూర్తి, అరుణ్‌పాల్, జి.శ్రీముఖ, ఆసుపత్రి సీఎస్ఆర్ఎంవో డాక్టర్ శాస్త్రి, ఆర్ఎంవోలు డాక్టర్ బంగారయ్య, డాక్టర్ సాధన పాల్గొన్నారు.

కనుల పండువగా గోవింద కల్యాణం



గోవిందునికి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

అక్కయ్యపాలెం (విశాఖ దక్షిణం): వినాయక నవరాత్రి మహోత్సవాలలో భాగంగా నరసింహనగర్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం కలియుగదైవం వెంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని కన్నులపండువగా జరిపించారు. పండితుల వేదమంత్రాలతో, భక్త బృందాల గీతాలాపనతో అధ్యాత్మికత పరిమళించింది. నరసింహనగర్‌యూత్ రైతుబజార్ వద్ద ఏర్పాటుచేసిన వినాయక మండపంలో తిరుమల తిరుపతి దేవస్థానం అన్నమయ్య వాగ్గేయ వరదాయని బృందం ఆధ్వర్యంలో శ్రీదేవీ, భూదేవీ సమేత శ్రీనివాసుని కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. కంకణ ధారణ, సుమూహూర్తం, మాంగల్య ధారణ, తలంబ్రాల ఘట్టాలు చూడముచ్చటగా జరిపించారు. నరసింహనగర్‌లోని కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో సతీసమేతంగా పాల్గొని కల్యాణం వీక్షించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు, తలంబ్రాలు పంచారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, ఆడ్వకేట్ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ హిందూ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికత, వివాహం, పండుగల విశిష్టత భావితరాలకు అందజేసేలా ఏటా కాలనీవాసులంతా కలసి ఒకే చోట ఎనిమిదేళ్లుగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈసారి ఉత్సవాలలో గోవింద కల్యాణ మహోత్సవం జరిపించడం ఆనందంగా ఉందన్నారు.

చెరువులు, పశువుల శాలలు కబ్జా



సిట్‌కు ఇచ్చిన ఫిర్యాదును చూపుతున్న జెడ్పీటీసీ సభ్యుడు దాడి లక్ష్మీ నారాయణ

సాక్షి, విశాఖపట్నం: మునగపాక మండలం నాగవరం పంచాయతీ పరిధిలో కోట్లాది రూపాయల విలువైన భూములను కొంతమంది కబ్జా చేశారని.. వారికి స్థానిక తహసీల్దార్‌తోపాటు మరికొంతమంది అధికారులు సహకరించారని మునగపాక జెడ్పీటీసీ సభ్యుడు దాడి లక్ష్మీనారాయణ ఆరోపించారు. తగిన ఆధారాలతో మంగళవారం విశాఖపట్నంలోని సిట్ కార్యాలయంలో సిట్ చీఫ్ వినీత్ బ్రిజ్‌లాల్‌కు ఆయన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ నాగవరం పంచాయతీ పరిధిలో ఐదు చెరువులతో పెద్ద సంఖ్యలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయన్నారు. రెవెన్యూ అధికారులే కబ్జాదారులతో కుమ్మక్కై ధారాదత్తం చేశారన్నారు. మడకపాలెంలో సర్వే నెం.6–11లో 80.41 ఎకరాల విస్తీర్ణంలో రాజుచెరువు, సర్వే నెం.30లో 13 సెంట్లలో ఉన్న గెడ్డ, సర్వే నెం.79–2లో ఉన్న 3.10 ఎకరాల పోరంబోకు భూములు, అలాగే నాగవరం పంచాయతీ పరిధిలో సర్వే నెం.151లో 7.45 ఎకరాల పశువుల శాల, సర్వే నెం. 290 లో 2.40 ఎకరాల్లో ఉన్న కాలువ, సర్వే నెం.302లో 16.30ఎకరాల్లో ఉన్న చెరువు, సర్వే నెం.318 లో 5.72 ఎకరాల్లో ఉన్న చెరువు, సర్వే నెం.333–12లో 1.30 ఎకరాల్లో ఉన్న చెరువు, సర్వే నెం. 370లో 2.50 ఎకరాల్లో ఉన్న ప్రభుత్వ భూములను కబ్జా చేశారని, వీటిలో చాలావరకు అధికారులు ఇటీవలే పట్టాలు కూడా జారీ చేశారని ఆరోపించారు.

రాజుపేట పంచాయతీకి చెందిన సర్వే నెం.310లో ఉన్న చెరువు గర్భానికి ఆ గ్రామానికి సంబంధం లేని వ్యక్తుల పేరిట స్థానిక తహశీల్దార్ పట్టాలు జారీ చేశారని సిట్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారంపై ఫిర్యాదు చేస్తే ఆ గ్రామానికి సంబంధం లేని ఓ వీఆర్ఏపై కేసు పెట్టి చేతులు దులుపుకున్నారని చెప్పారు. వీటన్నింటికీ తహశీల్దార్ రాంబాబుతోపాటు వీఆర్వోలు, సర్వేయర్లే కారణమన్నారు. మండలంలో జరిగిన భూ కుంభకోణంపై మండ లానికి సంబంధం లేని అధికారులతో విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిట్‌కు విజ్ఞప్తి చేశారు.



చినుకు పడితే చెరువే


చెరువులా తయారైన క్రికెట్ స్టేడియం సమీపంలోని రోడ్డు

తగరపువలస:

కుండపోత వర్షానికి భీమిలి మండలంలోని మహరాజుపేట నుంచి పద్మనాభం వెళ్లే రహదారి పలుచోట్ల చెరువులా మారిపోయింది. దీంతో ఈ గుంతలలో పడి వాహనాలు మొరాయించాయి. ఇటీవల రహదారి ఆధునికీకరణకు యంత్రాలతో పని చేయించడంతో తాటితూరు పంచాయతీకి చెందిన పలు కుళాయిలు రహదారి మధ్యలో విరిగిపోవడంతో తాగునీటి కోసం స్థానికులు కష్టాలు పడ్డారు. రహదారిపై బురదలో వాహనాల రాకపోకల మధ్యే తాగునీటిని పట్టుకున్నారు.

పెద్దబజారులో అడుగు పెట్టలేం

భీమునిపట్నం:వర్షం వస్తే చాలు పెద్దబజారులోని ప్రధాన మార్కెట్‌లో అడుగు పెట్టలేం. ఇక్కడి గంటస్తంభం పక్క నుంచి మార్కెట్‌కు వెళ్లడానికి ప్రధాన మార్గం ఉంది.. ఇటునుంచే ప్రతిరోజు అందరు మార్కెట్ లోపలకు వెళ్లి వస్తుంటారు. అయితే ఈ ప్రాంతమంతా మట్టితో ఉంటుంది. దీంతో వర్షం పడే సమయాల్లో బురదతో నిండిపోవడంతో లోపలికి వెళ్లడం కష్టమవుతోంది. కొద్ది రోజులక్రితం అధికారులు ఈ సమస్యను పరిష్కరించడానికి ఎర్రమట్టితో ఈ ప్రాంతాన్ని కప్పినా సమస్య తీరకపోగా మరింత ఎక్కువైంది. ఇటీవల కురిసిన వర్షాలతో పాటు రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ ప్రాంతమంతా ఎర్రమట్టి బురదతో నిండిపోయింది. గతేడాది ఈ ప్రాంతంలో కొత్తగా షెడ్డులను నిర్మించారు అప్పుడే ఈ ప్రాంతం బురదగా మారకుండా చర్యలు తీసుకోవలసి ఉండగా తీసుకోలేదు. ఇప్పుడు కూడా సరైన చర్యలు తీసుకోకుండా కేవలం మట్టితో మా త్రం కప్పడంతో సమస్య మరింత ఎక్కువ కావ డం తప్ప పరిష్కారం లభించలేదు. ఇప్పటికై నా అధికారులు సమస్యను శాశ్వతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వ్యాపారులు, వినియోగదారులు కోరుతున్నారు.


హెచ్‌బీ కాలనీలో రోడ్డుపై నిలిచిన నీరు

హెచ్‌బీ కాలనీలో..

పీఎంపాలెం: ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి రోడ్లన్నీ చిత్తడిగా మారాయి. పీఎంపాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమీపంలోని హెచ్ బీ కాలనీలో రోడ్లపై నిలిచిపోయిన వాననీరు బయటకు పోయే మార్గమే లేకపోయింది. డ్రైనేజీ సదుపాయం లేకపోవడంతో వాననీరు నిలిచిపోయింది. దీంతో పరిసరప్రాంత వాసులు అవస్థలు పడుతున్నారు. గాయత్రీనగర్, ఆర్‌హెచ్‌కాలనీ , ఎస్సీ కాలనీ, బాబానగర్, లక్ష్మీవానిపాలెం తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉందని, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రహదారులు జలమయం

వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో రోడ్లు జలమయ్యాయి. పాకల కాలనీ బురదమయమైంది. కళాశాలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న హౌసింగ్ బోర్డు కాలనీలో రోడ్లు జలమయమయ్యాయి. ఆ రోడ్లలో రాకపోకలు సాగించే స్థానికులు అసౌకర్యానికి గురయ్యారు.


బురదమయంగా మారిన మార్కెట్ ప్రాంతం


గతుకులమయమైన మహరాజుపేట-పద్మనాభం రహదారిలో నిలిచిన నీరు


రహదారిపై పగిలిన కుళాయిల నుంచి నీరు పట్టుకుంటున్న దృశ్యం

తెలుగు ఖ్యాతి అజరామరం

- వక్తల ఆకాంక్ష
- ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

తగరపువలస: తెలుగు భాష ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాల్సిన బాధ్యత విద్యార్థులపైనే ఉందని జీవీఎంసీ భీమిలి జోన్ ఒకటోవార్డు బంగ్లామెట్ట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు కోరారు. ఎప్పటికీ మన భాష నిలిచిఉండేలా కాపాడుకోవాలన్నారు. పరాయిభాషల మోజులో పడి తెలుగును మరిచిపోవద్దని సూచించారు. పాఠశాలలో మంగళవారం మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు గురించి వివరించారు. అనంతరం ధ్యాన్ చంద్ గురించి తెలియజేశారు.


ర్యాలీ నిర్వహించిన బంగ్లామెట్ట విద్యార్థులు

ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో..

భీమిలి మండలం శింగనబంద ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగిన మాతృభాషా దినోత్సవం సం దర్భంగా ప్రధానోపాధ్యాయురా లు లిడియా క్రిస్టినా తెలుగుభాష ఔన్నత్యం గురించి వివరించారు. తెలుగు భాషా సౌందర్యం, తెలుగు భాష వైభవానికి శ్రీకృష్ణదేవరాయులు చేసిన కృషిని వివరించారు.


ఆచార్యుని సత్కరిస్తున్న ప్రిన్సిపాల్

గురుకుల కళాశాలలో..

మధురవాడ: గిడుగు రామ్మూర్తి పంతులు 154వ జయింతిని పురస్కరించుకుని జీవీఎంసీ 4,5 వార్డుల్లోని పాఠశాలల్లో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. మారికవలసలో ఏపీ గిరిజన గురుకుల ప్రతిభా కళాశాలలో బీవీకే కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్, తెలుగు బాషా పండితులు జేవీ సత్యనారాయణమూర్తిని కళాశాల ప్రిన్సిపాల్ విశ్వనాథం తదితరులు దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. మాతృభాషా అభివృద్ధికి రామ్మూర్తి పంతులు చేసిన సేవలు కొనియాడారు.

తెన్నేటి విశ్వనాధం స్మారక సమితి ఆధ్వర్యంలో..

మధురవాడలోని అయ్యప్పకాలనీలో డాక్టర్ తెన్నేటి విశ్వనాధం స్మారక సమితి ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. మధురవాడ కమిటీ అధ్యక్షుడు మల్లువలస జగదీశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గిడుగు వారి సేవలను కొనియాడారు. సమితి నగర కన్వీనర్ భాస్కరమూర్తి, వీహెచ్‌పీ కన్వీనర్ ఉదయ్‌భాస్కర్, తమ్మినేని జగన్నాధం, ప్రజాగాయకుడు పందిరి రాము, అరుణ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో క్రీడా దినోత్సవం


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రూపావతి

మధురవాడ: స్థానిక రిక్షా కాలనీలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల ప్రతిభా పాఠశాలలో క్రీడా దినోత్సవాన్ని, మాతృ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ రూపావతి హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్, గిడుగు రామ్మూర్తి పంతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనిట్స్‌లో..



విజయనగరం జిల్లా స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ అధికారి సూర్యారావును సన్మానిస్తున్న ప్రిన్సిపాల్

తగరపువలస: హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఏటా నిర్వహించే జాతీయ స్పోర్ట్స్‌డే వేడుకలు మంగళవారం సంగివలస అనిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయనగరం జిల్లా స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ అధికారి ఎన్.సూర్యారావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హనుమంతరావు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి



హాజరైన బూత్ స్థాయి కమిటీ సభ్యులు, కార్యకర్తలు



మాట్లాడుతున్న అమరనాథ్

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు అమర్‌నాథ్

తగరపువలస: నవ్యాంధ్ర నిర్మాణం కోసం వైఎస్సార్ సీపీ ప్లీనరీలో ప్రకటించిన నవరత్న పథకాలను బూత్ స్థాయి కమిటీలు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలని.. విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమరనాథ్ సూచించారు. మంగళవారం సాయంత్రం చిట్టివలస శ్రీలక్ష్మీ శ్రీనివాస కల్యాణ మండపంలో భీమిలి సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల ఆధ్వర్యంలో జరిగిన నవరత్నాలపై అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. 130 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్‌ను ఢీకొట్టిన జగనన్నకు టీడీపీని మట్టి కరిపించడం పెద్ద విషయం కాదన్నారు. నంద్యాల గెలుపు కోసం చంద్రబాబుతో పాటు 15 మంది మంత్రులు, 50 మంది ఎమ్మెల్యేలు రెండు నెలలుగా అక్కడి ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి, భయపెట్టి, దౌర్జన్యం చేసి పోలీసులు సాయంతో గట్టెక్కారన్నారు. అక్టోబర్‌లో జగనన్న ప్రారంభించే మూడువేల కిలోమీటర్ల పాదయాత్రలో భాగంగా ఆయన ప్రజలతో మమేకం అవుతారన్నారు. పార్టీ అధికార ప్రతినిధి కొయ్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ అడ్డదారిలో గెలిచిన నంద్యాల ఎన్నికతో మంత్రులు జగనన్నపై అవాకులు చెవాకులు పేలతున్నారన్నారు. సీఈసీ సభ్యుడు కాకర్లపూడి శ్రీకాంత్‌రాజు మాట్లాడుతూ నవరత్నాలాంటి పథకాల అమలుతోనే రాష్ట్రం నవ్యాంధ్రగా మారుతుందన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి దాట్ల వెంకట అప్పల ప్రసాదరాజు, గాజువాక సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి, భీమిలి అర్బన్, రూరల్, పద్మనాభం, ఆనందపురం మండలాల అధ్యక్షులు అక్కరమాని వెంకటరావు, వెంపాడ శ్రీనివాసరెడ్డి, కంటుబోతు రాంబాబు, బంక సత్యం, జీవీఎంసీ 4,5,6,72 వార్డుల అధ్యక్షుడు గాదె రోసిరెడ్డి, పోతిన శ్రీనివాసరావు, లొడగల రామమోహనరావు, కొలుసు ఈశ్వరరావు, డీసీసీబీ ఉపాధ్యక్షుడు సుంకర గిరిబాబు, మాజీ ఎంపీపీ కోరాడ వెంకటరావు, జిల్లా కార్యదర్శులు మజ్జి వెంకటరావు, ఎస్.కరుణాకరరెడ్డి, చిల్ల భాస్కరరెడ్డి, కుంచా శివరామకృష్ణ, ఉప్పాడ నాగేశ్వరరావు, భీమిలి పట్టణ ప్రధానకార్యదర్శులు జీరు వెంకటరెడ్డి, అల్లిపల్లి నరసింగరావు, యువజన విభాగం అధ్యక్షులు జగుపల్లి ప్రసాద్, కోరాడ లక్ష్మణ, మహిళ, ఎస్సీ,బీసీ, సేవాదల్ అధ్యక్షుడు జీరు సుజాత, గుడివాడ అప్పలరాజు, వాసుపల్లి కొండబాబు, మారుపల్లి రాము, సర్పంచులు కాద సూర్యనారాయణ, లెంక రాంబాబు, శిరుగుడి ఆదిబాబు, బోని బంగారు నాయుడు, గుమ్మడి మధు, జేఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షిప్‌యార్డ్‌కు వర్కు ఆర్డర్లు ఇవ్వాలి



మాట్లాడుతున్న నర్సింగరావు

మల్కాపురం: స్వాతంత్ర్యానికి పూర్వం నెలకొల్పిన షిప్‌యార్డు నేడు సరైన ఆర్డర్లు లేక ఆందోళన పరిస్థితిలో ఉందని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ నర్సింగరావు అన్నారు. షిప్‌యార్డ్ సీఐటీయూ యూనియన్ ఆధ్వర్యంలో మహాసభ నిర్వహించారు. 48వ వార్డు వెంకన్నపాలెం వద్ద గల సీఐటీయూ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. షిప్‌యార్డ్‌కు వర్కు ఆర్డర్లు ఇవ్వకుండా ఎల్అండ్‌టీ, అధానీ వంటి సంస్థలకు వర్కు ఆర్డర్‌లు ఇస్తు షిప్‌యార్డ్ కార్మికుల కడుపు కొడుతున్నారని విమర్శించారు. కేంద్ర మంత్రుల ఆలోచనల వల్ల కార్మికులు ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. షిప్‌యార్డ్‌ను పూర్తిస్థాయిలో డిఫెన్స్ రంగంలోకి విలీనం చేస్తే భారీ ఆర్డర్లు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరణ చేయాలనేది బీజేపీ ప్రభుత్వ ఆలోచన అని విమర్శించారు. సీఐటీయూ నాయకులు వర్మ, ఎం.జగ్గునాయుడు, ఎంవీ రమణమూర్తి, పి.ప్రసాద్‌రాజు, జి.సత్యనారాయణ పాల్గొన్నారు.

5ఎస్‌లు పాటిద్దాం



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న రావు తదితరులు

మర్రిపాలెం (విశాఖ ఉత్తర): శిక్షణ, వృత్తి పరంగా పనిచేసే ప్రదేశంలో నిర్వాహణకు ప్రాధాన్యతనిచ్చే విధంగా '5ఎస్' ప్రక్రియ ఎంతో ఉపయోగపడుతుందని.. వాటి పాటిద్దాం అని స్టీల్‌ప్లాంట్ బ్లాస్ట్ ఫర్నేస్ విభాగ జనరల్ మేనేజర్ కె.ఎస్.రావు అన్నారు. మంగళవారం ప్రభుత్వ పాత ఐటీఐలో క్వాలిటీ సర్కిల్ ఆఫ్ ఇండియా, స్టీల్‌ప్లాంట్ ఆధ్వర్యంలో 5ఎస్ మీద అవగాహన సదస్సు నిర్వహించారు. నైపుణ్యత (స్కిల్), రక్షణ (సేఫ్టీ), భద్రత (సెక్యూరిటీ), పరిశుభ్రత (శానిటేషన్), క్రమశిక్షణ (సిస్టమేటిక్) కలబోతగా 5ఎస్‌ను రూపొందించినట్టు రావు చెప్పారు. దేశాభివృద్ధి, వ్యక్తిగత జీవితంలో 5ఎస్‌తో కలిగే ప్రయోజనాలు వివరించారు. శిక్షణ పొందే ప్రతి విద్యార్థి వీటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం 5ఎస్ బ్రోచర్ విడుదల చేశారు. ఐటీఐ ప్రిన్సిపాల్ ఆర్‌వీ రమణ, స్టీల్ ప్లాంట్ డీజీఎం ఎస్.భాను, క్వాలిటీ సర్కిల్ ప్రతినిధులు శ్రీనివాస్, జగన్నాథరావు, ఐటీఐ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్యాల సాధనకు చొరవ చూపండి

అధికారులతో కలెక్టర్

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): శాఖల వారీగా నిర్ణయించిన లక్ష్యాలను సకాలంలో సాధించేందుకు అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం అధికారులతో సమీక్షించారు. రాష్ట్రంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందు కు ప్రతి ఇండికేటర్‌పై ప్రత్యేక దృష్టిని సారించాలన్నారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో అమలు పర్చే విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దన్నారు. శాఖల వారీ లక్ష్యాలు, సాధించిన ప్రగతిపై ముఖ్య కార్యదర్శి త్వరలో సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. నెలవారీగా లక్ష్యాలు, సాధించిన ప్రగతిని పొందుపరుస్తూ అన్ని శాఖల అధికారులు సమగ్ర నివేదికలు రూపొందించాలని ఆదేశించారు. డీఆర్వో సి.చంద్రశేఖర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ జేడీ సాహు, డీఆర్‌డీఏ పీడీ సత్యసాయి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నావికాదళానికి తూర్పుతీరం కీలకం

మారిటైం వార్‌ఫేర్ సెంటర్ సంచాలకులు శ్రీకాంత్ బి.కేసనూర్

ఏయూక్యాంపస్ (విశాఖతూర్పు): నావికాదళానికి తూర్పుతీర ప్రాంతం కీలమైందని మారిటైం వార్‌ఫేర్ సెంటర్ సంచాలకులు కమోడోర్ శ్రీకాంత్ బి.కేసనూర్ అన్నారు. రక్షణ రంగాలకు అవసరమైన మేధో సహకారాన్ని విశ్వవిద్యాలయాలు అందించాలి.. తద్వారా దేశ రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి అని కోరారు. మంగళవారం సార్క్ అధ్యయన కేంద్రం ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన 'ఇండియన్ నేవీ అండ్ ద బే ఆఫ్ బెంగాల్' అంశంపై ఆయన ప్రసంగించారు. దేశ రక్షణతో పాటు సేవా కార్యక్రమాలు, విపత్తు నిర్వహణలో నేవీ పాల్గొంటున్నట్టు వెల్లడించారు. తుపాన్లు, సునామీలు సంభవించినపుడు విపత్తు నిర్వహణలో భారత నావికాదళం విలువైన సేవలు అందిస్తోందన్నారు. ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయానికి త్రివిధ దళాధిపతులను తీసుకురావడానికి కృషిచేస్తున్నామన్నారు. వచ్చే నెలలో వాయుసేన ఎయిర్‌చీఫ్ మార్షల్ వర్సిటీని సందర్శిస్తున్నారని.. వర్సిటీలో వివిధ రక్షణ శాఖలకు చెందిన 400 మందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ వస్తున్నట్టు వెల్లడించారు. చరిత్ర విభాగాధిపతి జాన్ బాబు, సోషియాలజీ విభాగాధిపతి డి.రామారావు, పొలిటికల్ సైన్స్ బీవోఎస్ చైర్మన్ పి.అరుణ్‌కుమార్, దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య వై.సత్యనారాయణ, నేషనల్ మారిటైం వర్సిటీ ప్రతినిధి పద్మజ, సార్క్ అధ్యయన కేంద్రం ఆచార్యులు వి.శ్రీమన్నారాయణ పాల్గొన్నారు. అనంతరం కేసనూర్‌ను వర్సిటీ తరపున వీసీ సత్కరించారు.



శ్రీకాంత్‌ను సత్కరిస్తున్న వీసీ నాగేశ్వరరావు తదితరులు

ఫైన్ ఆర్ట్స్ విద్యార్థుల నిరసన

విశాఖపట్నం: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఫైన్‌ఆర్ట్స్ విభాగం విద్యార్థులు నిరసన వ్యక్తంచేశారు. మంగళవారం ఉదయం విభాగంలో సామూహికంగా నిరసన తెలిపారు. గతంలో ఈ విభాగానికి చెందిన సీనియర్ విద్యార్థి అనుచిత ప్రవర్తనపై ఫిర్యాదు చేసిన జూనియర్ విద్యార్థికి న్యాయం జరగలేదని వీరు ఆరోపించారు. దీనికి తోడు బాధితుని వివరణ కోరడంపై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్సిటీ అధికారులు నియమించిన త్రిసభ్య కమిటీ సీనియర్ విద్యార్థిపై ఎటువంటి క్రమశిక్షణ చర్యలకు సూచించకపోవడం, జూనియర్ విద్యార్థులను తప్పుడు ఫిర్యాదు చేశారంటూ వివరణ కోరడంతో వీరు ఆగ్రహం వ్యక్తం చేశారు.

పరిశుభ్ర స్టేషన్



వెయిటింగ్ హాల్‌లో.. వాష్‌బేసిన్ తళతళలాడేలా..

తాటిచెట్లపాలెం (విశాఖ ఉత్తర): స్వచ్ఛత పక్వాడాలో భాగంగా మంగళవారం రైల్వే స్టేషన్‌లో మరుగుదొడ్లతో పాటు పరిసరాలను సిబ్బంది శుభ్రం చేశారు. కోచింగ్ డిపోలు.. విశ్రాంతి గదులు.. వెయిటింగ్ హాళ్లు... రైళ్లలో పరిశుభ్రత చర్యలు చేపట్టారు. అంతేకాదు పాడైన నీటి పైపులను బాగుచేశారు. స్టేషన్లో డ్రైనేజీలను శుభ్రపరిచారు. ఈ పనులను డివిజనల్ కోఆర్డినేటర్ జి.సునీల్ కుమార్ దగ్గర ఉండి పరిశీలించారు. రైల్వే స్టేషన్లలో మరుగుదొడ్లను ఉపయోగించరాదని.. రైళ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రయాణికులను ఆయన కోరారు.



మరుగుదొడ్డి శుభ్రత



బండిలో.. అద్దం మెరిసేలా..

ఈస్ట్‌కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ జోనల్ అధ్యక్షుడిగా దామోదరరావు



దామోదరరావు

తాటిచెట్లపాలెం (విశాఖ ఉత్తర): ఈస్ట్‌కోస్ట్ రైల్వే శ్రామిక్‌యూనియన్ వాల్తేర్ డివిజన్‌కు జోనల్ ప్రెసిడెంట్‌గా బి.దామోదరరావు ఎన్నిక అయ్యారు. ఈ ఎన్నిక ఇటీవల జరిగింది. అలాగే యూనియన్ భువనేశ్వర్ ప్రధాన కార్యాలయం ఈయనను వాల్తేర్ డివిజన్‌కు కోఆర్డినేటర్‌గా కూడా నామినేట్ చేసింది. 2008 నుంచి 2013 వరకు కూడా ఈయన ఈ పదవిలో కొనసాగారు. 2003 నుంచి కేంద్ర కార్యవర్గ సభ్యునిగా ఉన్నారు. వాల్తేర్ డివిజన్ పరిధిలో ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు డివిజనల్ కోఆర్డినేటర్‌గా సేవలందించనున్నారు.

విశాఖ సిటీ | బుధవారం | ఆగస్టు | 30 | 2017
సాక్షి

ఎండీ ఇష్టారాజ్యం

- సూపర్ బజార్‌లో ఇదో ప్రహసనం
- టెండర్లు లేకుండానే కాంట్రాక్టర్ల నుంచి సరకులు
- ఒకే ఉద్యోగికి నాలుగు కౌంటర్ల బాధ్యతలు
- రిటైర్డ్ ఉద్యోగికి మళ్లీ కొలువు
- పూర్ణా మార్కెట్‌కు మించిన ధరలు

ప్రజలకు చౌకగా సరకులు అందించడానికి ఏర్పాటైన సూపర్ బజారు గాడి తప్పి చాలాకాలమైంది. దానిని మళ్లీ పట్టాలెక్కించడానికి చేసిన ఏ ప్రయత్నమైనా బెడిసికొడుతోంది. ఏడాది క్రితం సరిగ్గా ఇదే సమయంలో పాలకవర్గంలో లుకలుకలతో రోడ్డున పడ్డ సూపర్‌బజారును ఉద్ధరించడానికి ఎండీని రంగంలోకి తెస్తే, ఆయన వ్యవహార సరళి మరింత విస్తుగొలుపుతోంది.



సూపర్ బజార్

జగదాంబ: పదవుల పేర్లు మారినా.. అవినీతి మాత్రం చెక్కు చెదరలేదు. సరకుల కొనుగోలు దగ్గర నుంచి.. ఉద్యోగుల నియామకం వరకూ వ్యవహార సరళి తీరు మారలేదు. ఇక్కడి కంటే పూర్ణామార్కెట్‌లోనే తక్కువ ధరకు సరకులు లభిస్తుండటంతో ఆదాయం అంతంత మాత్రంగానే ఉంది. ఫలితంగా సూపర్ బజార్ లక్ష్యం నీరుగారిపోతోంది. పాలక వర్గాలను పక్కన పెట్టినా, చైర్మన్లు మారినా ఎండీ తీరు మారడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గతేడాది ఇదే రోజుల్లో బజారున పడిన సూపర్ బజార్ మళ్లీ ఈ ఏడాది మరోసారి వివాదంలో చిక్కేట్టు కనిపిస్తోంది.

లక్ష్యానికి దూరంగా..

నగర ప్రజలకు బహిరంగ మార్కెట్‌లో కంటే తక్కువ ధరలకు సరకులు అమ్మాలనే ఉద్దేశంతో 1962లో ఏర్పాటు చేసిన సూపర్ బజార్ 55 బ్రాంచ్‌లతో 1995 వరకూ నగరవాసులకు అందుబాటులో ఉండేది. అప్పట్లో మార్కెట్ ధరలకంటే తక్కువకే సరకులు విక్రయిస్తుండటంతో దినదినాభివృద్ధి చెందింది. ఆ తరువాత రాజకీయ నేతల రంగప్రవేశంతో బజారు పరిస్థితి పూర్తిగా మారిపోయింది.

ఏకపక్ష నిర్ణయాలు..

సూపర్ బజార్‌లో గత ఏడాది జరిగిన బోర్డు తగాదాలతో ప్రభుత్వం బోర్డు చైర్మన్‌ను తప్పించి మేనేజింగ్ డైరెక్టర్‌ను నియమించింది. జాయింట్ కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరిస్తూ బజార్‌ను పర్యవేక్షించాలి. మేనేజింగ్ డైరెక్టర్ వ్యాపార వ్యవహారాలు, పనిచేస్తున్న ఉద్యోగుల జీతభత్యాలు, సూపర్ బజార్ పర్యవేక్షణ తదితర విధుల్ని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఎండీ తీరే వివాదాస్పదంగా ఉందన్న విమర్శలు వినవస్తున్నాయి. సూపర్ బజార్‌లో 250 రకాల వరకూ సరుకుల అమ్మకాలు జరుగుతుంటాయి. ఇందుకు కావల్సిన సరకుల విషయంలో ఎండీ ముందుగా సొంత నిర్ణయాలు తీసుకుంటున్నార్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బజార్‌కు కావల్సిన సరుకులను టెండర్లు పిలవకుండా ముందుగా కాంట్రాక్టర్‌లతో మంతనాలు జరిగిన తరువాతే చైర్మన్‌గా ఉన్న జేసీ వద్దకు ఫైల్ తీసుకువెళ్తున్నట్లు తెలిసింది. ఈఏడాది అచ్చు పుస్తకాలు విషయానికి వస్తే రూ. 25 లక్షల మేర కొనాల్సిన పుస్తకాలను విద్యార్థులు కేవలం రూ.8 లక్షలు విలువైన పుస్తకాలను మాత్రమే కొనుగోలు చేశారు. వాటిని కూడా సకాలంలో విడిపించలేదన్న విమర్శలున్నాయి.

బహిరంగ మార్కెట్ మెరుగు

ప్రజలకు తక్కువ ధరల సరుకులు అందించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన సూపర్‌బజార్ నేడు బహిరంగ మార్కెట్‌లో కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు చేస్తున్నారు. పప్పులు, జీలకర్ర, ఆవాలు, స్పైసీ సామగ్రి వంటివి కిలో దగ్గర రూ. 3 నుంచి రూ. 5 వరకూ ఎక్కువగా అమ్మకాలు చేస్తున్నారు. ఎండీ పర్యవేక్షణ లేకపోవడంతో వ్యాపారులు అధిక ధరలకు అమ్మకాలు చేస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఎండీ స్థాయిలో కేవలం రూ. 5వేలు వరకూ మాత్రమే చెక్ పవర్ ఉంటుంది. కానీ ప్రస్తుతం ఉన్న ఎండీ రూ. 1 లక్ష వరకూ ఇస్తున్నారు. పరిస్థితులను బట్టి చెక్‌లు ఇవ్వవచ్చునని చైర్మన్ ఆదేశాలు జారీ చేశారని ఎండీ గోవిందరావు తెలిపారు.

రిటైర్డ్ ఉద్యోగికి అందలం


క్యాష్ కౌంటర్‌లో రిటైర్డ్ ఉద్యోగి ఆనందరావు

నిబంధనల ప్రకారం రిటైర్డ్ ఉద్యోగిని మళ్లీ ఉద్యోగంలోకి తీసుకోకూడదు. కానీ ఒక రిటైర్డ్ ఉద్యోగికి మళ్లీ ఉద్యోగం ఇచ్చి రూ. 5 వేల నుంచి రూ. 8వేలు జీతం చెల్లించడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా సూపర్ బజార్ సెల్ఫ్ సర్వీసు క్యాష్ కౌంటర్‌ను అప్పగించారు. దీని వెనుక చాలా తతంగమే నడిచిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక్కొక్క కౌంటర్‌కు ఒక్క ఉద్యోగి మాత్రమే విధులు నిర్వహించాలి. కానీ పప్పులు, సబ్బులు, సెల్ఫ్ సర్వీసు, కొనుగోలు వంటి నాలుగు కౌంటర్లకు ఒక్క ఉద్యోగిని మాత్రమే నియమించారు. అయితే మళ్లీ ఉద్యోగంలోకి తీసుకున్న ఆనందరావును ఎందుకు తెచ్చి పెట్టారో సందేహమే. సూపర్ బజార్ మేనేజింగ్ డైరక్టర్ హోదాలో నెలకు రూ. 25 వేలతో ప్రభుత్వం వాహనం (కారు) సమకూర్చింది. ఇందుకు డ్రైవర్ జీతంగా మరో రూ.8 వేలు జీతం, 700 బస్‌పాస్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేసింది. అయితే ఎండీ సూపర్‌బజార్‌లో పనిచేస్తున్న ఓ ఉద్యోగిని డ్రైవర్‌గా ఏర్పాటు చేసుకుని ఉపయోగించుకుంటున్నారు.

అరువుతోనే వ్యాపారం



డబ్బులు పెట్టుబడి పెట్టి వ్యాపారం చేయడం లేదు. అరువుతో సూపర్ బజార్ సాగుతోంది. కొన్ని సరకులను మాత్రమే ఆ డీలర్లు వచ్చి ఇచ్చేస్తున్నారు. కారు ఏర్పాటు, డ్రైవర్ జీతం వంటివి అంతర్గత విషయాలు. చైర్మన్‌గా వ్యవహరిస్తున్న జేసీ ఆదేశాల మేరకే రూ. 5 వేలు నుంచి రూ. లక్ష వరకూ చెక్ ఇస్తున్నాం. మార్కెట్‌లో దుకాణాలు ఎక్కువగా ఉన్నాయి. అందుకే తమకు సామర్థ్యాన్ని బట్టి కొనుగోలు చేశాం. గత ఏడాది కొన్ని పుస్తకాలు రూ. 3 లక్షల వరకూ ఉండిపోయాయి. ఈఏడాది పుస్తకాలు ప్రింటింగ్‌లో జాప్యం జరిగింది. అందుకే తక్కువ తెచ్చాం.

–గోవిందరావు, సూపర్ బజార్ మేనేజింగ్ డైరెక్టర్

తూర్పుకాపు ధ్రువీకరణ పత్రాల మంజూరుకు వినతి


మంత్రి గంటాకు వినతిపత్రం ఇస్తున్న తూర్పుకాపు ప్రతినిధులు

పెదవాల్తేరు: తూర్పుకాపులకు బీసీ డీ కుల ధ్రువీకరణ పత్రాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర మానవ వనరుల శాఖమంత్రి గంటా శ్రీనివాసరావుకు ఉత్తరాంధ్ర తూర్పు కాపుల సంఘం అధ్యక్షుడు గొర్లె శ్రీనివాసరావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గొర్లె శ్రీనివాసరావు మాట్లాడుతూ కుల ధ్రువీకరణ పత్రాలను జారీ చేయడంలో తహశీల్దార్లు జాప్యం చేయడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీన్నిపై జిల్లా కలెక్టర్‌తో చర్చించి తూర్పుకాపులకు న్యాయం చేయాలని మంత్రి కోరామన్నారు. ఈ మేరకు మంత్రి స్పందిస్తూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు పి.శ్రీనివాసరావు, కోరాడ రాజుబాబు, బొండా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కశ్యప పథకానికి దరఖాస్తు గడువు పెంపు

సబ్బవరం: కశ్యప పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే నెల 15 వరకు గడువు పొడిగించినట్టు ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనందసూర్య తెలియజేసినట్లు కార్పొరేషన్ పెందుర్తి సమన్వయకర్త ఆరాద్యులు సీతారామాంజినేయశాస్త్రి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బ్రాహ్మణ కుటుంబాల అభ్యర్థన మేరకు గడువు పొడిగించారని ఆయన వివరించారు. వివిధ కారణాల వల్ల భర్తకు దూరంగా ఉంటున్న ఒంటరి మహిళలకు నెలకు రూ. వెయ్యి ఇవ్వనున్నట్లు ఆయన తెలియజేశారు. వృద్ధాశ్రమాల్లో ఉంటున్న వారికి నెలకు ఎన్టీఆర్ భరోసా పథకంలో రూ. వెయ్యి పొందుతున్న వారికి నెలకు మరో రూ.2 వేలు కశ్యప పథకంలో ఇవ్వనున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఇందుకు అర్హత ఉన్న వారు ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ వెబ్‌సైట్లో దరఖాస్తు చేసుకోవాలని చైర్మన్ కోరారని ఆయన తెలిపారు.

సీలేరులో విద్యుదుత్పత్తి నిలిపివేత

విశాఖ జిల్లా సీలేరు జలవిద్యుత్కేంద్రంలో ప్రస్తుతం జెన్‌కో అధికారులు విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఈ జలవిద్యుత్కేంద్రం దిగువన ఉన్న డొంకరాయి జలాశయంలో వరదనీరు ప్రవహించడంతో రిజర్వాయర్ ప్రమాదస్థాయికి చేరుకుంది. దీంతో సీలేరులో విద్యుత్ ఉత్పత్తి చేస్తే అనంతరం విడుదలైన ఆ నీరు డొంకరాయిలోకి చేరుతుంది. హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారుల ఆదేశంతో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేశారు. దీంతో డొంకరాయి జలవిద్యుత్కేం ద్రంలో అక్కడ రిజర్వాయర్ నీటి మట్టాన్ని తగ్గించేందుకు గత 48 గంటల నుంచి 18 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కొనసాగిస్తున్నారు. దాని దిగువనున్న పొల్లూరు జలవిద్యుత్కేంద్రంలో 110 మెగావాట్ల చొప్పున 4 యూనిట్లలో 100 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తూ శబరి నది నుంచి గోదావరి నదిలోకి నీరు విడుదల చేస్తూ వృథాగా నీరు వదిలేయకుండా అధికారులు అప్రమత్తంగా ఉన్నారు.

నీటమునిగిన ఉప్పగల్లీలు



అచ్యుతాపురం (యలమంచిలి): మండలంలో సోమ, మంగళవారాల్లో కురిసిన వర్షాలకు ఉప్పుగల్లీలు నీటమునిగాయి. గ ట్లు ఏకమై గల్లీలు పాడైపోయాయి. దీంతో ఈ ఏడాది ఉప్పుసాగు ముగిసింది. పల్లం ప్రాంతంలో వరినాట్లు వేయడానికి పుష్కలంగా నీరందింది. మెట్టు ప్రాంతంలో కూరగాయ పంటలకు వర్షం అనుకూలించింది. చెరువుల్లో నీరుచేరింది. తుఫాను కారణంగా మరిన్ని వర్షాలు పడితే కొండకర్ల ఆవలో పూర్తి స్థాయిలో నీరు చేరుతుందని రైతులు అంటున్నారు.

క్రీడల్లోనూ రాణింపు అవసరం


జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైన సాయి


విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేస్తున్న ప్రిన్సిపాల్ భీమారావు

సబ్బవరం: విద్యతోపాటు క్రీడల్లోనూ తప్పనిసరిగా రాణించాల్సిన అవసరం ఉందని ఏపీ సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వి.భీమారావు అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం ఆయన కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళాశాలకు చెందిన ఇంటర్ సెకండియర్ విద్యార్థి ఎం సాయి రాష్ట్రస్థాయి టెన్నికాయిట్‌లో నాల్గో స్థానంలో నిలిచి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికవడం గర్వంగా ఉందన్నారు. అక్టోబర్‌లో ఒడిశాలో జరిగే జాతీయస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో పాల్గొంటాడని చెప్పారు. కళాశాలకు చెందిన మరో నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ గ్రూప్‌లెవెల్ పోటీల్లో నాల్గో స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు. గురుకుల పాఠశాలకు నేస్తమ్ ఫౌండేషన్ జిమ్ పరికరాలు, గ్రంథాలయం ఏర్పాటుకు అవసరమైన పుస్తకాలు సమకూర్చిందన్నారు. కళాశాల ఆవరణలో బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుచేశామని చెప్పారు. ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్న పీడీ వి. ఉమామహేశ్వరరావు, పీఈటీ తరుణేశ్వరరావును అభినందించారు. అధ్యాపకులు ఎంవీ సురేష్ పాల్గొన్నారు.

సాక్షి
విశాఖ సిటీ | బుధవారం |
ఆగస్టు | 30 | 2017

Portal Updates:
www.sakshieducation.com
➔ Pilot/ Observer/ ATC Notification Details at Indian Navy
➔ Post Basic B SC. (Nursing) 2YD Course at Dr. NTR UHS
➔ Download HAL Technician Trainee Written Test Admit Card

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాలు చేసిన కేసు?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్ ఇండియన్ పాలిటీ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. స్వాతంత్ర్యానంతరం తొలి భాషాప్రయుక్త రాష్ట్రం ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1948 2) 1953
3) 1955 4) 1956

2. భారత్, బ్రిటిష్ రాజ్యాంగాల్లో ఉండే సాధారణ అంశాలు ఏవి?
ఎ) సమన్యాయ పాలన
బి) ఏక పౌరసత్వం
సి) డాక్ట్రిన్ ఆఫ్ ప్లెజర్
డి) తాత్కాలిక సభాధ్యక్షుడు
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

3. జమ్ము-కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) అసెంబ్లీ పదవీ కాలం ఆరేళ్లు
2) గవర్నర్ కనీస వయసు 30 ఏళ్లు
3) విధాన పరిషత్ సభ్యుల సంఖ్య - 36
4) తొలిసారి రాష్ట్రపతి పాలన - 1984

4. భారతదేశంలో ప్రధానమంత్రి అధికారం కింద పేర్కొన్న ఏ సందర్భంలో బలహీనమవుతుంది?
1) సంకీర్ణ ప్రభుత్వం వల్ల
2) పార్లమెంటరీ ప్రభుత్వం వల్ల
3) ఏక పార్టీ ఆధిపత్యం వల్ల
4) అత్యవసర అధికారాల వల్ల

5. భారత రాజ్యాంగం ప్రకారం, బలహీన వర్గాలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అనేవి..?
1) ఆదేశిక సూత్రాలు
2) సంక్షేమ సూత్రాలు
3) ప్రాథమిక హక్కులు
4) పౌరహక్కులు

6. భారతదేశంలో 'నిర్ణయీకరణ'కు అత్యున్నత వేదిక ఏది?
1) సుప్రీంకోర్టు
2) పార్లమెంట్ 3) రాజకీయ పార్టీలు
4) గ్రామసభ

7. భారత పార్లమెంట్‌ను రాష్ట్రపతి 'ప్రోరోగ్' చేస్తారు. దీని అర్థం?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్‌ను సమావేశ పరచడం
3) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించడం

8. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం, రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది?
1) 142 2) 144
3) 146 4) 147

9. భారత రాజ్యాంగంలో 'పీఠిక' అనేది?
1) షెడ్యూళ్లలో అంతర్భాగం
2) భాగాల్లో అంతర్భాగం
3) ఆర్టికళ్లలో అంతర్భాగం
4) రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఉండే అంతర్భాగం

10. దేశంలో అతిపెద్ద హైకోర్టు 'అలహాబాద్ హైకోర్టు' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1866 2) 1871
3) 1884 4) 1862

11. రాష్ట్ర స్థాయిలో విధాన సభ ఆమోదించిన సాధారణ బిల్లును విధాన పరిషత్ గరిష్టంగా ఎంతకాలం జాప్యం చేయగలుగుతుంది?
1) ఒక నెల 2) మూడు నెలలు
3) నాలుగు నెలలు 4) ఆరు నెలలు

12. మండల సంఘాలు (జోనల్ కౌన్సిల్స్) అనేవి?
1) రాజ్యాంగబద్ధమైనవి
2) సలహా సంఘాలు
3) కార్య నిర్వాహక సంస్థలు
4) శాసనపర సంస్థలు

13. రాజ్యాంగ సవరణ మొదటగా ఎక్కడ నుంచి ప్రారంభమవుతుంది?
1) రాజ్యసభలో 2) లోక్‌సభలో
3) రాజ్యసభలో లేదా లోక్‌సభలో
4) రాజ్యసభలో, లోక్‌సభలో లేదా రాష్ట్ర శాసనసభలో

14. జాతీయ వేతన సవరణ కమిషన్ మొదటి చైర్మన్ ఎవరు?
1) రవీంద్ర వర్మ
2) వి.టి. కృష్ణమాచారి
3) ఎస్.ఎన్. ముఖర్జీ
4) వరదాచారి అయ్యర్

15. కింది వాటిలో నిర్ణీత కాల పరిమితి లేని పదవి ఏది?
1) అటార్నీ జనరల్
2) యూపీఎస్సీ చైర్మన్
3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
4) ప్రధాన ఎన్నికల కమిషనర్

16. జిల్లా కలెక్టర్ ఏ శాఖ పరిధిలోకి వస్తాడు?
1) రెవెన్యూ 2) ఫైనాన్స్
3) ప్రణాళిక శాఖ
4) సాధారణ పరిపాలన శాఖ

17. కింది వాటిలో ప్రాథమిక హక్కు ఏది?
1) ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు
2) ఎస్సీ, ఎస్టీలకు లోక్‌సభ, అసెంబ్లీల్లో రిజర్వేషన్లు
3) ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు
4) పైవన్నీ

18. కేంద్ర, రాష్ట్రాల సంబంధాల పునఃపరిశీలనకు ఎం.ఎం. పూంఛీ కమిషన్‌ను వేసిన ప్రధాని ఎవరు?
1) అటల్ బిహారీ వాజ్‌పేయి
2) మన్మోహన్ సింగ్
3) వి.పి. సింగ్ 4) దేవెగౌడ

19. కింది వారిలో 1966లో తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేసిందెవరు?
1) ఎల్.బి. శాస్త్రి, జుల్ఫికర్ అలీభుట్టో
2) ఎల్.బి. శాస్త్రి, ఆయూబ్ ఖాన్
3) ఇందిరాగాంధీ, జుల్ఫికర్ అలీ భుట్టో
4) ఇందిరాగాంధీ, ఆయూబ్ ఖాన్

20. లోక్‌సభకు తొలిసారి 'హంగ్' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1977 2) 1971
3) 1989 4) 1991

21. కింది వాటిలో హైకోర్టు లేని నగరం ఏది?
1) రాంచీ 2) బిలాస్‌పూర్
3) డెహ్రాడూన్ 4) అహ్మదాబాద్

22. 'ఆపరేషన్ విజయ్' ద్వారా భారత్‌లో విలీనమైన రాష్ట్రం?
1) పుదుచ్చేరి 2) సిక్కిం
3) గోవా 4) జమ్ము-కశ్మీర్

23. కింది వారిలో భారత్‌లో వైస్రాయ్, గవర్నర్ జనరల్‌గా పనిచేసిన వారెవరు?
1) లార్డ్ కానింగ్, లార్డ్ రీడింగ్
2) లార్డ్ కానింగ్, మౌంట్ బాటెన్
3) మౌంట్ బాటెన్, లార్డ్ రీడింగ్
4) లార్డ్ వెల్లింగ్టన్, లార్డ్ మెకాలే

24. కొంతమంది విధాన పరిషత్ సభ్యులను విధాన సభ సభ్యులు ఎన్నుకునే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) జర్మనీ 2) దక్షిణాఫ్రికా
3) నార్వే 4) ఫ్రాన్స్

25. రాజ్యాంగాన్ని అధికారికంగా హిందీ, అరబిక్ భాషల్లోకి తర్జుమా చేసిన సంవత్సరాలు వరుసగా?
1) 1987, 2007 2) 1987, 2014
3) 1997, 2014 4) 1997, 2007

26. 1946లో భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం దేని ప్రకారం ఏర్పడింది?
1) రాజాజీ ఫార్ములా
2) వేవెల్ ప్లాన్
3) కేబినెట్ మిషన్ ప్లాన్
4) మౌంట్ బాటెన్ ప్లాన్

27. "Constitution Government in India" గ్రంథ రచయిత ఎవరు?
1) బార్కర్ 2) గ్రాన్‌విల్ ఆస్టిన్
3) జె.ఆర్. శివాక్ 4) ఎం.వి. పైలీ

28. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నిబంధనలను తెలిపే ఆర్టికల్ ఏది?
1) 307 2) 309
3) 314 4) 317

29. కొత్తగా ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే సవరించాల్సిన షెడ్యూళ్లు ఏవి?
1) 1, 2 2) 1, 3
3) 1, 4 4) 1

30. భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో ఉన్న 22 భాషల్లో కింది వాటిలో లేని భాషలు?
1) ఇంగ్లిష్, రాజస్థానీ
2) కశ్మీరీ, ఉర్దూ
3) సంస్కృతం, కొంకణి
4) డోగ్రి, సంతాలీ

31. భారత రాజ్యాంగంలో అంతర్రాష్ట్ర వ్యాపారం గురించి ఏ భాగంలో పేర్కొన్నారు?
1) 12 2) 13
3) 14 4) 15

32. రాజకీయ పార్టీలు, అవి ఏర్పడిన సంవత్సరాల సరైన వరస క్రమం ఏది?
ఎ) డి.ఎం.కె బి) అకాలీదళ్
సి) శివసేన డి) నేషనల్ కాన్ఫరెన్స్
1) బి, సి, ఎ, డి 2) ఎ, బి, డి, సి
3) బి, డి, ఎ, సి 4) బి, ఎ, సి

33. కింద పేర్కొన్న ఏయే సంవత్సరాల్లో మనదేశం అణు ప్రయోగం నిర్వహించింది?
1) 1974, 1996 2) 1976, 1996
3) 1974, 1998 4) 1976, 1998

34. ఆర్టికళ్లకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) బిరుదుల నిషేధం – ఆర్టికల్ 18
2) బాల కార్మిక వ్యవస్థ నిషేధం – ఆర్టికల్ 23
3) మద్యపాన నిషేధం – ఆర్టికల్ 47
4) వివక్షత నిషేధం – ఆర్టికల్ 15

35. భారత రాష్ట్రపతికి ఏ బిల్లుల విషయంలో నిరపేక్ష వీటో అధికారం ఉంటుంది?
1) పబ్లిక్ బిల్లులు
2) ప్రైవేట్ బిల్లులు 3) సాధారణ బిల్లులు
4) పైవన్నీ

36. 'పోటా' బిల్లు విషయంలో పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించిన వారెవరు?
1) జి.ఎం.సి. బాలయోగి
2) పి.ఎ. సంగ్మా 3) పి.ఎం. సయీద్
4) మనోహర్ జోషీ

37. ఆర్టికల్ 360 ప్రకారం, రాష్ట్రపతి విధించే ఆర్థిక అత్యవసర పరిస్థితి గరిష్ట కాల పరిమితి?
1) ఏడాది 2) రెండేళ్లు
3) మూడేళ్లు 4) అనిశ్చితం

38. అతి ఎక్కువ వయసులో భారత ప్రధాని అయిన వ్యక్తి?
1) చరణ్‌సింగ్ 2) మొరార్జీ దేశాయ్
3) అటల్ బిహారీ వాజ్‌పేయి
4) చంద్రశేఖర్

39. "A Foreign Policy of India" పుస్తక రచయిత ఎవరు?
1) ఐ.కె. గుజ్రాల్ 2) వి.పి. సింగ్
3) జవహర్ లాల్ నెహ్రూ
4) దేవెగౌడ

40. మైనారిటీ ప్రభుత్వం అంటే?
1) మైనారిటీలకు ప్రాధాన్యం ఇచ్చేది
2) మైనారిటీలు అధికారం చేపట్టడం
3) సాధారణ మెజారిటీ కూడా లేని ప్రభుత్వం
4) సంకీర్ణ ప్రభుత్వానికి మరోపేరు

41. కింది వాటిలో ఇప్పటి వరకు తెలుగువారు చేపట్టని పదవులు ఏవి?
ఎ) లోక్‌సభ స్పీకర్
బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
సి) ఉపరాష్ట్రపతి
డి) ఉప ప్రధానమంత్రి
1) బి, డి 2) ఎ, బి
3) ఎ, డి 4) డి

42. పార్లమెంట్‌లో నిర్వహించే 'జీరో అవర్'ను ఏ సంవత్సరం నుంచి ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు?
1) 1994 2) 2004
3) 2008 4) 2010

43. పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ పేరుతో ఇచ్చే 'ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు' పొందిన ఏకైక మహిళ ఎవరు?
1) ఇందిరాగాంధీ 2) మీరాకుమార్
3) సుమిత్రా మహాజన్
4) సుష్మా స్వరాజ్

44. ప్రత్యేక సెలవుతో కూడుకున్న వివాదాల (SLP) గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 134 2) 136
3) 137 4) 138

45. తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాల్ చేసిన కేసు?
1) చంపకం దొరై రాజన్ కేసు
2) ఎ.కె. గోపాలన్ కేసు
3) బెలా బెనర్జీ కేసు
4) శంకరీ ప్రసాద్ కేసు

46. 'మంత్రాలయం' అని ఏ రాష్ట్ర సచివాలయ భవనాన్ని పిలుస్తారు?
1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర
3) కర్ణాటక 4) ఉత్తరప్రదేశ్

47. 'ఉన్నత విద్యా పరిశోధన' ఏ జాబితాలోని అంశం?
1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట అంశం

48. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక 'శవపరీక్ష' లాంటిదని విమర్శించిన వారెవరు?
1) వి.కె. షుంగ్లూ 2) పాల్ ఆపిల్ బీ
3) సి.జి. సోమయ్య
4) ఎం.పి. శర్మ

49. స్థానిక సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించిన తొలి రాష్ట్రం ఏది?
1) రాజస్థాన్ 2) మధ్యప్రదేశ్
3) కేరళ 4) బిహార్

50. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ఏ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది?
1) 2010 2) 2011
3) 2012 4) 2013

సమాధానాలు

1) 2	2) 2	3) 4	4) 1	5) 3
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 3	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 2	20) 3
21) 3	22) 3	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 2	29) 3	30) 1
31) 2	32) 3	33) 3	34) 2	35) 2
36) 3	37) 4	38) 2	39) 1	40) 3
41) 4	42) 2	43) 4	44) 2	45) 4
46) 2	47) 1	48) 2	49) 4	50) 3

Who is the new Chief Justice of India?



N. Vijayender Reddy
Subject Expert, Hyderabad.

GENERAL AWARENESS

1. Union Home Minister Rajnath Singh attended a meeting of the Shanghai Cooperation Organization (SCO) on disaster prevention and relief held in August 2017 in Cholpon Ata, a resort town in:
1) Kazakhstan 2) Tajikistan
3) Kyrgyzstan 4) Uzbekistan
5) None of these

2. Who was sworn in as the 45th Chief Justice of India on August 28, 2017?
(He succeeded Justice J.S. Khehar)
1) Justice Deepak Gupta
2) Justice Dipak Misra
3) Justice Arun Mishra
4) Justice Ranjan Gogoi
5) Justice Kurian Joseph

3. Who won the 2017 Mark Twain Prize for American Humor?
(It is awarded by the John F. Kennedy Center for the Performing Arts)
1) Bill Murray
2) Eddie Murphy
3) David Letterman
4) Neil Simon
5) None of these

4. Where was the 2017 Global Platform for Disaster Risk Reduction held?
1) Geneva, Switzerland
2) New York, USA
3) Cancun, Mexico
4) Havana, Cuba
5) Nairobi, Kenya

5. Prime Minister Narendra Modi laid the foundation stone of the Indian Agricultural Research Institute (IARI) on May 26, 2017 at Gogamukh in:
1) Bihar
2) Odisha 3) West Bengal
4) Assam
5) Arunachal Pradesh

6. Who was the winner of the first ever genderless award at the MTV Movie & TV Awards in May 2017?
1) Emma Stone
2) Megan Fox
3) Emma Watson
4) Anne Hathaway
5) Natalie Portman

7. Who is the first Bollywood actor to speak at the TED Talks?
(TED stands for Technology, Entertainment and Design)
1) Akshay Kumar
2) Shah Rukh Khan
3) Aamir Khan
4) Amitabh Bachchan
5) None of these

8. The Organization of American States (OAS) is headquartered in:
1) Ottawa 2) Santiago
3) Mexico City
4) Washington, D.C.
5) Buenos Aires

9. Which country announced its intention to withdraw from the Organization of American States in April 2017?
1) Bolivia 2) Cuba
3) Venezuela 4) Costa Rica
5) Ecuador

10. Donald Trump became the first sitting US President to visit the Western Wall in May 2017. It is a holy site located in:
1) Israel 2) Vatican
3) Saudi Arabia
4) Germany 5) Italy

11. S. Ramassamy passed away on May 15, 2017. He was the former Chief Minister of:
1) Kerala 2) Puducherry
3) Tamil Nadu 4) Goa
5) Karnataka

12. The United Nations Organization has established a medal in recognition and commemoration of those who have lost their lives as a result of UN peacekeeping operations. It is named after which of the following Secretaries-General of the UNO?
1) Trygve Lie
2) Dag Hammarskjold
3) U Thant
4) Kurt Waldheim
5) Boutros Boutros-Ghali

13. The International Day of United Nations Peacekeepers is celebrated on:
1) March 29 2) April 29
3) May 29 4) June 29
5) July 29

14. Jonathan Demme passed away recently. He won the Academy Award for Best Director in 1991 for which of the following films?
1) Philadelphia
2) Beloved
3) A Master Builder
4) The Silence of the Lambs
5) Rachel Getting Married

15. Who became the first woman to climb Mount Everest eight times in May 2017?
1) Maya Gurung
2) Pema Diki Sherpa
3) Lhakpa Sherpa
4) Nimdoma Sherpa
5) Pujan Acharya

16. Which is the first country to have national plan for disaster risk reduction?
1) Australia 2) Canada
3) UK 4) India
5) Mexico





17. Who has been appointed as the Director General of the Indo-Tibetan Border Police (ITBP)?
1) R.K. Pachnanda
2) Rajiv Jain
3) K. Durga Prasad
4) Anil Dasmana
5) Rajiv Rai Bhatnagar

18. Which former Union Minister is the author of the book "Hope in a Challenged Democracy: An Indian Narrative"?
1) Natwar Singh
2) Jairam Ramesh
3) P. Chidambaram
4) Ashwani Kumar
5) Jaswant Singh

19. The 15th edition of Indo-French naval exercise was held in April 2017. It is known as:
1) Indra 2) Yudh Abhyas
3) Varuna 4) Sampreeti
5) Konkan

20. Which of the following days was celebrated on April 22, 2017?
1) Science Day
2) Earth Day
3) Technology Day
4) Diabetes Day
5) None of these

21. Who received the P.C. Chandra Puraskar in April 2017?
1) Kailash Satyarthi
2) Gulzar
3) Sourav Ganguly 4) Rekha
5) Hema Malini

22. Which of the following countries currently has an Indian-Origin Prime Minister?
1) Canada 2) Ireland
3) Poland 4) Australia
5) New Zealand

23. Which State government has signed a Memorandum Of Understanding (MOU) with IIT Khargpur for the development of a Happiness Index?
1) Punjab 2) Haryana
3) Madhya Pradesh
4) Andhra Pradesh
5) West Bengal

24. Hubert Minnis was elected as the new Prime Minister of which of the following countries in May 2017?
1) Haiti 2) Cuba
3) Panama 4) Bahamas
5) Dominican Republic

25. Kumarakom Bird Sanctuary is situated in which of the following States?
1) Tamil Nadu
2) Kerala 3) Goa
4) Karnataka
5) Rajasthan

26. Who was crowned Miss teen Universe 2017 in Managua, the capital city of Nicaragua?
1) Samantha Pierre (Canada)
2) Ary Trava (Mexico)
3) Srishti Kaur (India)
4) Nicole Obando (Costa Rica)
5) None of these

27. Who is the Present Prime Minister of France?
1) Emmanuel Macron
2) Edouard Philippe
3) Bernard Cazeneuve
4) Manuel Valls
5) Francois Hollande

28. Who was conferred with the first Bhairon Singh Shekhawat Lifetime Achievement Honor in Public Service in May 2017?
1) Vasudhara Raje
2) Mamata Banerjee
3) Manik Sarkar
4) Pawan Kumar Chamling
5) Naveen Patnaik

29. Which private bank has launched a new trading platform called "Selfie" for its customers?
1) Yes Bank
2) Axis Bank
3) Federal Bank
4) Kotak Mahindra Bank
5) South Indian Bank

30. According to a recently released survey, which railway station is the dirtiest among 75 busiest stations in India?
1) Bhopal 2) Indore
3) Darbhanga 4) Beas
5) Jammu

31. Which of the following micro finance institutions became a commercial bank?
1) Disha 2) Janalakshmi
3) Ujjivan 4) Bandhan
5) Equitas

32. In which country is the International Criminal Court (ICC) located?
1) Italy 2) Netherlands
3) France 4) Switzerland
5) Russia

33. Which of the following regulates commodities market?
1) FCI 2) IRDAI
3) SEBI 4) RBI
5) PFRDA

34. Vinay Mohan Kwatra has been appointed as India's Ambassador to?
1) Russia 2) Germany
3) Ukraine 4) France
5) Spain

35. "SIMBEX-17" is the bilateral naval exercise between India and:
1) South Korea
2) Sudan 3) Singapore
4) Seychelles
5) Slovakia

36. Which football team won the prestigious I-League title in April 2017?
1) Mohan Bagan
2) Minerva Punjab
3) Aizawl 4) East Bengal
5) Shillong Lajong

37. Valtteri Bottas Won the Russian Formula One Grand Prix title recently. He belongs to?
1) Russia 2) Finland
3) Australia 4) Argentina
5) Germany

38. Who won the Italian Open tennis title in Rome in May 2017?
1) Novak Djokovic
2) Rafael Nadal
3) Dominic Thiem
4) Alexander Zverev
5) Carlos Moya

39. Who won the Reykjavik Open Chess tournament in Iceland in April 2017?
1) Anish Giri
2) Abhijeet Gupta
3) Gata Kamsky
4) John Pigott
5) None of these

40. Which Indian won the Women's title in the Asian Continental Blitz Chess championship in Chengdu, China in May 2017?
1) Padmini Rout
2) Dronavalli Harika
3) Mary Ann Gomes
4) R. Vaishali
5) Soumya Swaminathan

KEY

1) 3	2) 2	3) 3	4) 3
5) 4	6) 3	7) 2	8) 4
9) 3	10) 1	11) 2	12) 2
13) 3	14) 4	15) 3	16) 4
17) 1	18) 4	19) 3	20) 2
21) 1	22) 2	23) 3	24) 4
25) 2	26) 3	27) 2	28) 4
29) 3	30) 3	31) 4	32) 2
33) 3	34) 4	35) 3	36) 3
37) 2	38) 4	39) 1	40) 4

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 4 నీడల్లో రంగులలో ఉన్న కుందేలు నీడ ఏదో గుర్తించండి



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

car	h	o	m	e	a	b
lip	m	y	p	p	r	q
worm	r	o	i	a	s	y
yoyo	o	y	l	n	s	u
home	w	o	t	d	u	i
panda	c	a	r	a	e	f

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న వంకాయ, ఉల్లిగడ్డ, బీరకాయ దగ్గరికి బయటి నుంచి టమాటా వెళ్లాలి. వెళ్లే దారి చూపండి.



నాన్నా చెప్పవా?

పేరుపెట్టి పిలిస్తే పందులు స్పందిస్తాయా?



మనుషులను పక్కన పెడితే, మిగతా జంతువులలోకి చింపాంజీలు చాలా తెలివైనవి. ఇక ఆ తరువాత మూడు స్థానాలనూ వరుసగా డాల్ఫిన్లు, ఏనుగులు, పందులు ఆక్రమిస్తాయి. అంటే తెలివైన జంతువుల్లో పందులది నాలుగో స్థానమన్న మాట. మనం పెంచుకునే జంతువులకు గాని, మనకు తరచూ ఎదురయ్యే జంతువులకిగానీ మనం ఏదన్నా పేరు పెట్టి పిలవడం మొదలుపెడితే దానిని అర్థం చేసుకోడానికి, అంటే అది 'తన పేరే' అని తెలుసుకోవడానికి ఒక్కో జంతువుకీ ఒక్కో సమయం పడుతుంది. ఆవులు, గేదెలు, మేకలు, ఎలుకలు, కుక్కలు, పిల్లులు, గుర్రాల వంటి ఎన్నో జంతువులు ...మనమేదైనా పేరు పెట్టి పిలిస్తే చక్కగా స్పందిస్తాయి. ఆఖరికి కొన్ని పక్షులు కూడా తమకుపెట్టిన పేరుని అర్థం చేసుకోగల్గుతాయి. అయితే దీనిని గుర్తించడానికి కొన్ని జంతువులు కేవలం కొన్ని వారాల సమయమే తీసుకుంటే మరికొన్ని జంతువులు కొన్ని నెలల సమయాన్ని తీసుకుంటాయి. అంతే తేడా. మనం పెంచుకునే పందికి గాని, రోజూ మన ఇంటి ముందు నుంచి పోయే పందికిగాని ఓ పేరుని పెట్టి పిలవడం మొదలు పెడితే కేవలం రెండు–మూడు వారాలలోనే దానికి ఆ విషయం అర్థమవుతుంది. మన పిలుపుకి, మాటలకి తగినట్లుగా అది స్పందించడం కూడా మొదలుపెడుతుంది. కుక్కలు తమ 'పేరుని' గుర్తించడానికి సాధారణంగా నెల రోజులకుపైగా సమయాన్ని తీసుకుంటాయి. వాటితో పోలిస్తే ఈ విషయంలో పందులు చాలా తెలివైనవని చెప్పవచ్చు. అన్నట్లు మనుషులకు ఎంతో అవసరమైన ఇన్సులిన్‌తో సహా, 40 రకాలకు పైగా మందుల తయారీకి పందులు ఉపయోగపడుతున్నాయి. ఆఖరికి, పాడైన మనిషి గుండె తాలూకు కవాటాలకు బదులుగా పందుల గుండె కవాటాలను అమర్చేందుకూ వీలవుతుంది.

మీకు తెలుసా?



మోటార్ సైకిల్ హెల్మెట్‌ను ఒక న్యూరోసర్జన్ కనుగొన్నాడు



ఇండోనేషియాలో నీలిరంగు లావాను వెదజల్లే అగ్నిపర్వతం ఉంది

హోండా 1949లో తన మొదటి మోటార్ సైకిల్‌ను ఉత్పత్తి చేసింది. 15 సంవత్సరాలకే ఉత్పత్తుల్లో ప్రపంచ నెం.1 స్థాయికి చేరుకుంది




కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి





కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో ఒకేలా ఉన్న రెండు బొమ్మలను కనుక్కోండి.




రంగులు వేయండి





కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



‘గణేశని’గా సంపత్ వినాయకుడు



పూలతో గణేశనికి ప్రత్యేక అలంకరణ

ద్వారకానగర్ (విశాఖ దక్షిణ): వినాయక నవరాత్రుల సందర్భంగా ఆశీలమెట్ట సంపత్ వినాయగర్ మంగళవారం ‘గణేశని’గా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామిని పూల హారాలతో నయన మనోహరంగా అలంకరించారు. ఈవో ఎస్.జె.మాధవి ఆధ్వర్యంలో ప్రధాన అర్చకుడు మోహన్ గురుస్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం ప్రత్యేక అభిషేకాలు చేపట్టారు. మధ్యాహ్నం భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ చేశారు. రోజంతా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.

కనువిందుగా క్రీడోత్సవం

విశాఖ స్పోర్ట్స్:



బీచ్ రోడ్డులో ఏయూ విద్యార్థుల ర్యాలీ

జాతీయ క్రీడాదినోత్సవ వేడుకలు నగరంలోని పలు విద్యా కేంద్రాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సాగరతీరంనుండి విద్యార్థుల ర్యాలీ, డిఎస్ఏ, ఒలింపిక్ సంఘాల ఆధ్వర్యంలో క్రీడల్లో రాణించిన వారికి సత్కార కార్యక్రమాలు చోటుచేసుకున్నాయి. స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో ధ్యానచంద్ చిత్రపటానికి కలెక్టర్, ఏయూలో ధ్యాన్‌చంద్ విగ్రహానికి వీసీ పూలమాలలు వేశారు. ఈసందర్భంగా నిర్వహించిన క్రీడావిన్యాసాలు ఆకట్టుకున్నాయి.

డీఎస్ఏ, ఒలింపిక్ సంఘం ఆధ్వర్యంలో

జిల్లా క్రీడాభివృద్ధి మండలి, ఒలింపిక్ సంఘం, విశాఖ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ బహుమతులందిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖలో క్రీడల అభివృద్ధికి మరింత కృషి జరగాల్సి ఉందన్నారు.ఎమ్మెల్యే పీజీవీఆర్ నాయుడు (గణబాబు) మాట్లాడుతూ జాతీయ క్రీడల్ని మరోసారి మన రాష్ట్రం నిర్వహించనుందన్నారు. యువతను జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు పలు చర్యలు చేపట్టాలన్నారు. ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు టీఎస్ఆర్ ప్రసాద్ క్రీడల్ని ప్రోత్సహించాల్సిన ఆవశ్యకతను వివరించారు. పలు క్రీడాంశాల్లో జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో ప్రతిభ చూపిన శ్యాంకుమార్, నిషా, సాహితీ వర్షిణి, తౌషాలీ, గాయత్రి, సాయిరాజు, సాయిఉత్తేజితరావు, అలీమాబేగమ్, కళ్యాణ్, గాయత్రీదేవి, సూర్యానారాయణ, రమేష్, గణేష్, హరిణిప్రియ, స్పందన, వెంకటలక్ష్మి, జి.లిఖిత, సాయిస్వరూప్, యశ్వంత్, అప్పలరాజు, వరలక్ష్మిలను సన్మానించారు. వివిధ క్రీడాంశాల్లో విజేతలకు అతిథులు బహుమతులందించారు. డీఎస్‌డీవో జూన్ గాలియట్, ఒలింపియన్ మాణిక్యాలు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత వేంకటేశ్వరరావు, అసియన్ అథ్లెట్ ప్రతాప్, వెయిట్‌లిఫ్టింగ్ సంఘం కార్యదర్శి సూర్యనారాయణ పాల్గొన్నారు.



క్రీడల పోటీలలో విజేతలతో ప్రముఖులు

ఏయూ విద్యార్థుల ర్యాలీ

ఆంధ్ర విశ్వకళాపరిషత్ వ్యాయామవిద్య విభాగంలో ఆధ్వర్యంలో క్రీడాదినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. వైఎంసీఏ నుంచి వ్యాయామ విద్య విభాగం విద్యార్థులు ప్లకార్డులు చేతబూని ర్యాలీగా ఏయూలోని ధ్యాన్‌చంద్ విగ్రహం చెంతకు చేరుకున్నారు. ఏయూ వ్యాయమవిద్య క్రీడా ప్రాంగణంలోని మేజర్ ధ్యాన్‌చంద్ విగ్రహానికి వీసీ నాగేశ్వరరావు పూలమాలం వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏయూ విద్యార్థులు క్రీడల్లో రాణించి సంస్థ ఖ్యాతిని ఇనుమడింపజేయాలన్నారు. ఏయూ వ్యాయామవిద్య విభాగపు సంచాలకుడు విజయ్‌మోహన్, రిజిస్ట్రార్ ఆచార్య ఉమమహేశ్వరరావు, వ్యాయామ విద్య విభాగానికి చెందిన పల్లవి, వర్మ పాల్గొన్నారు. హాకీ విజేతలకు వీసీ ట్రోఫీ అందించారు.

అలరించిన విన్యాసాలు

జాతీయ క్రీడా దినోత్సవాన్ని గొన్న వ్యాయామకళాశాల విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ క్రీడాదినోత్సవం ఆవశ్యకతను వివరించే పలు అంశాల ప్రదర్శన అకట్టుకుంది. విద్యాసంస్థల కార్యదర్శి జీబీ నాయుడు, కళాశాలల ప్రిన్సిపాల్స్ వేంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు యోగా, ఎయిరోబిక్, క్రీడా విన్యాసాలు ప్రదర్శించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించారు.

నేడు విశాఖ రానున్న కోస్ట్ గార్డ్ డీజీ

పాతపోస్టాఫీసు (విశాఖ దక్షిణ) : ఇండియన్ కోస్ట్‌గార్డ్ డైరెక్టర్ జనరల్ రాజేంద్రసింగ్ ఈనెల 30న విశాఖపట్నం రానున్నట్టు కోస్ట్‌గార్డ్ ప్రతినిధులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా ముందుగా అడిషినల్ డైరెక్టర్ జనరల్ కె.సి.పాండేతోపాటు ఇతర కోస్ట్ గార్డ్ అధికారులు, సివిలియన్స్‌తో నగరంలో నిర్వహించనున్న చర్చల్లో పాల్గొంటారు. అనంతరం కాకినాడలోని కోస్ట్‌గార్డ్ స్టేషన్, భువనేశ్వర్‌లోని కోస్ట్ గార్డ్ ఎయిర్ ఎన్‌క్లేవ్‌లను సందర్శించి అక్కడ కోస్ట్ గార్డ్ చేపట్టిన నిర్మాణ పనులను సమీక్షిస్తారు. కార్యక్రమంలో భాగంగా భువనేశ్వర్‌లో నూతనంగా నిర్మించిన ఎయిర్ క్రాఫ్ట్ హ్యాంగర్‌ను ప్రారంభిస్తారు.

రమణీయం రాధాష్టమి ఉత్సవం



మనోహరంగా రాధాకృష్ణులు

రాధాదేవికి పుష్పాభిషేకం



రాధాదేవికి పుష్పాభిషేకం చేస్తున్న అర్చకులు

సాగర్‌నగర్‌లోని ఇస్కాన్ ఆలయ ప్రాంగణంలోగల దామోదర మందిరంలో ఇస్కాన్ అధ్యక్షుడు సాంబదాస్, మాతాజీ నితాయి సేవినిల నేతృత్వంలో రాధాష్టమి ఉత్సవం అత్యంత వైభంగా మంగళవారం నిర్వహించారు. రాధాష్టమి సందర్భంగా జగన్మాత రాధాదేవికి అర్చనలు, కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాతాజీ నితాయిసేవినిరాధాదేవి వైభవంపై ప్రవచించారు. రాధాదేవి ప్రేమతత్వాన్ని వివరించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణులను పుష్పాలతో అకర్షణీయంగా అలంకరించారు.

సాగర్‌నగర్ (విశాఖ తూర్పు)

విశాఖ సిటీ | బుధవారం | ఆగస్టు | 30 | 2017 సాక్షి

ఆశల తీరంలో.. పర్యాటక విరాట్



ఐఎన్ఎస్ విరాట్ విమాన యుద్ధ నౌక

విమాన వాహక యుద్ధ నౌక ఐఎన్ఎస్ విరాట్ ప్రాజెక్టు మూడడుగులు ముందుకు.. రెండడుగులు వెనక్కు వెళ్తోంది. విరాట్ నౌకను ఆశల తీరంలోనే లంగరేసిన పర్యాటక శాఖ.. మళ్లీ దానిపై కసరత్తులు ప్రారంభించింది. ప్రాథమిక పరిశీలన నివేదికకు ఇటీవలే నిధులు కేటాయించగా.. మరోవైపు టెక్నో ఎకానమిక్ ఫీజిబులిటీ కోసం కన్సెల్టెన్సీని నియమించింది. విశాఖలో కన్వెన్షన్ సెంటర్‌తో పాటు స్టార్ హోటల్‌గా మార్చేందుకు జరుగుతున్న సన్నాహాలు మళ్లీ ఆశలు చిగురించేలా చేస్తున్నాయి.

-విశాఖసిటీ

ప్రపంచంలో అతి పెద్ద విమాన యుద్ధ నౌకగా గుర్తింపు పొందిన ఐఎన్ఎస్ విరాట్ నేవీ సేవల నుంచి 2016 అక్టోబర్‌లో నిష్క్రమించింది. అప్పటి నుంచి దీన్ని మ్యూజియం, స్టార్ హోటల్‌గా తీర్చిదిద్దాలని భావించారు. కేంద్ర ప్రభుత్వం విరాట్‌ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలంటూ ఏపీకి అందజేసేందుకు అంగీకరించింది. అప్పటి నుంచి ఈ ఏడాది ప్రథమార్ధం వరకు దీనిపై ఎలాంటి చర్చలూ, కేంద్ర ప్రభుత్వం, నేవీ అధికారుల నుంచి ఎలాంటి సంకేతాలు రాకపోవడంతో.. ప్రాజెక్టు వెనక్కు మళ్లిందని అనుకున్నారు. ఈ నేపథ్యంలో విరాట్ నౌకను మ్యూజియం, స్టార్ హోటల్‌గా మార్చేందుకు అవసరమైన నివేదికను తయారు చెయ్యాలంటూ చెన్నైకు చెందిన నాటెక్స్ మారీటైమ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు రూ.1.50 లక్షలు కేటాయించింది. దీంతో పాటు టెక్నో ఎకనమిక్ ఫీజిబులిటీ రిపోర్టు తయారు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ టూరిజం అథారిటీ(ఏపీటీఏ) భావిస్తోంది. నాటెక్స్ మారీటైమ్ ఈ టెక్నో ఎకనమిక్ ఫీజిబులిటీ కోసం సిద్ధమవుతోంది. త్వరలోనే సంబంధిత కన్సెల్టెన్సీ బృందం దీనిపై నివేదిక తయారు చేసే పనిలో నిమగ్నం కానుంది. ప్రాథమిక నివేదిక అందిన తర్వాత ప్రస్తుతం కొచ్చిలో ఉన్న విరాట్‌ను కాకినాడకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

పర్యాటక మ్యూజియం విశేషాలివీ..

- ఐఎన్ఎస్ విరాట్‌ను మెరైన్ మ్యూజియంగా తీర్చిదిద్దనున్నారు.
- ప్రస్తుతం కోచీలో ఉన్న విరాట్‌ను టెక్నో ఎకనమిక్ ఫీజిబులిటీ రిపోర్టు వచ్చాక.. సాధ్యాసాధ్యాల్ని పరిశీలించి కాకినాడకు తీసుకొస్తారు.
- విశాఖలో భీమునిపట్నంలో మెరైన్ మ్యూజియం పనులు పూర్తయ్యాక ఇక్కడికి తీసుకొచ్చే ఏర్పాట్లు చేస్తారు.
- నౌకలో కొంత భాగాన్ని ఫైవ్ స్టార్ హంగులతో పర్యాటక హోటల్‌గా మార్చనున్నారు.
- ఇందులో ఉన్న 1500 గదుల్ని ఆకర్షణీయంగా ఆధునిక హంగులు సమకూర్చి హోటల్‌గా రూపుదిద్దుకోనుంది.
- 500 మందికిపైగా కూర్చునే సామర్థ్యంతో కూడిన కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చెయ్యనున్నారు.
- మిగిలిన భాగంలో మ్యూజియంగా తీర్చిదిద్దనున్నారు.
- వీటితో పాటు స్పోర్ట్స్, యాచింగ్, సెయిలింగ్, గ్లెడ్డింగ్, క్రూయిజింగ్ వంటి పర్యాటక సౌకర్యాల్ని కల్పించనున్నారు.

భీమునిపట్నంలోనే..

ఈప్రాజెక్టు వ్యయం తొలుత వెయ్యి కోట్ల రూపాయలు అనుకున్నారు. అయితే.. అంతటి భారాన్ని భరించలేమని సర్కారు చేతులెత్తేసింది. దీనికవసరమయ్యే నిధులను కేంద్రం భరించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినా ఎలాంటి స్పందన రాలేదు. దీంతో రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులు విరాట్ స్వరూపాన్ని పరిశీలించి వ్యయాన్ని 500 నుంచి 700 కోట్ల రూపాయలకు కుదించవచ్చనే అంచనాలకు వచ్చారు. ఇందులో కూడా సగం నిధులు భరించాలని కేంద్రాన్ని కోరినా స్పష్టమైన హామీ రాకపోయే సరికి రాష్ట్ర పట్టణాభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక శాఖల నుంచి కొంత నిధుల్ని సమీకరించేందుకు ప్రభుత్వం భావిస్తోంది. దీనిపై చెన్నై సంస్థ నుంచి ప్రాథమిక నివేదిక వచ్చాక డీపీఆర్ తయారు చేయాలని పర్యాటక శాఖకు ఆదేశాలు జారీ చేసింది. ఈ విరాట్ మ్యూజియం, స్టార్ హోటల్‌ను ఎక్కడ ఏర్పాటు చెయ్యాలనే అంశంపై మూడు స్థలాల్ని ఎంపిక చేసిన పర్యాటక శాఖ చివరకు భీమిలి మండలం మూలకుద్దులో ఏర్పాటు చెయ్యాలనే ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తమ్మీద దేశంలో తొలి సబ్‌మెరైన్ మ్యూజియం, ఆసియాలోనే తొలి యుద్ధ విమాన మ్యూజియం ప్రాజెక్టులతో పర్యాటక రంగంలో వన్నెలద్దుకున్న విశాఖ తాజాగా విరాట్‌తో ప్రపంచస్థాయి మ్యూజియంగా ఖ్యాతి గడించనుంది.



సేవల నుంచి నిష్క్రమించిన విరాట్‌కు వీడ్కోలు పలుకుతున్న ఇండియన్ నేవీ అధికారులు



కోచీలో విరాట్ డీకమిషన్ పనులు



విరాట్‌పై అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించిన భారత నౌకాదళం



యుద్ధ నౌకలో విశాలమైన సమావేశమందిరం

వ్యసనాల విషవృక్షం



- అల్లిపురం(విశాఖ దక్షిణ)


ఒత్తిడి వ్యసనాలకు దగ్గర చేస్తోంది. సరదాగా మొదలైన అలవాటు మనకు తెలియకుండానే మనలో అంతర్భాగమైపోతోంది. విడిచిపెట్టలేనంతగా పెనవేసుకుపోతోంది. వయసుతో సంబంధం లేకుండా అందరూ వ్యసనాల బారిన పడుతున్నారు. ఇలా సిగరెట్టు, మందు, డ్రగ్స్, జూదం అన్నీ వ్యసనమైపోయాయి. వయసు ప్రభావం..తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకపోవడం కారణంగా యువతరం చెడు అలవాట్లకు దగ్గరవుతున్నారు. అది వ్యసనంగా మారి భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు. ఉరుకులపరుగుల నగరజీవనంలో ప్రేమగా మాట్లాడేవారు అరుదైపోయారు. ఈ నేపథ్యంలో ఎవరికి వారు ఏదో ఒక వ్యసనానికి చేరువవుతున్నారు. ఇప్పటికైనా మేల్కోపోతే జీవితం మసకబారిపోవడం ఖాయమని మానసిక విశ్లేషకులు చెబుతున్నారు.


అలవాట్లు వేరు, వ్యసనాలు వేరు. వ్యసనం అనారోగ్యహేతువు. మనిషి శారీరక ఆరోగ్యానికి హానికరం వ్యసనం. జూదం, మద్యపానం, వేట, పరస్త్రీలాలిత్యం, దొంగతనం, అనవసర ఖర్చులు, దండించటం వంటి ఏడు వ్యసనాలే గాక ఈ మధ్యకాలంలో ప్రతి ఒక్కరినీ వేధిస్తున్న మరో వ్యసనం సెల్‌ఫోన్ వాడకం. ఈ వ్యసనం ఇప్పుడు చిన్నా, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ కుదిపేస్తుంది. దీనికి చికిత్స కూడా లేదంటే నమ్మండి.

గుడికెళ్లినా, బడికెళ్లినా మొబైల్ వెంటపెట్టుకుని పోతున్నారు. సెల్‌ఫోన్ చేతిలో ఉంటే పక్కన ఉన్న మనుషుల్ని మరిచిపోతుంటారు. ఈ మొబైల్ ఫోబియా ఎందరి ప్రాణాల్ని బలిగొందో చెప్పలేం. సెల్ మాట్లాడుతూ మేడ మీద నుండి పడిపోయినావాళ్లు, రోడ్డు ప్రమాదాలకు గురైన వాళ్లూ ఉన్నారు. కుటుంబంలో భార్య, భర్త, పిల్లలు, తల్లిదండ్రి ఇలా ఎవరినీ ఎవరు పట్టించుకోలేనంతగా ఈ సెల్‌ఫోన్ ప్రభావితం చేసింది. ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సప్, మెసేజింగ్, చాటింగ్‌ల పేరిట గంటల కొద్ది సెల్‌ఫోన్లతో కాలం గడుపుతున్నారు. దీని వల్ల కుటుంబాల్లో బంధుత్వాలు, మావన సంబంధాలు పూర్తిగా కనుమరుగవుతున్నాయని సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుంది. గతంలో ఎవరిదైనా ఫోన్ నంబరు అడిగితే వెంటనే చెప్పే వారు..ఇప్పుడు మనకు కావాల్సిన నంబర్‌కూడా గుర్తుంచుకోవడం లేదు. అంతా ఫోన్ మెమోరీలో ఉంటుందని దీమా. ప్రతీది గూగుల్‌లో వెతికితే పరిష్కారం దొరుకుతుందిలే అంటూ జ్ఞాపకశక్తిని, ఆలోచనా శక్తిని కూడా పోగొట్టుకుంటున్నాం. ఇది ఇంకా ఎటువంటి పరిణామాలకు దారితీస్తుందో అని ఒకింత ఆందోళన కలిగించే విషయమే.

ఒత్తిడి-వ్యసనం

మానసిక ఒత్తిడికీ, వ్యసనానికీ దగ్గర సంబంధం ఉంది. ఒత్తిడి కారణంగా పొగ తాగడానికి, మద్యపానానికి అలవాటుపడే వారు క్రమంగా వ్యసనపరులవుతున్నారు. ఒత్తిడిని అధిగమించడానికి వాటిని మార్గంగా తలపోస్తారు. బాధలు మరిచిపోడానికి తాగుతున్నట్లు కొందరు చెబుతారు. వారి మాటలను కొట్టేయలేం. ఒత్తిడికి లోనయ్యే పరిస్థితుల్ని తొలగించినపుడే వారిలో మార్పు వచ్చే అవకాశముందని అధ్యయనాల్లో తేలింది. ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకే తాగడం మంచిదని సలహా మెదడు నుంచి రావటం వల్ల మరల మరల తాగడానికి అలవాటయ్యే లక్షణం నెలకొంటుంది. ఒత్తిడిలో ఉండే మెదడు ఇచ్చే సలహాలకు మనుషులు లొంగిపోతారు. ఈ పరిస్థితుల నుండి మనుషులను దూరంగా ఉండేలా ప్రయత్నించడం ద్వారా వ్యసనాలకు దూరంగా ఉండేలా చూడొచ్చని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.







మనుషుల మధ్య దూరం పెరిగిపోతుంది



సెల్‌ఫోన్ల వల్ల ఉపయోగం ఎంతుందో..అంతే నష్టం కూడా ఉంది. సెల్‌ఫోన్ చేతిలో ఉంటే చాలు పక్కవారు ఏమైపోయినా పట్టించుకోరు. మానవ సంబంధాలు పూర్తిగా దెబ్బతింటున్నాయి. చివరికి ఎవరైనా చనిపోతే పలకరించడానికి ఇంటికి వెళ్లేవారు. ఇప్పుడు వాట్సప్‌లో రిప్ అని ఒక పదంతో పరామర్శించేస్తున్నారు. **– బొడ్డేటి సావిత్రమ్మ**, గృహిణి, అల్లిపురం

పిల్లలను కనిపెడుతూ ఉండాలి



నేటి యువత వ్యసనాలకు బానిసగా మారుతోంది. ఈ మధ్యకాలంలో గంజాయి, ఇంజక్షన్లు, మాత్రలకు బాగా అలవాటు పడుతున్నారు. తల్లిదండ్రులు పిల్లల వ్యవహారశైలిని ఒక కంట కనిపెడుతుండాలి. వారిపై ఎక్కువ ఒత్తిడిని తల్లిదండ్రులు పెట్టకూడదు. అదే విధంగా సెల్‌ఫోన్ వాడకం కూడా ప్రమాదకరంగా మారింది. సెల్‌కూడా అవసరం మేరకే వినియోగించితే శ్రేయస్కరం. **–కోట సత్తిబాబు**, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు

దృఢమైన బాంధవ్యాలు ఉండాలి..




పూర్వం ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. అందులో పెద్దవారు ఉండేవారు. పిల్లల నడవడికను ఒక కంట కనిపెడుతుండేవారు. అవసరం మేరకు చొరవ తీసుకుని వారిని మందలించేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. భార్య, భర్త ఉద్యోగాల పేరిట బయటకు పోతున్నారు. పిల్లలపై శ్రద్ధ తగ్గిపోతోంది. హాస్టల్స్, ట్యూషన్లు పేరిట వారిని దూరంగా ఉంచుతున్నారు. ఏ అర్ధరాత్రి, అపరాత్రో వచ్చే సమయానికి పిల్లలు తిని పడుకుంటున్నారు. వారికి తల్లిదండ్రుల ప్రేమ, తాతయ్య, అమ్మమ్మల ఆప్యాయతలు దూరమవుతున్నాయి. దీంతో వారికి కుటుంబవ్యవస్థపై అవగాహన లేకుండా పోతోంది. కుటుంబం మొత్తం తీసుకునే నిర్ణయాలు కనిపించడం లేదు. పిల్లల్ని వ్యసనాలకు దూరంగా ఉంచాలంటే ప్రేమతో పెంచాలి. ప్రేమను అందిస్తూనే క్రమశిక్షణతో మెలిగేలా వ్యవహరించాలి. అమ్మనాన్నలకు చెప్పకూడదేమో అనే ఫీలింగ్ పిల్లలో ఏర్పడకుండా చూడాలి. ఏ విషయమైనా తల్లిదండ్రులతో చెప్పుకోవాలనే విధంగా పిల్లలను మార్చుకోవాలి. పిల్లలు కౌమార దశ వీడిన తరువాతనే వాహనాలు వంటివి కొనివ్వాలి. వేగంగా నడపొద్దని చెప్పాలి. ర్యాష్ డ్రైవింగ్ కూడా ఒక వ్యసనం. అది ప్రాణాల్నే హరిస్తుంది. ఎంజోయ్‌మెంట్ అంటే తాగడం, తినడం అనే ధృక్పథం పిల్లలకు కలగకుండా చూడాలి.

పిల్లల్ని గమనించాలి

టేనేజీ పిల్లలు, పాతికేళ్లు దాటని వారు ఏం చేస్తున్నారో, కంప్యూటర్, మొబైల్స్‌ను ఎలా వాడుతున్నారో ఒక కంటి కనిపెడుతుండాలి. ఫేస్‌బుక్‌లో గుర్తు తెలియని వారితో పరిచయాలు పెంచుకుని వారి మాయలో పడిపోతుంటారు. ఇటీవల కాలంలో వయస్సు చిన్నవాడైన ఒక విద్యార్థి, ఓ అమ్మాయితో పరిచయం పెంచుకుని, ప్రేమగా మారి తండ్రికి తెలియకుండా రూ.48లక్షలు ఆ అమ్మాయి అకౌంటుకు మళ్లించిన ఘటన ఓ ఉదాహరణ. అదే విధంగా ఆడపిల్లలు కూడా తమ ఫొటోలను పంపటంతో వాటిని మార్ఫింగ్ చేసి అల్లరి చేసిన ఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు పిల్లల కథలికలపై, వారు చేస్తున్న పనులను ఒక కంట కనిపెడుతుండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.



డ్రగ్ ఎడిక్షన్ మరింత ప్రమాదకరం..



ఏదైన పరిమితికి మించి అలవాటుగా మారితే దానిని వ్యసనం అంటారు. సిగరెట్, మందు, గంజాయి వంటివి ముందు సరదాగా మొదలుపెట్టి, క్రమంగా అలవాటై వదులుకోలేని విధంగా పరిణమించి వ్యసనపరులైన వారే మన సమాజంలో ఎక్కువగా ఉన్నారు. థ్రిల్ కోసం డ్రగ్స్ తీసుకునేవారు, క్రమంగా అవి వాడకుండా ఉండలేని స్థితికి వస్తారు. ఈ వ్యసనాల్లో కల్లా అతి ప్రమాదకరమైంది, మనుషుల జీవితాల్ని నాశనం చేసేది మాదక ద్రవ్యాల వాడకం. డ్రగ్స్ ఎడిక్షన్ వల్ల తమ వ్యక్తిత్వాన్ని, జీవితాన్ని, ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని కోల్పోయిన వారు ఎందరో ఉన్నారు. కానీ ఒకసారి అలవాటయ్యాక వాటి మత్తులోంచి బయటపడటం కష్టమని మానసిక వైద్య నిపుణులు చెబుతున్నారు. వ్యసనాలకు అలవాటుపడ్డవారు మామూలు మనుషులు కావటం అంత సులువుకాదు. వ్యసనాలకు దూరంగా ఉండే స్వీయ క్రమశిక్షణ ఉంటేనే అది సాధ్యం.

టెక్నాలజీ..వ్యసనం కాకూడదు



మారుతున్న కాలాన్ని బట్టి టెక్నాలజీ ఉపయోగించుకోవటంలో తప్పులేదు. కానీ దానిని వ్యసనంగా మారకుండా చూసుకోవటం మంచిది. వ్యసనంగా మారితే దానివల్ల ఆరోగ్య పరంగా చిక్కులే కాకుండా మానసికంగా కూడా అవస్థలు పడాల్సి వస్తుంది. ఎంత మేర ఉపయోగించుకోవాలో అంతమేరే టెక్నాలజీని ఉపయోగించుకోవాలి. పిల్లలు వాట్సప్, ఫేస్‌బుక్‌లు ద్వారా చేసే మెసేజింగ్‌లపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి. **–తేతల ధనరెడ్డి**, వ్యాపారి,

మానసిక రుగ్మతగా మారే ప్రమాదం



సెల్‌ఫోన్ వాడకం ఎక్కువుగా ఉంటే అది ఒక మానసిక రుగ్మతగా మారే ప్రమాదం ఉంది. సెల్ ఫోన్ ఒక్క క్షణం లేకపోతే జీవితం పోగొట్టుకున్నంతలా ఫీలవుతున్నారు. పిల్లలు సెల్‌ఫోన్ వాడకంపై తల్లిదండ్రులు దృష్టిపెట్టాలి. సెల్‌ఫోన్ వల్ల భార్యాభర్తల మధ్య కూడా సత్సంబంధాలు దెబ్బతింటున్నాయి.

–టీ.వి.ఆనందరావు, సైకాలజీ ప్రొఫెసర్, ఆంధ్రయూనివర్శిటీ